# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 19-04-2024 | సంపుటి: 17 | సంచిక: 39 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## గగనతలంలో చైనా మిలటరీ ప్రాజెక్టులు

**అంతరిక్ష కార్యకలాపాలను రహస్యంగా ఉంచుతోన్న చైనా**

**చైనా అంతరిక్ష రంగంలో ఎంతో ప్రగతిని సాధించింది**

**కానీ డ్రాగన్ ప్రగతిని అంతా ఎంతో రహస్యంగా దాస్తుంది**

**నాసా అధిపతి బిల్ నెల్సన్ కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ,ఏప్రిల్18: చైనా అంతరిక్ష కార్యకలాపాలపై నాసా

మిగతా 2లో..

## ఇండోనేషియాయలో భారీ అగ్నిపర్వత విస్ఫోటనం

**సునామీ హెచ్చరికలు జారీ**



ఇండోనేషియా,ఏప్రిల్18: ఇండోనేషియాయలో ఓ అగ్నిపర్వతం బద్ధలైంది. దేశానికి సంబంధించిన సులవేసి ద్వీపానికి ఉత్తరం వైపున ఉన్న స్టాటోవోల్కానో మౌంట్ రువాంగ్ అగ్నిపర్వతం భారీగా విస్ఫోటనం చెందింది. ఇక ఈ అగ్నిపర్వతం

మిగతా 2లో..

# ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలి

## ఎలాంటి అనుమానాలకు తావివ్వొద్దు

### ఈవీఎం ఓట్లతో వీవీప్యాట్ స్లిప్‌లను క్రాస్ వెరిఫై చేయాలి

### ఎన్నికల ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



దేశ వ్యాప్తంగా తొలి దశ ఎన్నికల పోలింగ్ ప్రారంభం అవుతున్న వేళ దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలని, దీనిలో ఎలాంటి అనుమానాలకు తావివ్వొద్దని సుప్రీంకోర్టు తెలిపింది.

న్యూఢిల్లీ,ఏప్రిల్18: దేశ వ్యాప్తంగా తొలి దశ ఎన్నికల పోలింగ్ ప్రారంభం అవుతున్న వేళ దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలని, దీనిలో ఎలాంటి అనుమానాలకు తావివ్వొద్దని సుప్రీంకోర్టు తెలిపింది. ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఈవీఎం ఓట్లతో వీవీప్యాట్ స్లిప్‌లను క్రాస్ వెరిఫై చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై ధర్మాసనం గురువారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత గురించి ఆరా తీసింది. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ పవిత్రంగా ఉండాలని న్యాయస్థానం వ్యాఖ్యానించింది.

మిగతా 2లో..

## ఆన్‌లైన్ ద్వారా కూడా నామినేషన్ల దాఖలు

**బ్యాంక్ అకౌంట్ ఓపెన్‌చేసి లెక్కలుచూపాలి**

**తాజాగా రెండు ఫోటోలను ఫారమ్‌కు జతచేయాలి**

**ఎన్నికల అధికారి వికాస్‌రాజు కీలక సూచనలు**



హైదరాబాద్,ఏప్రిల్18: లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పత్రాలను ఆన్‌లైన్‌లో కూడా అందించొచ్చని సీఈసీ వికాస్ రాజ్ చెప్పారు . నామినేషన్ పత్రాల్లో తప్పనిసరిగా తాజా ఫోటోలు పెట్టాలని తెలిపారు. లేదంటే నామినేషన్ పత్రాలను తిరస్కరిస్తామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ ఫామ్, అఫిడవిట్ లు జాగ్రత్తగా నింపాలని తెలిపారు. ఫా-ఏ, ఫాం-బీపై ఒరిజినల్ సంతకాలు ఉండాలని చెప్పారు. నామినేషన్ పేపర్లు దాఖలు సమయంలో ఒకసారి ఆర్వో ఆఫీస్ కు ఎంటరైతే బయటకు వెళ్ళడానికి వీలు లేదన్నారు వికాస్ రాజ్. నామినేషన్ పత్రాలు, అఫిడవిట్ల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు

మిగతా 12లో..

**కన్నుల పండువగా శ్రీరామచంద్రుని**

# పట్టాభిషేకం

### శ్రీరామ నామస్మరణతో మార్మోగిన మిథిలా ప్రాంగణం

### కనులారా వీక్షించి తరించిన భక్తజనం

భద్రాచలం, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి. శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం భద్రాచలంలో కన్నుల పండువగా జరిగింది. ఉదయం స్వామివారికి సుప్ర భాత సేవ, ఆరాధన, బాలభోగం నివేదనా సేవాకాలం, బలిహరణ, మంగళాశాసనం చేశారు. భద్రుని సన్నిధిలో స్వామికి విశేష అభిషేకం



నిర్వహించారు. రాజ లాంఛనాలతో గోదావరి నుంచి తీర్థపు బిందెను తెచ్చారు. అనంతరం కల్యాణమూర్తులను ఊరేగింపుగా ఆలయం నుంచి మిథిలాప్రాం గణానికి తీసుకొచ్చారు. మండపానికి సీతారాములు

మిగతా 12లో..

# కోలాహలంగా నామినేషన్లు

### ఎన్నికల నోటిఫికేషన్ విడుదల..

### పలుచోట్ల నామినేషన్లు దాఖలు

హైదరాబాద్/విజయవాడ,ఏప్రిల్18( : తెలుగు రాష్ట్రాల్లో నామినేషన్ల పక్రియ మొదలైంది. తొలిరోజు వివిధ పార్టీలకు చెందిన కీలక నేతలు భారీ ర్యాలీలతో ఆర్వో కార్యాలయాల వద్దకు చేరుకుని నామినేషన్ పత్రాలను సమర్పించారు. దీంతో అక్కడ కోలాహలం నెలకొంది. నోటిఫికేషన్ విడుదల కావడంతో ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లను కార్యాలయాల్లో రిటర్నింగ్ అధికారులు స్వీకరించారు. ఏపీలోని ఒంగోలు లోక్‌సభ స్థానానికి తెదేపా అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కర్నూలు ఎంపీ అభ్యర్థిగా బస్తిపాడు నాగరాజు (తెదేపా), విజయవాడ పశ్చిమ శాసనసభ స్థానానికి భాజపా తరఫున కేంద్ర మాజీ మంత్రి సుజనాచౌదరి నామినేషన్లు వేశారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి (తెదేపా), బుట్టా రేణుక (వైకాపా), శ్రీశైలం అభ్యర్థిగా

మిగతా 12లో..





### దేశంలో టెస్లా కార్ల

# ప్లాంట్

### 2-3 బిలియన్ డాలర్ల పెట్టుబడులు..!

### మోదీతో ఎలాన్ మస్క్ భేటి

న్యూఢిల్లీ,ఏప్రిల్18: ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ త్వరలోనే భేటి కానున్నారు. భారత పర్యటనలో భాగంగా ఎలాన్ మస్క్ మోదీతో సమావేశమై పలు విషయాలపై చర్చించనున్నారు. దేశంలో టెస్లా కార్ల ప్లాంట్ ఏర్పాటుతో పాటుగా మరిన్ని రంగాల్లో మస్క్ పెట్టుబడులు పెట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్క్ భారత్ పర్యటనలో భాగంగా టెస్లా కార్ల ప్లాంట్ కోసం దాదాపు 2 నుంచి 3 బిలియన్ డాలర్ల పెట్టుబడిపై ఓ కీలక ప్రకటన చేయనున్నారు. ఇప్పటికే ప్లాంట్ లను ఏర్పాటు చేసేందుకు టెస్లా బృందాలు భారత్ లోని పలు రాష్ట్రాల్లో పర్యటనలు చేస్తున్నాయి. తాజాగా ఈ బృందాలు మూడు రాష్ట్రాల్లో ప్లాంట్ ల ఏర్పాటుకు అనువుగా

మిగతా 12లో..

### కార్పోరేట్ల కొమ్ముకాస్తున్న

# మోడీ

**ఆదానీ అత్యంత పేదవాడు అంటూ సెటైర్లు**

**కేరళ పాలక్కాడ్‌లో రాహుల్ ప్రచారం**

**రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం**

**జూన్ 9న ప్రమాణస్వీకారం చేయడం ఖాయం**

**కేరళలో రైతుల సమావేశంలో రేవంత్ రెడ్డి**



తిరువనంతపురం,ఏప్రిల్18: ప్రధాని మోడీ కార్పోరేట్ల కొమ్ము కాస్తున్నారని మరోమారు రాహుల్ మండిపడ్డారు. దేశంలో అత్యంత పేదవాడు ఆదానీ అంటూ ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ దిగ్గజ నేతలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ తరుణంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కేరళలోని పాలక్కాడ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా బీజేపీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ గురువారం కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ..

మిగతా 2లో..

# 12ఎంపి స్థానాలు గెల్చుకుంటున్నాం

### బిజెపికి రాష్ట్రంలో తిరుగులేదు

**మల్కాజిగిరిలో ఈటల భారీ మెజార్టీతో గెలుపు**

**సికింద్రాబాద్‌లో నా గెలుపును ఎవరూ ఆపలేరు**

**ఈటల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కిషన్ రెడ్డి**



హైదరాబాద్,ఏప్రిల్18 ): ఎవరూ ఊహించని రీతిలో అత్యధిక స్థానాల్లో భాజపా విజయం సాధించబోతోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తాము ఎవరికీ బీ టీం కాదని చెప్పారు. ఈ విషయంలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, మల్కాజిగిరి భాజపా ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ ర్యాలీ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు.

మిగతా 12లో..

## బీఆర్ఎస్‌కు మరో షాక్

**బేతి సుభాష్‌రెడ్డి పార్టీకి రాజీనామా**

**బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం**

హైదరాబాద్,ఏప్రిల్18: గులాబీ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఆ పార్టీని ముఖ్యనేతలు వీడుతున్నారు. ఇప్పటికే చాలామంది నేతలు కారు దిగేశారు. కొందరు కాంగ్రెస్‌లోకి, మరికొందరు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఉన్న కొద్దిమంది నేతలు కూడా లోక్‌సభ ఎన్నికలకు ముందు వెళ్లిపోవాలని డిసైడ్ అయిపోయారు. తాజాగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి గులాబీ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు పంపారాయన. మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి రాజీనామా వెనుక

మిగతా 12లో..



# బిఆర్ఎస్‌తో టచ్‌లో 20మంది ఎమ్మెల్యేలు

**అయినా కాంగ్రెస్‌ను పడగొట్టే ఉద్దేశ్యంలేదు**

**మేం ఊరుకున్నా.. రేపు మోడీ ఊరుకుంటాడా?**

**మమ్ములనే ఆగంపట్టించే ప్రయత్నం చేశారు**

**కక్షతోనే కవితపై లిక్కర్‌కేసు పెట్టారు**

**లోక్‌సభ ఎన్నికల తరువాత రాజకీయ గందరగోళం**

**బిఆర్ఎస్ ఖచ్చితంగా 11సీట్లు గెలవబోతోంది**

**తెలంగాణలో పరిస్థితి మనకే అనుకూలంగా ఉంది**

**22నుంచి బస్సు యాత్రలు చేపడతాం**

**బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్**

**కవిత అరెస్ట్ ముమ్మాటికీ అక్రమమే**

**కక్షతో ఇరికించారన్న కేసీఆర్**





హైదరాబాద్,ఏప్రిల్18: తనతో ఇరవై మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అవసరం తమకు లేదన్నారు. కానీ మోదీ ఈ ప్రభుత్వాన్ని పడగొట్టకుండా ఉంటారా అని ప్రశ్నించారు. 20 మంది ఎమ్మెల్యేలను తీసుకొని రావాలా సార్ అని ఓ సీనియర్ కీలక నేత తనను సంప్రదించాడు. ఇప్పుడే వద్దని వారించానని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి

మిగతా 2లో..

### నిప్పుల కొలిమిలా

# తెలంగాణ

### మండుటెండలతో భీతిల్లుతున్న ప్రజలు

**మండుటెండలతో తెలంగాణ జిల్లాలు నిప్పుల కొలిమిగా తయార య్యాయి. భానుడి ప్రతాపానికి ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఏప్రిల్‌లోనే ఎండలు అధికంగా ఉండడంతో వచ్చే నెలలో పరిస్థితిని ఊహించుకుని జనం భీతిల్లుతున్నారు. వారం రోజులుగా ఉష్ణోగ్రతలు గరిష్ఠం 42 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. దీంతో ప్రధాన రహదారులు, వీధులన్నీ బోసిపోయి కర్ఫ్యూను తలపిస్తున్నాయి. ఉపాధిహామీ, ఇతరత్రా పనులకు వెళ్లే కూలీలు ఎండ వేడిమికి తాళలేక ఇబ్బందులు పడుతున్నారు.**

ఆదిలాబాద్,ఏప్రిల్18: తీవ్ర ఎండలకు తోడు వేడిగాలులు వీస్తుండడంతో జనం ఆందోళన చెందుతున్నారు. రోజురోజుకు అధికమవుతున్న ఉష్ణోగ్రతలతో నిప్పుల కుంపటిని తలపిస్తోంది. మధ్యాహ్నం 11 గంటల తర్వాత జనం బయటకు రావాలంటే బెంబేలెత్తుతున్నారు. సాయంత్రం 6 గంటల వరకు కూడా ఎండతీవ్రత తగ్గకపోవడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల నుంచి జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతూ వస్తున్నాయి. రోడ్లపై చిరువ్యాపారులు సైతం సూర్యుడి ధాటికి బయటకు రావడం లేదు. వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు జనం శీతలపానీయాలు సేవిస్తున్నారు.



మిగతా 2లో..

# సంపాదకీయం

## వివేకంతో ఓటేసే సమయమిది!

దేశంలో శుక్రవారం తొలిదశ సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ జరుగబోతున్నది. మరో ఐదేళ్ల పాటు మనమంతా ఎవరి పాలనలో ఉండాలో..ఎవరైతే ప్రజలకు, దేశానికి అవసరమో గుర్తించి ఓటేయడం అలవాటు చేసుకోవాలి. ఓటును అమ్ముకోవడమా లేక నమ్ముకోవడమా అన్నది భారతీయులు గుర్తించాలి. ఉన్నంతలో ఎవరు మంచో ..ఎవరు చెడో బేరీజు వేయాలి. ఆయా రాంగాలను తీసుకుని చర్చ చేయాలి. లేదా తెలిసిన వారితో చర్చించాలి. ఏడుదశల్లో జరిగే ఎన్నికల్లో అన్ని పార్టీల రంగు,రుచి ప్రజలకు తెలుసు. ప్రాంతీయ పార్టీలతో పాటు, జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిల పాలన కూడా చూశాం. ఇందులో ఎవరు ప్రజలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారో అన్నది చూడాలి. ఎందుకంటే గత పదేళ్ల మోడీ పాలనను బేరీజు వేసుకోవాల్సి ఉంటుంది. అలాగే అంతకుముందు పదేళ్ల యూపిఎ పాలనను కూడా బేరీజు వేసుకో వాలి. మోడీ పదేళ్ల పాలనలో నిరుద్యోగం పెరిగిందే తప్ప తగ్గలేదు. నిరుద్యోగం రూపుమాపే చర్యలు తీసుకోలేదు. ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై జాతీయస్థాయి ఉద్యమం చేసేంతగా సమస్యలు ఏర్పడ్డాయి. విపక్షాలను కూడా ప్రజలు నమ్మడం లేదు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ప్రజారంజక పాలన అందిస్తున్నారా..అంటే అదీలేదు. తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ వస్తున్న ప్రాంతీయ పార్టీలు కేంద్రంపై యుద్దానికి కదిలినా ప్రజలు నమ్మడం లేదు. ఎందుకంటే రాష్ట్రాల్లో ఇష్టం వచ్చినట్లుగా పాలన చేస్తూ...అప్పుల ఊబిలోకి నెడుతూ.. డబ్బుల పందేరాన్ని సంక్షేమం, అభివృద్ధిగా చూపస్తున్న పాలకులు తీరును గుర్తించాలి. దేశంలో వివిధ సమస్యలపై ఇప్పటికే లెఫ్ట్ పార్టీలతో పాటు, దాని అనుబంధ సంస్థలు,కార్మిక సంఘాలు వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో సమస్యలను ఆధారం చేసుకుని ఉద్యమిస్తున్నాయి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల కారణంగా కొంత వెనకడుగు తప్పడం లేదు. బెంగాల్లో మమతపై పోరాటం చేస్తున్న లెఫ్ట్ పార్టీలకు కాంగ్రెస్‌తో కలసి పోరాడలేక పోతున్నాయి. కేరళలో కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. అయితే స్థూలంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేసేలా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవడం ద్వారా పాలకుల దుర్నీతిని ఎండగట్టాలి. ఇప్పుడు ఓటుకాలం కనుక మనం ఆలోచించి ఓటేయాల్సి ఉంది. అయితే ఆయా పార్టీల్లో ఉన్న అనైతక్యతను క్యాష్ చేసుకోవాలని బిజెపి చూస్తోంది. విపక్ష పార్టీలు పాలిస్తున్నా రాష్ట్రాల్లో రేతల అవినీతిపై కూడా బిజెపి కాచుకుని కూచుంది. ఇవన్నీ కూడా బిజెపికి కలిసివచ్చేలా ఉన్నాయి. అయితే సమస్యల ఆధారంగా పోరాడాలని వివిధ పార్టీలు ముందుకు వస్తే ప్రజల మద్దతు వస్తుంది. ప్రధానంగా రైతాంగ, కార్మిక సమస్యలపై లెఫ్ట్ అనుబంధ సంస్థలు ముందునుంచీ ఉద్యమిస్తున్నా ఫలితం కానరావడం లేదు. ప్రజలు ఈ సమస్యలపై ఎవరికి వారు అంచనా వేసుకోవాలి. ఎవరికి ఓటు వేస్తే మన జీవితాలు, దేశం పదిలంగా ఉంటుందో ఆలోచన చేయాలి. గతంలో రైతులు ఆందోళనకు దిగి కేంద్రానికి ముచ్చెమటలు పట్టించారు. గతంలో తమిళనాడు రైతులు కూడా ఢిల్లీ వేదికగా ఆందోళను దిగారు. అయితే రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. సాగుచట్టాలను వెనక్కి తీసుకున్నా రైతు సంక్షేమానికి ఒక్క గట్టి నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిని ఆసరగా చేసుకుని రైతులను కలుపుకుని ఉద్యమిం చేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వచ్చిన ఆఫలితం దక్కలేదు. ఈ సమస్యలన్నీ పోటీ చేస్తున్న అభ్యర్థుల ముందుంచాలి. మోడీ పదేళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితి దిగజారాయి. దేశంలో 50 శాతంపైబడి ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడింది. 2022 నాటికి రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ ప్రగ్భాలు పలుకుతున్నాడని, కానీ మరోపక్క గత ఏడాదిన్నరలో గ్రామీణ ప్రాంతాల వారి ఆదాయం తగ్గిందని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని విపక్షాలు గుర్తుచేశారు. దేశంలో 42 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. దేశంలో రైతుల వద్ద భూములను బలవంతంగా లాక్కొంటున్నారు. నరేగా కేటాయింపులను 50శాతం తగ్గించారని, ఫలితంగా 20 రోజుల మాత్రమే పని ఉంటుందని అన్నారు. దేశంలోని 80 శాతం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులున్నారని, బిజెపి వారిపై దాడి చేస్తోందని విమర్శిస్తున్నారు. రైతులు, కార్మికులు సమస్యలతో సతమతమవుతున్నారని, మోడీ పాలన అన్ని రంగాల్లో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శలు పెరిగాయి. ప్రజాస్వామ్య హక్కులపై దాడి కొనసాగుతోందని, ప్రజలను కుల, మత ప్రాతిపదికన విభజిస్తున్నారు. దేశం మొత్తంగా తిరోగమనంలో వుందని, అన్ని రంగాలను ధ్వంసం చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. నిరుద్యోగం పెరిగిందని, ఉన్న ఉద్యోగాలు పోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. విద్యా, వైద్యం, ప్రభుత్వ రంగ సంస్థ ప్రైవేటీకరణ చూశారు. కార్పొరేట్ శక్తులను ప్రభుత్వ పాలనలోకి తీసుకొచ్చేందుకు మోడీ తహతహలాడుతున్నారు. మేక్ ఇన్ ఇండియా నినాదంలో పస లేదు.ఉన్న పరిశ్రమలే మూత పడుతున్నాయని మండిపడుతున్నారు. మొత్తంగా దేశంలో ప్రజలందరూ సమస్యలను ఎదుర్కొంటున్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. టోకు ధరల సూచి ఆందోళనకరంగా ఉంది. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి పరిస్థితికి అద్దం పడుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెడుతున్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. నిరుద్యోగం మరింత పెరుగుతోంది. ఈక్రమంలో ప్రజలు ఈ సమస్యలపై అవగాహన కలిగి ఉండాలి. ఎవరు గెలిస్తే మాకేంటన్న ధోరణి నుంచి బయటపడాలి. ఆలోచన చేయాలి. వివేకంతో ఓటేయాలి.

# బిఆర్ఎస్‌తో టచ్‌లో 20మంది ఎమ్మెల్యేలు

మొదటిపేజీ తరువాయి..

సమావేశం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ప్రతినిధులతో కేసీఆర్ చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ మనుగడపై కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న



రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.కాంగ్రెస్‌లో టీమ్ వర్క్ లేదు.. స్థిరత్వం లేదు. ఇప్పటి వరకు 8 లోక్‌సభ సీట్లలో గెలుస్తామని సర్వేలు చెబుతున్నాయి. మరో మూడు స్థానాల్లో విజయావకాశాలు ఉన్నాయని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కు 111 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పుడే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు బిజెపి నేతలు ప్రయత్నించారన్నారు. తాము దొరక బట్టుకున్నామని అందుకే మోదీ కక్ష కట్టారని కేసీఆర్ తెలిపారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో బీఎల్ సంతోష్ ను అరెస్టు చేసేందుకు పోలీసుల్ని పంపామని .. అందుకే అమిత్ షా, మోదీ కక్ష కట్టి.. కవితను అరెస్టు చేయించార న్నారు. లిక్కర్ కేసు ఉత్తదేనని కేసీఆర్ వ్యాఖ్యానించినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం గందరగోళంలో పడుతుందని జోస్యం చెప్పారు. భవిష్యత్ మనదేనని పార్టీ నేతలకు కేసీఆర్ భరోసా ఇచ్చినట్లుగా తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. రైతు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. రైతు సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమం ఉధృతం చేయాలి. ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో లక్ష పోస్టుకార్డులు రాయాలి. రైతుల కల్లాల కాడికి వెళ్లి రూ. 500 బోనస్‌పై ప్రభుత్వాన్ని నిలదీయాలి. ప్రభుత్వ హామీలను కాంగ్రెస్ పార్టీకి గుర్తు చేయాలి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. దాన్ని అనుకూలంగా మలుచుకోవాలి అని కేసీఆర్ సూచించారు. బస్సు యాత్రం చేద్దాం.. జనం నుంచి మంచి స్పందన వస్తోందని కేసీఆర్ తెలిపారు. ఈ నెల 22 నుంచి రోడ్డు షోలు నిర్వహిస్తామన్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని రెండు, మూడు అసెంబ్లీ ఏరియాల్లో రోడ్‌షోలు ఉంటాయన్నారు. రోజుకు రెండు, మూడు రోడ్‌షోలు ఉంటాయన్నారు. ఉదయం సమయంలో రైతుల వద్దకు వెళ్లాలని నిర్ణయించారు. సాయంత్రం వేళ రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించనున్నారు. వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ సెంటర్లలో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు.రాష్ట్రంలో భవిష్యత్ బీఆర్ఎస్‌దే.. రాబోయే ఎన్నికల్లో గెలుపు కూడా మనదే అని కేసీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేసీఆర్ తెలిపారు. గట్టిగా పోరాడితే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన నేతలు బాధపడుతున్నారు. అధికారం ఉందని కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తే ఇక్కడంతా బీజేపీ కథ నడుస్తోందని ఓ నాయకుడు తనతో వాపోయాడు. ల్గ÷తు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. రైతు సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమం ఉధృతం చేయాలి. ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో లక్ష పోస్టుకార్డులు రాయాలి. రైతుల కల్లాల కాడికి వెళ్లి రూ. 500 బోనస్‌పై ప్రభుత్వాన్ని నిలదీయాలి. ప్రభుత్వ హామీలను కాంగ్రెస్ పార్టీకి గుర్తు చేయాలి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. దాన్ని అనుకూలంగా మలుచుకోవాలి అని కేసీఆర్ సూచించారు. ఈ నెల 22 నుంచి రోడ్డు షోలు నిర్వహిస్తామన్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని రెండు, మూడు అసెంబ్లీ ఏరియాల్లో రోడ్‌షోలు ఉంటాయన్నారు. రోజుకు రెండు, మూడు రోడ్‌షోలు ఉంటాయన్నారు. ఉదయం సమయంలో రైతుల వద్దకు వెళ్లాలని నిర్ణయించారు. సాయంత్రం వేళ రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించనున్నారు. వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ సెంటర్లలో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు.

## మరో వివాదంలో ఇరుకున్న టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా

పశ్చిమబెంగాల్,ఏప్రిల్18: లోక్‌సభ ఎన్నికల వేళ రాజకీయ నాయకులు రకరకాలుగా మాట్లాడి ఓటర్లను కట్టి పడేసేందుకు ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే కొందరు నేతలు తమ మాట్లాడిన మాటలతో వివాదంలోనే చిక్కుకుంటారు. పశ్చిమబెంగాల్ లోని టీఎంసీ సీనియర్ నేత మహువా మెయిత్రా.. తన మాటలతో మరోసారి వివాదంలో చిక్కుకుంది. ఇటీవలే మోదీనీ లక్ష్యంగా చేసుకుని పార్లమెంట్‌లో ఆరోపణలు చేసేందుకు డబ్బులు తీసుకున్నారనే వివాదంలో తృణమాల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా చిక్కుకున్నారు. ఈ కేసులో మహువాపై ఈడీ అధికారులు మనీలాండరింగ్ కేసును నమోదు చేసి.. పలుమార్లు నోటీసులు కూడా జారీ చేశారు.అయితే ప్రస్తుతం ఈడీ కేసులను ఎదుర్కొంటున్న ఈమెకు టీఎంసీ మరోసారి ఎంపీ టికెట్ కేటాయించింది. పశ్చిమ బంగాల్ లోని కృష్ణానగర్ లోక్‌సభ స్థానం నుంచి మహువా బరిలో నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె చేసిన వ్యాఖ్యలతో మరోసారి వివాదంలో చిక్కున్నారు. ప్రజలందరి ముందు అసభ్యంగా మాట్లాడిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఎన్నికల సమయంలో అసలు అలుపన్నదే లేకుండా మీరు ఎలా అంత శక్తివంతంగా ప్రచారం చేస్తున్నారని ఓ వ్యక్తి ఆమెను ప్రశ్నిస్తాడు.ఆ వ్యక్తి అడిగిన ప్రశ్నకు స్పందించిన మహువా మొయిత్రా.. 'సెక్స్' చేయడమే తన శక్తి రహస్యం అని చెప్పింది. ఆ సమాధానం విని చుట్టుపక్కల వాళ్లు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. దీంతో ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారుతోంది. దీన్ని నెటిజన్లు ఆమె సమాధానంపై మండిపడుతున్నారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల ప్రచారంలో మరో ఎంపీ అభ్యర్థి తీరు కూడా వివాదస్పదంగా మారింది. నార్త్ మాల్డా నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఖగేన్ ముర్ము అనే నేత.. ప్రచారంలో భాగంగా ఓ యువతిని ముద్దు పెట్టుకున్నాడు. దీంతో ఆ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. ఈ ముద్దుకు సంబంధించిన ఫోటోలను టీఎంసీ తెగ ట్రోల్ చేసింది. మరి తమ పార్టీ నేత చేసిన వ్యాఖ్యలపై ఏ విధంగా స్పందిస్తుందో వేచిచూడాల్సిందే.

## చెర్నివ్ సిటీపై మిస్సైల్స్ తో విరుచుకుపడుతున్న రష్యా

### 17 మంది మృతి, 60 మందికి గాయాలు

చెర్నివ్,ఏప్రిల్18:
ఉక్రెయిన్ – రష్యా యుద్ధ దాడులు కొనసాగుతున్న వేళ.. తాజాగా ఉక్రెయిన్ లోని చెర్నివ్ సిటీపై రష్యా 3 మిస్సైల్స్ తో విరుచుకు పడింది. రష్యా క్షిపణి దాడిలో కనీసం 17 మంది మరణించారు. ఎనిమిది అంతస్తుల బిల్డింగ్ పై మాస్కో క్షిపణులు ప్రయోగించడంతో.. ఈ దాడిలో ముగ్గురు చిన్నారులు సహా 60 మంది పైగా గాయపడ్డారని ఉక్రెయిన్ ఎమర్జెన్సీ సర్వీస్ పేర్కొంది. చెర్నిహివ్ రష్యా , బెలారస్ సరిహద్దుకు సమీపంలో రాజధాని కైవ్‌కు ఉత్తరాన 150కిమీ (90 మైళ్ళు) దూరంలో ఉంది. అందులో దాదాపు 250,000 మంది జనాభా ఉన్నారు. ఉక్రెయిన్ జరుగుతున్న యుద్ధం మూడవ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఇప్పటికీ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ యుద్ధంలో రష్యా మాత్రం తన సత్తాచాటుతుంది.కాని ఉక్రెయిన్ మాత్రం ఆయుధాల కొరతతో ఇబ్బంది పడి దాడులకు వెనకడుగు వేస్తుంది. అయితే ఈ నేపథ్యంలో చెక్ రిపబ్లిక్ ప్రధాని పీటర్ ఫియాలా తాము ఉక్రెయిన్ కు ఐదు లక్షల ఫిరంగి షెల్స్ ను పంపించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడిలో భవనాలు, కార్లు, మునిసిపల్ మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని ఇహోర్ క్లైమెన్కో పేర్కొన్నారు. ఈ దాడిలో ఎక్కువమంది ప్రజలు గాయపడ్డారని ఆయన తెలిపారు. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుందని ఆయన తెలిపారు.

## గగనతలంలో చైనా మిలటరీ ప్రాజెక్టులు


మొదటిపేజీ తరువాయి..

అధిపతి బిల్ నెల్సన్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతకొన్నేళ్లు చైనా తాము చేపడుతున్న అంతరిక్ష కార్యకలాపాలను రహస్యంగా ఉంచుతోందని ఆయన ఆరోపించారు. అక్కడ తమ సైన్యం చేస్తున్న ఆపరేషన్లు బయటకు వెల్లడించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.దశాబ్దాలకాలం నుంచి చైనా అంతరిక్ష రంగంలో ఎంతో ప్రగతిని సాధించిందని నాసా చీఫ్ బిల్ నెల్సన్ తెలిపారు. కానీ డ్రాగన్ తాము సాధించిన ప్రగతిని అంతా ఎంతో రహస్యంగా దాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటవీల కాలంలో చైనా పౌర కార్యక్రమాల పేరిట.. గగనతలంలో మిలటరీ ప్రాజెక్టులు చేపడుతున్నట్లు అనుమానాలు ఉన్నాయన్నారు.ప్రస్తుతం చైనా బడ్జెట్ కేటాయింపుల్లో భారీగా ఈ రంగానికి కేటాయిస్తుందని అమెరికా చట్టసభ్యులను ఆయన వెల్లడించారు. ఈ విషయంలో చంద్రుడిపైకి వెళ్లడం అమెరికాపై ఉన్న బాధ్యత అని గుర్తు చేశారు. అయితే అమెరికాకంటే చైనా ముందుగా అక్కడికి వెళ్తే.. ఇది మా ప్రదేశం అంటూ.. వేరే వాళ్లకి స్థానం లేదనే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అన్నింటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు.2025 ఏడాదికి గాను నాసా బడ్జెట్ కేటాయింపుల అంశంలో భాగంగా అమెరికా ప్రతినిధుల సభకు ఆయన హాజరై.. చైనా చర్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, ఇటీవలే నాసా చంద్రుడిపై శాశ్వత నివాసం ఏర్పాటు కొరకు ఆర్టెమిస్ ప్రాజెక్టును చేపట్టింది. రానున్న రోజుల్లో కూడా మరిన్ని ప్రాజెక్ట్ లను నాసా చేపట్టనుంది.

## ఇండోనేషియాయలో భారీ అగ్నిపర్వత విస్ఫోటనం

మొదటిపేజీ తరువాయి..

గడిచిన 24 గంటల వ్యవధిలోనే ఏకంగా 5 సార్లు విస్ఫోటనం చెందింది. ఈ విషయాన్ని ఆ దేశ జియోలాజికల్ ఏజెన్సీ ధ్రువీకరించింది. ఈ విస్ఫోటనంతో కిలోమీటర్ల మేర లావా ఏరులై పారుతున్నట్లు జియోలాజికల్ ఏజెన్సీ తెలిపింది. ఇక అక్కడి పరిస్థితులను అంచనా వేసిన అధికారులు అక్కడ సునామీ హెచ్చరికలను జారీ చేసారు. ఇందులో భాగంగా ప్రజలను అప్రమత్తంగా ఉండాలంటూ అలర్ట్ చేసారు అధికారులు. అగ్నిపర్వతం నుండి వెలబడుతున్న పొగ,



బూడిద సమీప ప్రాంతాలను కమ్మేసినట్లు అక్కడి స్థానిక మీడియా వెల్లడించింది. అగ్నిపర్వత విస్ఫోటనం తర్వాత లావా పెద్ద ఎత్తున సమీప ప్రాంతాలకు చేరడంతో దేశ అధికారులు అలర్ట్ జారీ చేశారు. ఇక 725 మీటర్ల పొడవు ఉన్న రుయాంగ్ అగ్నిపర్వతం నుండి ప్రజలు సుమారు 6 కి.మీ. మేర దూరంగా ఉండాల్సిందిగా ఉండాల్సిందిగా అధికారులు కోరారు. ఈ మేరకు స్థానికులకు పలు సూచనలు చేస్తూ.. వెంటనే ఆ ప్రాంతాన్ని విడిచి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అధికారులు హెచ్చరించారు. ఈ విస్ఫోటనం కారణంగా అగ్నిపర్వతంలోని కొంత భాగం సముద్రంలోకి కూలిపోవడంతో సునామీ వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక ఆ ప్రాంతంలోని దాదాపు 11 వేల మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. నిజానికి ఇండోనేషియాలో అగ్నిపర్వతాల విస్ఫోటనాలు సర్వసాధారణమే.

## ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి..

ఆశించినది జరగడం లేదని ఎవరూ భయపడవద్దు అని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం పేర్కొంది.పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ఇటీవల కేరళలో జరిగిన మాక్ పోల్ గురించి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కాసర్‌గోడ్‌లో మాక్ ఓటింగ్ జరిగిందని.. అక్కడ నాలుగు ఈవీఎంలను వీవీప్యాట్లతో సరిపోలిస్తే బీజేపీకి అదనంగా ఓట్లు వచ్చాయని తెలిపారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ ఈ వ్యవహారాన్ని పరిశీలించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.ఎన్నికల ప్రక్రియలో పవిత్రత అవసరం అని.. అనుకున్న విధంగా జరగడం లేదని ఎవరూ ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. పారదర్శక ఓటింగ్ నిర్వహణ కోసం ఎలాంటి విధానాలను పాటిస్తున్నారని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించింది. దీంతో ఎన్నికల సంఘం తమ ప్రక్రియను న్యాయస్థానానికి వివరించింది.



## కార్పోరేట్ల కొమ్ముకాస్తున్న మోడీ

మొదటిపేజీ తరువాయి..

'రెండు భారతదేశాలు' ఉన్నాయన్నారు. ఒకటి బిలియనీర్లకు మాత్రమే సంబంధించింది. ఇక్కడ వారు కలలను నెరవేర్చుకోగలరు. మరొకదానిలో పెద్ద సంఖ్యలో ప్రజలు నివసిస్తున్నారు అని అన్నారు. మన దేశంలో 70 కోట్ల కంటే ఎక్కువ సంపద ఉన్నవారు 22 శాతం మంది మాత్రమే ఉన్నారు. అలాగే రోజుకు రూ.100 కంటే తక్కువ సంపాదించే వారు 70 కోట్ల మంది ఉన్నట్లు రాహుల్ గాంధీ చెప్పారు. తన ప్రసంగంలో పేద, మధ్యతరగతి ప్రజలు చెల్లించే పన్నులను గురించి వ్యాఖ్యానించారు. భారతదేశంలో అత్యంత పేద వ్యక్తి గౌతమ్ అదానీ అని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 మంది భారతీయుల 16 లక్షల కోట్ల విలువైన బ్యాంకు రుణాలను మాఫీ చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. భారతదేశంలో అస్థిరతను సృష్టించడం, ఒక భారతీయుడు మరొక భారతీయుడితో పోరాడేలా చేయడమే బీజేపీ ఆలోచన అని అన్నారు. చివరికి, వారు చేసేదల్లా ప్రధాన మంత్రికి సన్నిహితంగా ఉన్న కొంతమందికి భారతదేశ సంపదను ఇవ్వడమే అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ తన కంచుకోట అయిన కేరళలోని వయనాడ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. తన నామినేషన్ దాఖలు చేసిన తర్వాత, వయనాడ్ సమస్యలను దేశం, ప్రపంచం దృష్టికి తీసుకురావడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. ఇక్కడి సమస్యలపై పోరాడతానని.. ప్రజలకు అండగా ఉంటానని ఆయన అన్నారు. రాసిపెట్టుకోండి.. జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేరళలోని వాయనాడ్ లో రైతుల సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేరళ ప్రజలు కష్టపడే మనస్తత్వం కలిగిన వారు..తెలివైన వారన్నారు. కేరళ ప్రజల శ్రమ వల్ల దుబాయ్ లాంటి దేశాలు అభివృద్ధి చెందాయి.. కానీ కేరళ అభివృద్ధి కాలేదన్నారు. కేరళ సీఎం పినరయి విజయన్, ఆయన కుటుంబ సభ్యులు అవినీతిలో మునిగిపోయారన్నారు. బంగారం స్మగ్లింగ్ లో సీఎం విజయన్ కుటుంబ సభ్యుల పాత్ర ఉండటం నాకు ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. సీఎం విజయన్ పై ఈడీ, ఆదాయపన్ను కేసులున్నా.. ఆయనపై మోడీ చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రధాని మోడీతో కేరళ సీఎం విజయన్ రహస్య ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. రాష్ట్రాల ప్రయోజనాలు, నిధుల కోసం కేంద్రంతో పోరాటం చేయాలన్నారు. తెలంగాణ, కర్ణాటక, జార□ండ్, ఢిల్లీ లాంటి రాష్ట్రాలు కేంద్రంతో నిధుల కోసం పోరాడుతున్నాయన్నారు. కేరళ సీఎం విజయన్ మాత్రం కేంద్రంతో ఎలాంటి పోరాటం చేయడం లేదన్నారు. పైకి సీపీఎం ముఖ్యమంత్రిగా, కమ్యూనిస్టు నాయకుడిగా కనిపిస్తున్న విజయన్ %ూ % కమ్యూనిస్టు కాదు.. కమ్యూనలిస్టు అన్నారు. మతతత్వ బీజేపీతో కలిసి విజయన్ పని చేస్తున్నాడని తెలిపారు. వాయనాడ్ లో బీజేపీ అభ్యర్థి సురేంద్రన్ కి కేరళ ముఖ్యమంత్రి విజయన్ మద్దతు ఇస్తున్నారని తెలిపారు. సొంత పార్టీ సీపీఎంతో పాటు కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని అన్నారు. ఈడీ, ఆదాయపన్ను కేసులున్ననని రోజులు సీపీఎం పార్టీ కోసం విజయన్ పనిచేయరన్నారు. మణిపూర్ లో వందలాది మంది క్రిస్టియన్లు బీజేపీ గుండాల చేతిలో చనిపోయారని తెలిపారు. ప్రధాని మోడీ, అమిత్ షా మణిపూర్ లో పర్యటించలేదు.. కాని రాహుల్ గాంధీ అక్కడి బాధితులను కలిశారన్నారు. రాసిపెట్టుకోండి%ూ% జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధాని గా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమన్నారు. దేశంలో రెండు పరివార్ ల మధ్య పోరాటం జరుగుతోందన్నారు. మోడీ పరివార్ లో ఈడీ, ఈవీఎంలు, సీబీఐ, ఇన్కంట్యాక్స్, అదానీ, అంబానీ ఉన్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇండియా పరివార్ లో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ , వాయనాడ్ కుటుంబ సభ్యులున్నారని తెలిపారు. ఇందిరా, రాజీవ్ లు దేశం కోసం ప్రాణత్యాగం చేశారన్నారు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవిని త్యాగం చేశారన్నారు. వాయనాడ్ ప్రజలు రాహుల్ గాంధీ వైపు ఉన్నారు..నేను ప్రత్యేకంగా ప్రచారం చేయాల్సిన అవసరం లేదన్నారు. రాహుల్ గాంధీ పై వాయనాడ్ ప్రజల అభిమానాన్ని చూద్దామనే నేను తెలంగాణ నుంచి వచ్చా అని తెలిపారు. తెలంగాణ నుంచి పోటీ చేయాలని మేం రాహుల్ గాంధీని కోరామన్నారు. కానీ.. వాయనాడ్ వైపే ఆయన మొగ్గు చూపారన్నారు. గత ఎన్నికల్లో వాయనాడ్ లో 65 శాతం ఓట్లు వచ్చాయి.. ఈ సారి 75 శాతం ఓట్లు రావాలన్నారు. మోడీకి వ్యతిరేకంగా మనం పోరాటం చేస్తున్నామన్నారు. వారణాసి వర్సెస్ వయనాడ్ మధ్య ఇప్పుడు పోరాటం జరుగుతోందన్నారు. వయనాడ్ ప్రజలు ఓటు వేయబోయేది కేవలం ఎంపీ అభ్యర్థికి మాత్రమే కాదు%ూ% దేశానికి కాబోయే ప్రధానికి అన్నారు.

## నిప్పుల కొలిమిలా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

దీంతో జ్యూస్‌పాయింట్లు కిక్కిరిసి కనిపిస్తున్నాయి. ÷ూనుడి భగభగలకు జనం ఇంటికే పరిమితమవుతున్నారు. . పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో ఏసీలు, కూలర్ల వాడకం పెరిగిపోయింది. కొందరు పాత వాటిని బయటకు తీసి వాడుతుండగా, లేనివారు షాపులకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. తద్వారా జిల్లాల్లో విద్యుత్ వాడకం పెరుగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఎండలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంటోంది. ఇక మధ్యాహ్నం రోడ్లు బోసిపోతున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రావాలను కునే జనం గొడుగులు, టోపీలు, స్కార్ఫ్లు ధరిస్తున్నారు. అయినా పలు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని వాపోతున్నారు. ఎండ తీవ్రత ధాటికి ప్రజలు చల్లటి పానీయాల కోసం పరుగులు తీస్తున్నారు. చెరుకు, నిమ్మకాయ, బత్తాయి, కొబ్బరి బొండాలు, ఇతరత్రా పండ్ల రసాలు అధికంగా సేవిస్తున్నారు. వడగాలులు వీస్తుండడంతో డయేరియా, డీహైడ్రేషన్ లాంటి రోగాల బారిన పడే అవకాశముందని వైద్యులు హెచ్చరి స్తున్నారు. ఎక్కువసేపు ఎండలో ఉండకుండా



మధ్యాహ్నం పరిస్థితి ఊహికందడం లేదు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో నెత్తిమాడు పగిలిపోతుందా అన్నట్లుగా ఎండ తీవ్రత ఉంటోంది. సూర్యుడి ప్రతాపానికి తోడు వడగాల్పులు వీస్తుండడంతో ప్రజలు బయట ఎక్కువ సేపు ఉండలేక పోతు న్నారు. నగరంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్లగొండ, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉందని అంటున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగనుంది.

**CHANGE OF NAME**

I, **SHAIK VAJID ALI S/O SHAIK ALI (Old name)** born on 17-07-1988 at Allampally, kaddam Earlier was holding Passport No. H4740529 DT: 27-07-2009 hereby changing my name and henceforth in future I would be known as **SHAIK WAJEED ALI S/O SHAIK ALI (New Name)** R/o H.No. 7-202 Mominpura, Utnoor-504311 Telangana.

**DECLARANT.**
**SHAIK WAJEED ALI**
**S/O SHAIK ALI**

**Place : Utnoor**
**Date : 19-04-2024**

## ఘనంగా శ్రీ సీతారాముల కళోత్సవాలు

మందమర్రి , ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి) :
శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకుని భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం సహకారంతో క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో బుదవారం మందమర్రి యాపల్ లోని శ్రీ కోదండ రామాలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ సీతారాముల కళోత్సవాలు ఘనంగా జరిగాయి. ముందుగా ఆలయ కమిటీ అధ్యక్షుడు సంగార్తి సంతోష్ జ్యోతి ప్రజ్వలన చేయగా రంగస్థల పూజను నృత్య కళా సమాఖ్య మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రాకం సంతోష్ నిర్వహించారు.



అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి నాట్య కళా నిలయం నాట్య గురువు అశ్విని బృందం, నటరాజ నృత్య కళా నిలయం నాట్య గురువు అర్చన బృందంలోని పలువురు చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఆహుతులను అకట్టుకున్నాయి. కోల కృష్ణ ఆర్కెస్ట్రా బృందం పాడిన భక్తి పాటలు, సీనియర్ కళాకారుడు సాదనవేణి ప్రభాకర్, సింగర్ పద్మ పాడిన జానపద గీతాలు, యుట్యూబ్ ఫోక్ స్టార్ తస్లీమా బృందం, అసం కళ్యాణ్ బృందం, ఏబిసిడి ఎనీబడి కెన్ డాన్స్ బృందం ప్రదర్శించిన జానపద నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ ధూమ్ ధాం వ్యవస్థాపకులు జాతీయ స్థాయి జానపద కళాకారుడు అంతడుపుల నాగరాజు పాల్గొని ప్రసంగించారు. శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకుని ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కళాకారులకు వేదికను కల్పించిన శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. అనంతరం కళాకారులకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ నెరువట్ల రాజలింగు, ఆలయ కమిటీ సభ్యులు కళాకారులు ఉప్పులేటి రాజమౌళి, వెల్తురి పోషం, రిదం సది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే మహిళా వికాసం

మందమర్రి , ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి) : విద్యతోనే మహిళల వికాసం సాధ్యమని ప్రతి మహిళ చదువుతో పాటు ఆర్థికంగా ఎదగాలని మంచిర్యాల జిల్లా డిఈఓ ఎస్. యాదయ్య అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీపతి నగర్ లో వయోజన విద్యాశాఖ లయన్స్ క్లబ్ సఖి మంచిర్యాల ఆధ్వర్యంలో నడుస్తున్న వయోజన




విద్య, కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షకులు నేర్చుకుని కుట్టిన దుస్తులను ఆయన పరిశీలించారు. వయోజనులు తమ పేర్లను ఇంగ్లీష్ భాషలో రాసి చూపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుకు వయసు అడ్డంకి కాదని మహిళలు విద్యతో పాటు ఆర్థికంగా ఎదగాలని అప్పుడే మహిళా సాధికారత సాధ్యమని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆర్థిక క్రమశిక్షణ మహిళలతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా డిఈఓ ను ఘనంగా శిక్షకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్, డి.ఆర్.పి. లు బండ శాంకరీ, అశోక్ రావు , శిక్షణ కేంద్రం కో ఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక, ఉప్పులేటి నరేష్, ట్రైనర్ ఉప్పులేటి శారద, శిక్షకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కు మరో షాక్..

బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పిన దిలవార్పూర్ మండల నాయకులు.

నిర్మల్ ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి )
బీఆర్ఎస్ పార్టీకి నిర్మల్ నియోజకవర్గంలో మరో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. దిలావర్పూర్ మండలంలో బిఆర్ఎస్ నాయకులు గురువారం ఆ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామాలు చేసారు. ఇప్పటికే చాలామంది ఆ పార్టీకి చెందిన





ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులంతా కాంగ్రెస్ లో చేరుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రస్తుత దిలావర్పూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, ఎంపీపీ అక్షర అనిల్ కుమార్, మండల రైతు బంధు కో ఆర్డినేటర్ కె.రాజేశ్వర్, వైస్ ఎంపీపీ బాపురావు, కదిలి దేవస్థానం చైర్మన్ వెంకట్ రావు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు స్వామి గౌడ్, ఆర్. మహేష్ ,తిరుమల శ్రీనివాస్ , మాజీ ఎంపీపీ అమృత చిన్నరెడ్డి, న్యూ లోలం సర్పంచ్ ఒడ్నం సవిత కృష్ణ, దిలవార్పూర్ గ్రామ అధ్యక్షులు డానే రవి, బుజంగారావు, కదిలి ఉప సర్పంచ్ మారుతి పటేల్ , పిఎసిఎస్ డైరెక్టర్ దత్తురం పటేల్ సాంబాజీ పటేల్ నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ , ఎ.లక్ష్మణ్ సముందర్పల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఆత్మ డైరెక్టర్ సప్పాల రవి తో పాటు మరో 500 మందికిపైగా కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్ మరియు తదితర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. నేడు వీరందరూ డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్టు ప్రకటించారు..

## మహాసభలను విజయవంతం చేయాలి

మందమర్రి , ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి) :
సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టీయుసీ ఆధ్వర్యంలో మందమర్రిలో ఈ నెల 21న నిర్వహించనున్న మహాసభలను జయప్రదం చేయాలని మందమర్రి ఏరియా ఐఎన్టీయుసీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం మందమర్రి పట్టణంలోని ఐఎన్టీయుసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్మిక హక్కుల సాధన లక్ష్యంగా ఐఎన్టీయుసీ పోరు సాగిస్తోందని అన్నారు. ఈ మహాసభలలో సింగరేణిలో పేరుకుపోయిన సమస్యలు, కార్మిక సంక్షేమం గురించి చర్చించి కార్మిక వర్గానికి న్యాయం జరిగే విధంగా కార్మిక హక్కులు సాధించే విధంగా తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. ఐఎన్టీయుసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో నిర్వహించనున్న మహాసభలలో ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు జి. సంజీవ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు లక్ష్మణ్ కుమార్, వినోద్ వెంకటస్వామి, వివేక్ వెంకటస్వామి, కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మక్కాన్‌సింగ్ ఠాకూర్, విజయ రమణరావు, ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, పలువురు నాయకులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షులు దేవి భూమయ్య, చీఫ్ ఆర్గనైజింగ్



సెక్రటరీ రామ్ శెట్టి నరేందర్, మిట్ట సూర్యనారాయణ, పుల్లూరి లక్ష్మణ్, విక్రముద్దీన్, కారుకూరి తిరుపతి, రాజన్న, రాజేంద్రప్రసాద్, భూమయ్య, శనిగారపు రాములు, కిషోర్, కాపరబోయిన చక్రపాణి, శ్రీనివాస్ మేకపోతుల, మేడి రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ లో నామినేషన్ ల పర్వం ప్రారంభం

### తొలి రోజు రెండు నామినేషన్లు

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 18, (ప్రజా జ్యోతి)
అదిలాబాదులో నామినేషన్ ల పర్వం ప్రారంభమైంది. పార్ల మెంట్



ఎన్నికల కోసం గురు వా రం నుంచి ప్రారంభమైన తొలి రోజు రెండు నామినేషన్ లు దాఖలు అయ్యాయి. ఆదిలా బాద్ జిల్లాలో గత కొన్ని రోజు లుగా మండుతున్న ఎండల దృష్ట్యా అంతగా ఆర్భాటం చే యకుండా అభ్యర్థులు నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యా లయానికి సాదాసీదాగా చేరు కొని తమ నామినేషన్లను దాఖ లు చేశారు.
ఇచ్చోడ మండలం లోని గేర్జం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రాథోడ్ సుభాష్ తన నామినేషన్ ను స్వతంత్ర అభ్యర్థిగా దాఖలు చేశారు. అ నంతరం ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గంగాదేవి గ్రామానికి చెందిన మాలోతు శ్యామ్ లాల్ నాయక్ ఆధార్ పార్టీ తరఫున తన నామినేషన్ దాఖలు చేశారు. తొలి రోజు ఆదిలాబా ద్ లో రెండు నామినేషన్ లు దాఖలు అయ్యాయి. నామినే షన్ ల పర్వం ప్రారంభం కావ డంతో జిల్లా కలెక్టరేట్, ఎన్నిక ల అధికారి కార్యాలయం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పా టు చేశారు. ఉదయం 10 గంట ల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు కూడా ఆ ప్రాం తంలో పోలీసులు ఎవరిని అనుమ తించడంలేదు.



జిల్లా కలెక్టరేట్, ఎన్నికల అధికారి కార్యాలయం కు ఒక వంద యాభై మీటర్ల దూరంలో మీ డియా పాయింట్ ఏర్పాటు చేశారు. గతంలో మాదిరిగా ఈ మీడియా పాయింట్ ఏర్పాటు చేయకుండా చాలా దూరంగా ఏర్పాటు చేయడం వల్ల పలు వురు పాత్రికేయులు నిరసన వ్యక్తం చేశారు. జిల్లా పోలీస్ అధికారులకు కూడా సమాచా రం అందించారు. ప్రతి ఎన్నికల లో కలెక్టరేట్ లో అందరికి అం దు బాటులో ఓ మూలాన మీ డియా పాయింట్ ఏర్పాటు చేసే వారు. ప్రస్తుతం కలెక్టర్ రేట్ కు దాదాపు 150 మీటర్ల దూరంలో రోడ్డు పై ఏర్పాటు చేయడం వ ల్ల స్థానిక విలేకరులు తీవ్ర అ సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లా సమాచారం అధి కారి దృష్టికి కూడా తీసుకువెళ్లారు. కలెక్ట రేట్ లోనే విలేకరులకు అందు బాటులో ఉండే విధంగా మీడి యా పాయింట్ ఏర్పాటు చే యాలని విలేకరులు కోరారు. పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్ర యత్నిస్తామని పోలీసు అధి కా రులు చెప్పారు.

## బెల్ట్ షాపులను రద్దు చేయాలి

### ప్రగతిశీల మహిళా సంఘం (పి వొడబ్లు) జిల్లా ప్రధాన కార్యద ర్శి మడావి రేణుక

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 18, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా వెలసి న బెల్ట్ షాపులను యుద్ధ ప్రాతి పదికన మూసివేయాలని పి వొ డబ్లు ప్రధాన కార్యదర్శి మడా వి రేణుక డిమాండ్ చేశారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కొమురం భీమ్ భ వన్ లో పివొడబ్లు జిల్లా కమిటీ సమావేశం వనిత అధ్యక్షతన జరిగింది. ఈ



సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పివొ డబ్లు జిల్లా ప్రధాన కార్యదర్శ మడావి రేణుక మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే బెల్ట్ షా పులను మూసివేస్తామని ప్రజ లకు హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలి చారు కానీ ఈరోజు వరకు బెల్ట్ షాపులను రద్దు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా నే ఈ ప్రభుత్వంలోనూ బెల్ట్ షా పులు కొనసాగుతున్నాయని అన్నారు. మంచినీళ్లు దొరకటం లేదు గాని ప్రతి గ్రామంలో సా రా, బెల్ట్ షాపుల్లో మద్యం ఏరు లై పారుతుందని అన్నారు. ఈ మద్యం షాపుల వల్ల సంసారా లు ఆగమై కుటుంబాలు అప్పు ల పాలై సామాన్యులు బతికే పరిస్థితి లేకుండా పోతుందని అన్నారు.
మద్యం షాపుల వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయా న్ని మాత్రమే చూస్తున్నారు కాని ప్రజల జీవన స్థితిగతులను, వా రి ఆరోగ్య విషయాలను ప్రభు త్వం ఏమాత్రం పట్టించుకోకుం డా నిర్లక్ష్యం చేస్తుందని అన్నా రు. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే తెలంగాణ మొత్తం తాగుబోతు ల తెలంగాణగా మారి జీవి తాలు ఆగమయ్యే పరిస్థితులు ఉత్పన్నమవుతాయని అన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లోఇచ్చిన హామీ మేరకు తక్షణమే యుద్ధ ప్రాతిపదికన జిల్లాలో సారాను నిషేధించి, బెల్ట్ షాపులను మూసివేయా లని డిమాండ్ చేశారు. లేనియె డల జిల్లా వ్యాప్తంగా ప్రగతిశీల మహిళా సంఘం (పివొడబ్లు) తరఫున బెల్ట్ షాపులను ఎత్తేసే వరకు ఉద్యమాలను ఉ ధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. ఈ కార్యక్రమం లో వనిత, రుక్మబయి, అంజు, లక్షి బాయి, జంగు భాయి యశోద, జమున, తదితరులు పాల్గొ న్నారు.

## ఖబర్దార్ మతోన్మాద గుండాల్లారా..

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నామత్కర్ నవీన్.

నిర్మల్ ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి )
హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలో మొన్న బుధవారం రోజున అర్ధరాత్రి ఎస్ఎఫ్ఐ నాయకుల పైన జరిగిన ఏబీవీపీ మతోన్మాద గుండాలు చేసిన దాడిని ఖండిస్తూ గురువారం రోజు ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపడం జరిగింది అని జిల్లా అధ్యక్షుడు నామత్కర్ నవీన్ అన్నారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నామత్కర్ నవీన్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ కూటమి విద్యార్థి సంఘం ఎన్నికల్లో విజయం సాధించింది అని అన్నారు. అది తట్టుకోలేక ఏబీవీపీ మతోన్మాద గుండాలు ప్రతిరోజు ఏదో ఒక దాడికి ఎస్ఎఫ్ఐ నాయకుల పైన పాల్పడుతున్నారన్నారు. ఎదురుగా నిలబడే దమ్ము లేక అక్రమంగా విద్యార్థి సంఘం నాయకుల పైన దాడులు చేస్తూ యూనివర్సిటీలో ఒక గుండ రాజకీయాలను చేస్తున్నారన్నారు . ఈ దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థుల విద్యార్థి నాయకుల పైన దాడి చేయడం సిగ్గుచేటు అని అన్నారు . విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దమ్ములేని మతోన్మాద సంఘం విద్యార్థుల పైన దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు మీకు దమ్ముంటే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు . మీ బలం ఏంటిదో మొన్న జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో తెలిసిందన్నారు ఈ దాడికి పాల్పడిన వారి పైన



రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ అధికారులు చట్టబరమైన చర్యలు తీసుకోవాలన్నారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా అన్ని యూనివర్సిటి లల్లో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సాయి, సత్యం, రాజు , తదితరులు పాల్గొన్నారు.

## స్వీప్ అవగాహన కార్యక్రమం

నేరడిగొండ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక పౌరుడు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిరక్షరాస్యులైన ఓటర్లకు అవగాహన కల్పించడానికి స్వీప్ ( సిస్టమెటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్)అనే అవగాహన కార్యక్రమాన్ని మండల ఎలక్షన్ అధికారి ఆధ్వర్యంలో ప్రతి గ్రామ గ్రామన జీపుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని డిప్యూటీ తహసీల్దార్ భూష మహేష్ , పేర్కొన్నారు.ఈ కార్యక్రమం వల్ల ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ప్రాథమిక పరిజ్ఞానాన్ని ఓటర్లకు ఉపయోగపడుతుందని,అనంతరం ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతిజ్ఞ చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగరావు , రవీందర్, సీనియర్ అసిస్టెంట్ మీరాబాయి, పెద్దలు,పోశెట్టి,అంగన్వాడీ టీచర్ భూమవ్వ,సంధ్య,తదితరులు పాల్గొన్నారు.




## పోస్టు కార్డులతో రైతుల వినూత్న నిరసన

– హామీల అమలు కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి లేఖలు

ప్రజాజ్యోతి ఏప్రిల్ 18(చెన్నూరు)
చెన్నూరు నియోజకవర్గ రైతులు వినూత్న పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ కొత్త ఉ ద్యమానికి శ్రీకారం చుట్టారు. గత ఎన్నికల్లో రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి మీ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టామని, తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను మరచి తమను మోసం చేసారని, హామీలు అమలు చేస్తే తమ బతుకులు బాగు పడతాయని ఆశ పడిన తమకు నేడు ఆవేదనే



మిగిలిందని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరి ధాన్యానికి ఇస్తానన్న 5వందల బోనస్, రైతు భరోసా 10వేల రూపాయలకు బదులు 15వేల రూపాయలు ఇవ్వాలని, రైతు కూలీలకు ఇస్తానన్న 12వేల రూపాయలు చెల్లించాలని, రైతులకు 2లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, వీటితోపాటు రైతు బీమా, వర్షాలు రాక ఎండిపోయిన పంటలకు నష్టపరిహారంగా ఎకరానికి 25వేల రూపాయల చొప్పున చెల్లించాలని మండలంలోని కిష్టంపేట గ్రామ రైతులు స్వచ్ఛందంగా ముఖ్యమంత్రికి లేఖలు రాసారు. ఇట్టి హామీలను ప్రభుత్వం వెంటనే అమలులోకి తీసుకురావాలని, లేని పక్షంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటుతో ముఖ్యమంత్రికి బుద్ధి చెప్పాల్సి వస్తుందని రైతులు హెచ్చరించారు. హామీలు అమలులోకి వస్తే తెలంగాణా రైతుల బతుకులు కొంతైనా బాగుపడతాయని, తమ ఆవేదనను సీఎం రేవంత్ రెడ్డి అర్ధం చేసుకొని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రైతులు విన్నవించారు.

## పాత్రికేయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌన్సిలర్ భర్త పై చర్యలు తీసుకోవాలి

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 18, (ప్రజాజ్యోతి):
రామకృష్ణాపూర్ పట్టణంలోని 22వ వార్డు కౌన్సిలర్ ఎర్రబెల్లి ప్రేమలత భర్త రాజేష్ భగత్ సింగ్ నగర్ లోని సింగరేణి క్వార్టర్ల మధ్య ఉన్న సింగరేణి స్థలంలో



పురపాలక చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, ఇతర అధికార పార్టీ నాయకులతో కలిసి భూమిపూజ నిర్వహించాడు. ఒక దినపత్రికకు సంబంధించిన పాత్రికేయుడు సింగరేణి స్థలంపై బుధవారం వార్త రాసి ప్రచురితమైన వార్తను వివిధ గ్రూపులకు పంపించగా స్పందించిన మందమరి ఏరియా సింగరేణి అధికారులు బుధవారం అట్టి స్థలాన్ని పరిశీలించి సింగరేణి స్థలం కబ్జాకు గురైందని నిర్ధారించారు. సింగరేణి భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.సింగరేణి అధికారులు స్పందించిన వార్తను రాసి గురువారం వివిధ వాట్సప్ గ్రూపులో పంపించగా ఎర్రబెల్లి రాజేష్ వాట్సప్ వేదికగా అసభ్య పదజాలంతో పోస్ట్ చేశాడని గురువారం స్థానిక పాత్రికేయులు పట్టణ ఎస్ఐ రాజశేఖర్ ను కలిసి కౌన్సిలర్ ఎర్రబెల్లి ప్రేమలత భర్త రాజేష్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

## అమ్మ ఆదర్శ అభివృద్ధి పనుల పర్యవేక్షణ

నేరడిగొండ ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి ):
అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం మండల అభివృద్ధి అధికారి రాజ్ వీర్, మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను



క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి జరుగుతున్న పనులను నాణ్యతతో కూడినవిగా ఉండాలని, పాఠశాలలకు అవసరమైన పనుల రిపోర్టులను తయారు చేయాలని సంబంధిత పాఠశాల కమిటీ సభ్యులకు సూచించడం జరిగిందని జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ, పేర్కొన్నారు, నేరడిగొండ, జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న పనుల తీరును పరిశీలించిన , అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు,అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు, ఆయనతోపాటు డిప్యూటీ ఇంజనీర్ ఆర్ అండ్ బి రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ అరుంధతి,పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యయ పరిశీలకులు గా జూదావార్ వివేకానంద

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 18, (ప్రజా జ్యోతి)
ఎస్టీ రిజర్వుడు అయిన ఆది లాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికల వ్యయ





పరిశీలకు లు జాదావార్ వివేకానంద గు రువారం అదిలాబాద్ చేరు కు న్నారు. ఈ సందర్భంగా స్థానిక పెన్ గంగా గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాజ ర్షిషా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఐ టీడీఏ ప్రాజెక్టు అధికారిఖుష్బూ గుప్త లు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అం దిం చి స్వాగతం పలికారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో 25.74 లీటర్ల అక్రమ మద్యం పట్టివేత

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని గుడిగండ్ల,బొందల కుంట రెండు గ్రామాలకు చెందిన కటికే ఫయాజ్,కుమ్మరి లక్ష్మణ్ ఇద్దరు వ్యక్తులు మక్తల్ నుండి



అక్రమంగా మద్యం తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారంతో మక్తల్ మండల శివారులో టాస్క్ ఫోర్స్ పోలీసులు నిర్వహించిన దాడులలో గుడిగండ్ల గ్రామానికి చెందిన కటికే ఫయాజ్ వ్యక్తితో 14,820 రూపాయల విలువ గల 15.97 లిక్కర్, మరియు బొందల కుంట గ్రామానికి చెందిన వ్యక్తితో 5,790 రూపాయల విలువగల 9.77 లీటర్ల మద్యం పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా మద్యం తరలిస్తున్న కటికే ఫయాజ్, కుమ్మరి లక్ష్మణ్ లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు అక్రమంగా మద్యం,నగదు, ఇతర విలువైన వస్తువులు రవాణా చేయరాదని ఒకవేళ అలా చేస్తే వాటిని సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## నేడు నామినేషన్ దాఖలు చేయనున్న వంశీ

### – ముఖ్య అతిథిగా పాల్గొననున్న రేవంత్ రెడ్డి

మహబూబ్ నగర్ ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చల్లా వంశీ చంద్ రెడ్డి శుక్ర వారం నామినేషన్ దాఖలు చేయనున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని దగ్గరుండి వంశీ చంద్ రెడ్డి నామినేషన్ పత్రాలను సమర్పిస్తారు. గురు వారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా బిజెపి పార్టీ అభ్యర్థిగా డీకే అరుణ నామినేషన్ దాతలు చేశారు.



## తప్పుడు నివేదికలిస్తే కఠిన చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్18: నారాయణపేట జిల్లాలో అధికారులు తప్పుడు నివేదికలు,లెక్కలు చూపితే శాఖ పరమైన చర్యలు తప్పవని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ నారాయణపేట మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు.మండలంలోని అభంగాపూర్, బండగొండ, లక్ష్మీపూర్, ఎక్లాస్ పూర్, శాసన్ పల్లి, చిన్న జట్రం, కొల్లంపల్లి పంచాయతీ కార్యదర్శులు గురువారం ఆన్ లైన్ లో నమోదు చేసిన( డి ఎస్ ఆర్) డైలీ శానిటేషన్ రిపోర్ట్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం






ఐదున్నర నుంచి ఏడున్నర వరకు తమ తమ గ్రామ పంచాయతీలకు వెళ్లి శానిటేషన్ ను పరిశీలించినట్లు కార్యదర్శులు రిపోర్ట్ ఇస్తే నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరని, మీ మీ పంచాయతీలకు వెళ్లకుండా డి ఎస్ ఆర్ ఎలా ఎంట్రీ చేశారని ఆయా పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ నిలదీశారు.

ఆ గ్రామాల్లోనే కాకుండా మండలంలోని మిగతా గ్రామాల్లోనూ కార్యదర్శులు క్షేత్రస్థాయికి వెళ్లకుండానే రిపోర్ట్ ఇవ్వడం పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. మేం ఏం చేసినా ఎవరు చూడటం లేదని అనుకుంటే పొరపాటే నని ఆయన చెప్పారు.గురువారం ఇచ్చిన డి .ఎస్. ఆర్ టైమ్ ప్రకారమే శుక్రవారం( నేడు) ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయికి వెళ్లి ఏ ఏ పనులు పరిశీలించారనేది ఫోటోలు తీసి తనకు పంపించాలని, అలా పంపించని కార్యదర్శుల ఇంక్రిమెంట్ కట్ చేయాలని కలెక్టర్ డిఎల్ పి ఓ ను ఆదేశించారు.ఒక్క డి ఎస్ ఆర్ కాకుండా కార్యదర్శులు ఇష్టానుసారంగా పంచాయతీ నిధులు డ్రా చేసుకుంటున్నారని, ఆయా నిధుల వినియోగానికి సంబంధించిన ఆడిట్ ను స్వయంగా తానే పరిశీలిస్తానని కలెక్టర్ డిఎల్ పీఓ కు చెప్పారు. ఒక గ్రామంలో బోరు మోటారు చెడిపోతే దాని మరమ్మతుకు 30 వేల ఖర్చు ను లెక్క చూపారని, ఆ చేసిన ఖర్చు తో కొత్త మోటారు ను కొనుగోలు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.వాస్తవానికి పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో అందుబాటులో ఉండడం లేదని ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని, ఉదయం ఆలస్యంగా వచ్చి, మధ్యాహ్నం రెండు తర్వాత తమ తమ ఇళ్లకు వెళ్లిపోతున్నారని, ఈ విషయం ఎవరికీ తెలియదనే భ్రమలో కార్యదర్శులు ఉన్నారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇక పై తప్పుడు లెక్కలతో నిధులు డ్రా చేసినా,తప్పుడు డిఎస్ఆర్ నమోదు చేసినా కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, డి ఆర్ డి ఓ రాజేశ్వరి, డిఎల్ పీఓ సుధాకర్ రెడ్డి, ఎంపీ ఓ, మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# శ్రీగురులోకమసందు ప్రభు(భావోజి)జాతర ఉత్సవాలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలి:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### సిబ్బంది ఈ నెల 21 న ఇక్కడ విధుల్లో చేరాలి:జిల్లా కలెక్టర్





నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్18: నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని తిమ్మారెడ్డి పల్లె లో వెలసిన శ్రీ గురు లోకమసందు ప్రభు ( బావోజి) జాతర ఉత్సవాలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. ఈ నెల ఏప్రిల్ 22 నుంచి 25 వరకు జరిగే బావోజి జాతర సందర్భంగా గురువారం ఆలయ అవరణలో సంబంధిత శాఖల అధికారులతో జాతర ఉత్సవాల ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జాతరకు వచ్చే భక్తులకు తాగు నీటి వసతి కల్పించాలని, అలాగే మరుగుదొడ్ల నిర్మాణం ఇంతవరకు వచ్చిందని, ఎన్ని మరుగుదొడ్లను నిర్మిస్తున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాతర ప్రాంగణంలో పాత మరుగుదొడ్లు 40 ఉన్నాయని, మళ్ళీ కొత్తగా మరో 40 మరుగుదొడ్లను నిర్మిస్తున్నట్లు సంబంధిత అధికారి తెలిపారు. అయితే పాత, కొత్త మరుగుదొడ్లు అన్నింటికి నీటి సౌకర్యం కల్పించాలని మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ 22 న జాతర ప్రారంభం కానుందని, 21 న జాతర విధులలో పాల్గొనే అన్ని శాఖల అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాతర విధుల్లో పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది ఈ నెల 21 న ఇక్కడ విధుల్లో చేరాలని కలెక్టర్ తెలిపారు. జాతరలో విధులు నిర్వహించే అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ఐడెంటి కార్డులు ఇవ్వాలని డిఎల్ పి ఓను ఆయన ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్మాణంతోపాటు డ్రెస్ చెంజి%శీ%గ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. జాతరలో ఎవరైనా తప్పి పోతే అనౌన్స్ చేయడానికి ప్రత్యేకంగా ఒక కేంద్రాన్ని, అవసరమైన మైక్ సెట్ ను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జాతరలో పారిశుద్ధ్య పనులు నిర్వహించేందుకు ఎంతమంది కార్మికులు ఉన్నారని అధికారులను అడగగా, మొత్తం 220 మంది పారిశుద్ధ కార్మికులు ఆలయంలో, జాతర ప్రాంగణంలో పారిశుద్ధ్య సేవలు అందిస్తారని సంబంధించిన అధికారి కలెక్టర్ కు తెలిపారు. అయితే జాతరలో సేకరించిన చెత్తాచెదారం తరలించాలంటే ట్రాక్టర్ వెళ్లేందుకు జాతర ప్రాంగణంలో రహదారి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఆలయం అవరణ నుంచి జరిగే రథోత్సవంలో ఎలాంటి అపశృతి జరగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు.రథం వెళ్లేదారిలో విద్యుత్ తీగలు లేకుండా చూసుకోవాలన్నారు. ఆలయంతో పాటు జాతర ప్రాంగణమంతా విద్యుత్ అలంకరణలను చేయాలన్నారు. ఆలయం చుట్టూ జాతర ప్రాంగణంలో నిత్యం బ్లీచింగ్ పౌడర్ చల్లి, దుర్గంధం లేనట్లు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇక భారీ కేడ్స్ ఏర్పాటు విషయంలో పోలీసుల సమన్వయం చేసుకోవాలన్నారు. జాతర సందర్భంగా ఆలయ సమీపంలో ఎన్ని దుకాణాలు ( షెడ్లు) వెలసే అవకాశం ఉందని కలెక్టర్ ప్రశ్నించగా, స్పందించిన ఆలయ చైర్మన్ గోపాల్ మాట్లాడుతూ సుమారు వెయ్యి దాకా ఉండవచ్చని చెప్పారు. ఆయా దుకాణాలకు వసూలు చేసే తైబజార్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జాతరలో తగిన ఏర్పాట్ల కోసం ఆలయం తరఫున తాము కొన్ని నిధులు ఖర్చు చేస్తామని ఆలయ చైర్మన్ కలెక్టర్ తో చెప్పారు. జాతరకు ఎవరైనా ప్రముఖులు హాజరైతే ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక వేదికను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ తెలిపారు. జాతర ఏర్పాట్ల పై అన్ని శాఖల అధికారులతో స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో సమన్వయం చేసుకొని పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతరలో భక్తులకు పంపిణీ చేసేందుకు అవసరమైనన్ని ఓ ఆర్ ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు.అనంతరం కలెక్టర్ అధికార్లతో కలిసి జాతర ప్రాంగణాన్ని పరిశీలించారు. అక్కడ కొనసాగుతున్న ఇంకా మరుగుదొడ్ల నిర్మాణం కొనసాగుతుండటాన్ని చూసిన కలెక్టర్ సంబంధిత అధికారిపై అసహనం వ్యక్తం చేశారు. నిర్మాణాల త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖ అధికారుల సమన్వయంతో అన్ని వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. బావోజీ జాతరలో శాంతిభద్రతలు పరంగా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.శాఖల వారీగా ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కాడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ ఈ ప్రభాకర్ , మిషన్ భగీరథ డి ఈ లు రంగారావు, ప్రశాంత్ కుమార్, డి ఎల్ పి ఓ సుధాకర్ రెడ్డి, పి ఆర్ ఈ ఈ హిర్యా నాయక్, ఎక్సైజ్, దేవాదాయ శాఖ, పోలీసు, రెవెన్యూ, అగ్ని మాపక, ఇరిగేషన్, ఆర్టీసి, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యూఎస్ తదితర శాఖల జిల్లా స్థాయి అధికారులతో పాటు కొత్త పల్లి తహసిల్దార్, మద్దూరు ఎంపీడీవో, ఎస్. ఐ, మద్దూర్ కోస్గి, కొత్తపల్లి మండలాల విద్యుత్ శాఖ ఏఈలు, ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బావోజీ జాతర బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పీ ఎన్ లింగయ్య

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్18: గురువారం ఉదయం మద్దూరు,కొత్త పల్లి మండలంలోని తిమ్మారెడ్డిపల్లి బావోజీ జాతర ఈ నెల 22 వ తేదీ నుండి 25





వరకు నిర్వహించడం జరుగుతుంది అని గిరిజనుల ఆధ్యాత్మిక గురువు శ్రీ లోక మాసందు దేవాలయానికి డీఎస్పీ ఎన్ లింగయ్య వెళ్లి కాళికామాత ను దర్శించుకుని అనంతరం మద్దూర్ ఎస్సై రామ్ లాల్ తో కలిసి దేవాలయం పరిసరాలను పరిశీలించి రథోత్సవం జరిగే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుంది అని డిఎస్పీ గారు తెలిపారు. జాతరకు వచ్చే ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ పాయింట్స్,వాహనాల కొరకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జాతరకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారుల సమన్వయంతో కలిసి పని చేయడం జరుగుతుందని చెప్పారు. తెల్లవారుజామున రథోత్సవం జరిగే సమయంలో భక్తులకు ఇబ్బంది లేకుండా బారికేట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, రథం చుట్టూ రోప్ పార్టీలతో పోలీసు బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని డీఎస్పీ గారు అన్నారు. జాతరలో పోలీస్ పికెట్స్, ఫుట్ పెట్రోలింగ్, దొంగతనాలు, దోపిడీలు జరగకుండా మఫ్టీలో పోలీసులు ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని డిఎస్పీ గారు తెలిపారు. జాతరలో ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని డిఎస్పీ తెలిపారు.

## కాంగ్రెస్ లో చేరిన సింగిల్ విండో డైరెక్టర్ విజయ్ గౌడ్

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి): క్రిష్ణా మండలంలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది ఉమ్మడి మాగనూరు మండలాల సింగిల్ విండో డైరెక్టర్ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడెబల్లూర్ విజయ్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ





కార్యాలయంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి గుడెబల్లూర్ విజయ్ గౌడ్ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి విజయ్ గౌడ్ తో పాటు చెగుంట ఎంపిటిసి లింగప్ప మరి కొంతమంది క్రిష్ణా మండల ముఖ్య నాయకులు కూడా కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ క్రిష్ణా మాగనూర్ మండలాల అభివృద్ధి కొరకు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరుతున్నానని గత ప్రభుత్వ పాలనలో కృష్ణ మాగనూరు మండలంలో ఏ ఒక్క గ్రామంలో కూడా ఇలాంటి అభివృద్ధి చెందలేదని ముఖ్యంగా చెప్పాలంటే గ్రామాలకు వెళ్లే రహదారులు సరిగ్గా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గత ప్రభుత్వం నామమాత్రంగా ఏదో ఒక గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు చేసి వదిలేసారని ఆయన అన్నారు. కాంగ్రెస్ తోనే తమ మండలాలతో పాటు గ్రామాలు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితుడినై పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట విజప్పగౌడ్,ముడుమాల్ వెంకటేష్, తదితరలు పాల్గొన్నారు.

## మీ ఆడపడుచును ఆదరించి గెలిపించండి

మహబూబ్ నగర్ ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఇవి రాష్ట్రం కోసం జరిగే ఎన్నికలు కావు దేశం కోసం జరిగే ఎన్నికలు. ఈ దేశానికి ప్రధాని ని నిర్ణయించే ఎన్నికలు





నరేంద్ర మోడీ ఆశీస్సులతో బిజెపి అభ్యర్థిగా పార్లమెంటు బరిలో పోటీ చేసేందుకుగాను తాను నామినేషన్ దాఖలు చేశానని మీ ఆడబిడ్డగా ఆదరించి గెలిపించాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు బిజెపి అభ్యర్థి డీకే అరుణ అన్నారు. గురు వారం కాటన్ మిల్లు వద్ద వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బైక్ ర్యాలీ ద్వారా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకొని తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆరెస్ పాలనతో పాలమూరు ప్రజలు ఇప్పటికే విసిగిపోయారన్నారు. గతంలో ఇక్కడి నుంచి గెలిచినోళ్లు అంతా ఈ ప్రాంతానికి చేసింది ఏమి లేదని, అన్నివర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్నది మోది మాత్రమేనన్నారు. పాలమూరు యూనివర్సిటీకి 100 కోట్లు ఇచ్చింది మోదీ, ఇక్కడ హైవే లు నిర్మించింది మోదీ, కృష్ణ వికారాబాదే రైల్వే లైన్స్ వచ్చిందంటే అదికూడా మోదీ చలువేనన్నారు. అరుగ్యారంటీలు అమలు చేయనోళ్ళుకూడా ఇక్కడొచ్చి కోతలు కొస్తున్నారన్నారు. అయినా నా ఎదుగుదల చూసి.. ఓర్వలేక పోతున్నారు. కాంగ్రెస్ వాళ్లకు ఓటమి భయం పట్టుకుంది.. నన్ను ఓడగొడతారంట.. కుట్రలు చేస్తున్నారంట అంటున్నారు. కుట్రలు పన్నుతున్నది నేను కాదు మీరు అరుణమ్మకు ప్రజాధారణ ఉండొద్దు, గెలవొద్దు అని మీరు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మీరు మాట్లాడే నీచపు మాటలు, వ్యక్తి గత దూషణలు ప్రజలు గమనిస్తున్నారని, కాంగ్రెస్ మోసాలు, ఇలాంటి పిచ్చి కుతలకు ప్రజలే ఎన్నికల్లో తగిన విధంగా సమాధానం చెప్తారన్నారు. అయినా పాలమూరు ప్రజలకోసం.. వారిచ్చే ఆశీర్వాదలతో నేను ముందుకుసాగుతూనే ఉంటానన్నారు. ఈసారి ప్రజలు నన్ను నమ్మి గెలిపిస్తే పాలమూరు ప్రజల ఋణం తీరుచుకుంటాను, ప్రజా సేవలో నావంతు కృషి చేస్తాను ఇది అరుణమ్మ హామీ మోదీ గ్యారంటీ అని పేర్కొన్నారు.

## మద్దూర్ లో టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడుల్లో 5.4 లీటర్ల లిక్కర్ పట్టివేత

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్18: పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో %ూ%.వెంకటప్ప, జాదవ్ రావుపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా మద్యం బైక్ పై తీసుకెళుంటే టాస్క్ ఫోర్స్ పోలీసులు మద్దూరు శివారులో దాడులు నిర్వహించి 5.4 లీటర్ల లిక్కర్ వాటి విలువ 5940/- రూ. పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా మద్దూర్ ఎస్ఐ రాంలాల్ మాట్లాడుతూ... లోక్సభ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా మద్యం తరలిస్తున్న ఏ. వెంకటప్ప పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు అక్రమంగా మద్యం, నగదు, ఇతర విలువైన వస్తువులు రవాణా చేయరాదని తెలిపారు. లేనియెడల వాటిని సీజ్ చేయడం జరుగుతుందని చెప్పారు.



## ఘనంగా గ్రాడ్యుయేషన్‌డే వేడుకలు



**దేవరుప్పుల ఏప్రిల్ 18, (ప్రజాజ్యోతి):** మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలకు సర్టిఫికేషన్ అందించి ప్రైమరీ స్కూలుకు పంపించడం జరిగింది. కార్యక్రమంలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొని ఆట, పాట, కథలు చెప్తూ.. సందడి చేసారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి, సెక్రటరీ నసీరుద్దీన్, భారతి, ఇందిరా, సిద్ధమ్మ, శివమ్మ, బాలింతలు, తల్లులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు వృద్ధుడు మృతి



**రఘునాథపల్లి, ఏప్రిల్ 18( ప్రజాజ్యోతి)** రఘునాథపల్లి మండలం జాఫర్ గూడెం గ్రామం లో రైతు ఎదునూరు మల్లయ్య.70. వడదెబ్బ తాకి చని పోయినాడు.దివి 17 న వ్యవసాయ బావి వద్దకు వెళ్ళగా వడదెబ్బకు లోనై అస్వస్థతకు గురయ్యారు,వెంటనే జనగామ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా ప్రాథమిక వైద్యం అందించి చున్న సమ యం లోనే మృతి చెంది నాడు.మృతునికి ఇద్దరు కొడుకులు,ఒక బిడ్డ. మృతి వార్త విని .ఎంపీపీ.మేకల . వరలక్ష్మి నరేందర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు.ఉడుత రవి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వారాల రమే ష్, ఎంపిటీసీ నాగేష్, హుస్సేన,అక్కన పల్లి.వెంకన్న,గట్టేశం.ఎడ్ల మల్లేష్ శ్రద్ధాంజలి ఘటించారు.

## తాగునీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పర్యవేక్షణ

* జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్



**రఘునాథపల్లి, ఏప్రిల్ 18( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలం లోని గోవర్ధనగిరి, ఖిలాషాపూర్, కుసుమబాయి తండా గ్రామ పంచాయతీల పరిధిలో గల తాగునీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను అదనపు కలెక్టర్ (స్థానిక సంసలు) పింకేశ్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా వేసవి కాలం దృష్ట్యా తాగునీరు అందించే వనరులను ఆయన పరిశీలించి, సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలకు తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ఇప్పటికే రూపొందించిన తాగునీరు యాక్షన్ ప్లాన్ ప్రకారం చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల ల కమిటీల ద్వారా గుర్తించిన పనులను తనిఖీ చేసి, బడ్జెట్ అంచనా వ్యయానికి సంబంధించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పక్కా ప్రణాళికతో మరమ్మతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్, గేట్, తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. ఎస్డీఎఫ్ కింద మంజూరైన మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను పర్యవేక్షించి, త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఈ తనిఖీలో డీఈఓ రాము, రఘునాథపల్లి ఎంపిడిఓ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ లక్ష్మీపతి, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కడవెండి గ్రామ బిఆర్ఎస్ నేతలు



**దేవురుప్పుల ఏప్రిల్ 18, (ప్రజాజ్యోతి):** మండలం కడవెండి గ్రామానికి చెందిన సుమారు 20 మంది బిఆర్ఎస్ నేతలు ఆ పార్టీకి రాజీనామా చేసి పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అందరికీ సముచిత స్థానం ఉంటుంది అన్నారు. పార్టీలో చేరిన వారు శీతాల కొమురయ్య, మందడి కొండల్ రెడ్డి, సుడిగాల రాములు, సుడిగాల అశోక్, సుడిగాల ఐలయ్య, తోటకూర రమేష్, గోరుకంటి నరసయ్య, పడమటింటి బిక్షపతి, బాషిపాక పరశురాములు, నక్క సాలయ్య, తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, బోనగిరి యాకస్వామి, కడవెండి గ్రామ పార్టీ అధ్యక్షుడు చెన్నూరి రాంబాబు, మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, ఉపాధ్యక్షుడు పసునూరి సుధాకర్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పోతిరెడ్డి లీనారెడ్డి, పులిగిల్ల వెంకన్న, పిఏసిఎస్ డైరెక్టర్ బాష్పాక బిక్షపతి, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ మాసంపల్లి సాత్విక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాడబోయిన శ్రీనివాసు, మాసంపల్లి భాస్కర్, మార్నాని శీను, చెన్నూరు సత్యనారాయణ, మైనాల రమేష్, మైనాల భాస్కర్, దరగాని శ్రీనివాస్, బూడిది వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది తెలుగు త్రైతశకం క్యాలెండర్ ఆవిష్కరణ

**జనగామ,ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):-** ప్రబోధ సేవాసమితి జనగామ, చేర్యాల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చేతుల మీదుగా త్రైత శకం 46 తెలుగు క్యాలెండర్, ఖురాన్ హదీస్లలో ఏది ముఖ్యము గ్రంథం ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ ఈ తెలుగు క్యాలెండర్ ను ఆమూలాగ్రము పరిశీలించి , వివరాలను అడిగి తెలుసుకుని చాలా బాగుందని సంతోషంగా తీసుకున్నారు.వార, నక్షత్ర , కరణ, తిథి,లగ్న ములతో పంచాంగాన్ని వివరంగా పొందుపరచటం జరిగింది అన్నారు.

# సాగునీరు అందక ఎండిపోయిన పంట పొలాలు

# కంటతడి పెడుతున్న రైతులు



ఎడ్లకు ఆహారంగా మారిన వరి పంట

**శాయంపేట ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సారెస్పీ కాల్వ ద్వారా పంట పొలాలకు మార్చి నెల చివరి వరకు సాగునీరు అందిస్తామని తెలిపారు. దీంతో రైతులు వరి పంట మొక్కజొన్న ఆరు తాడి పంటలు వేశారు. తీరా ఇప్పుడు చూస్తే ఎస్సారెస్పీ కాలువ ద్వారా ఇప్పటి వరకు మండలంలోని గ్రామాలకు నీరు అందక చేతికి అందచిన పంట ఎండిపోవడంతో రైతులు కంటతడి పెట్టుకుంటున్నారు. గ్రామాల్లో ఉన్న పొలాలు ఎండిపోయాయి, పంట భూములు నెర్రలు భారీ రైతులకు దర్శనమిస్తున్నాయి, ఎండిపోయిన పొలాలను చూసి చేసేది ఏమీ లేక పశువులకు ఆహారంగా వరి పంటను మేపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీరు అందించకపోవడమే పొలాలు ఎండిపోవడానికి కారణమని రైతులు వాపోతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు అందిస్తామని చెప్పి రైతులను మోసం చేసిందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైన సమయంలో ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్లు వదిలితే గ్రామాల్లో ఉన్న చెరువులు కుంటలు నింపుకొని వారానికి ఒకసారి పంటలకు నీరు అందించుకుని పంటలు పండించుకునే వాళ్ళం, ఎస్సారెస్పీ కాల్వ ద్వారా నీరు అందించకపోవడంతో చెరువులు కుంటలు ఎండిపోయి పశువులు తాగడానికి కూడా నీరు లేకుండా ఎండిపోయాయి, మార్చి నెల చివరి వరకు నీళ్లు అందిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం నీళ్ళు ఇవ్వకపోవడంతో చేతికి అందొచ్చిన వరి,మొక్కజొన్న ఎండిపోయి పంటకు పెట్టుబడి పెట్టిన ఖర్చులు కూడా రావని రైతులు అప్పుల పాల అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు అన్ని ప్రాంతాల్లో వరి పొట్ట దశలో ఉంది కానీ నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారులతో సమగ్ర సర్వే చేపట్టి పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు వేడుకుంటున్నారు. ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్లు అందించి పశువులకు తాగడానికి చెరువులు కుంటలు నింపాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# సిఎం సభను విజయవంతం చేద్దాం



* కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్
* రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ & మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జి దనసరి సూర్య

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):** మహబూబాబాద్ నియోజక వర్గ కేంద్రంలో శుక్రవారం మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నామినేషన్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో ములుగు నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు భారీగా కదిలి రావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు.గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ & స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అదేశాలతో ములుగు ముఖ్య నాయకులతో డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ & మహబూబాబాద్ పార్లమెంట్ యూత్ ఇంచార్జి దనసరి సూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్, ముఖ్యఅతిథి దనసరి సూర్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సభకు సమాయత్తం కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. వేసవి దృష్ట్యా సుదూర ప్రాంతాల నుండి భారీ జన సమీకరణ కాకుండా ములుగు జిల్లాను అనుకుని ఉన్న కొత్తగూడ, గూడూరు,మల్లంపల్లి,ములుగు మండలాల నుండి పెద్ద మొత్తంలో కదిలి రావాలని కోరారు.ఈ నెలలో ములుగు నియోజకవర్గ పరిధిలో దాదాపు 4000 మంది కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని పార్లమెంట్ ఎన్నికలకు క్లస్టర్ వైస్ కో-ఆర్డినేటర్లను నియమిస్తామని తెలిపారు. ములుగు సభ ద్వారా ములుగు నియోజకవర్గం నుంచి పార్లమెంట్ ఎన్నికలకు శంఖారావం పురిద్దామని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ రవి చందర్ ,ఓబిసి పార్లమెంట్ ఇంచార్జి వంగ రవియాదవ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్,టౌన్ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి,మండల అధ్యక్షుడు చాంద్ పాషా, ములుగు మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యమే రైతులకు శాపం

* ఎస్ఆర్ఎస్పి కెనాల్ ను పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి,ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి )** ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ నుండి నీరు పూర్తిగా అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే రైతులకు శాపంగా మారిందని ఎమ్మెల్యే మామిడాల విశ్వసినీ రెడ్డి తెలిపారు. గురువారం మండలం లోని వివిధ గ్రామాల రైతులకు సంబంధించిన ఎస్సారెస్పీ కాలువలను సందర్శించి పరిశీలించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు మాజీ మంత్రి దయాకర్ రావు చేసిన నిర్లక్ష్యము వలన రైతులకు శాపంగా మారిందని అన్నారు. కోమటిగూడెం, బోయిన గూడెం, గూడూరు, కోతుల బాద,తిరుమలగిరి, నర్సింగాపూర్ తండా గ్రామాలకు సంబంధించి ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ కు సంబంధించి 4ఎల్ 5ఎల్ పాయింట్లను సందర్శించి వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించి ఆయా గ్రామాలలోని రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు న్యాయం చేస్తామని,రైతులకు సంబంధించిన ప్రతి ఎకరాకు సాగునీ అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ కు సంబంధించిన అధికారులతో మాట్లాడి పూర్తిస్థాయి పనులకు ఎస్టిమేషన్లు తెప్పించి ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి పనులు పూర్తి చేసి రైతులను కాపాడుకుంటానని అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను రైతులు గమనిస్తున్నారని తప్పుడు ప్రచారాలు చేస్తున్న నాయకులను గ్రామాల్లో తిరగనివ్వరని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, అధ్యక్షులు గీరగాని కుమార స్వామి పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు జలగం కుమార్ మాజీ సర్పంచులు పుల్లయ్య అశోక్ శ్రీనివాస్ పాలకుర్తి పట్టణ అధ్యక్షులు నాగయ్య నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గొనె మహేందర్ రెడ్డి, వివిధ గ్రామాల కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభించిన గోమసే శ్రీనివాస్

**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ బీజేపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి తో కలిసి గురువారం రోజు పార్టీ కార్యాలయం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూదేశం కోసం, ధర్మం కోసం పుట్టిన పార్టీ బీజేపీ అని దేశం లో 2 సీట్ల నుండి 303 సీట్ల తో ఎదిగి మూడోసారి ఘన విజయం సాధించనుందని ఎలాంటి అవినీతి అక్రమలు లేని ఒకే ఒక పార్టీ బీజేపీ అని మంథని లాంటి వెనుక బడిన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే బడుగు బలహీల వర్గాలకు సముచిత స్థానం కావాలంటే బీజేపీ ని గెలిపించాలని కమలం గుర్తుకు ఓటు వెయ్యాలని మండల కేంద్రం లో ప్రచార కార్యక్రమం లో పేర్కొన్నారు. దేశ అభివృద్ధి ప్రగతి కొరకు మళ్ళీ ప్రజలు బీజేపీ పార్టీ కి అవకాశం ఇవ్వాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు,బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.



## విద్యుత్ వైర్లు అమర్చిన కేసులో నిందితుల అరెస్ట్




**వాజేడు, ప్రజాజ్యోతి:** అటవి జంతువుల కోసం విద్యుత్ వైర్లు అమర్చిన కేసులో నిందితులను పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. వెంకటాపురం సర్కిల్ సిఐ బండారి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వాజేడు మండలంలోని చింతూరు గ్రామానికి చెందిన కన్నెబోయిన సమ్మయ్య, పూజారి సురేష్ అనే వీరిద్దరూ కలిసి మార్చి నెల 27వ తేదీ రోజున మొక్కజొన్న చేనుకు పందులు వస్తున్నాయని వాటిని హతమార్చడానికి మొక్కజొన్న చేను చుట్టు విద్యుత్ తీగలను అమర్చడంతో విద్యుత్ ఘాతానికి గురై చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన కేసులో వీరిని అరెస్టు చేశారు. విద్యుత్ తీగలను పంట రక్షణ కోసం అమర్చడం నేరమని, మనుషుల ప్రాణాలకు కూడా ప్రమాదమని తెలిసి కూడా అమర్చడం వల్ల ఆరోజు రాత్రి నీళ్ల కోసం అటుగా వెళ్లిన ఇట్టం అభినయ్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై చికిత్స పొందుతూ మరణించడం జరిగిందని, అటవి జంతువుల కోసం పంట పొలాలలో విద్యుత్ వైర్లు అమర్చినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడిన, ఇతరులకు ప్రాణహాని కలిగించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు, సివిల్ కానిస్టేబుల్ లు ఉన్నారు.

## జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



**టేకుమట్ల ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి న్యూస్ భూపాలపల్లి** మంజునగర్ ఇల్లందు క్లబ్లో జరిగిన జన్మదిన వేడుకలకు మండలం లోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నేరెళ్ల రవి కూతురు సింధుజ- రవితేజ దంపతుల కుమారుడు ఈయాన్స్ మొదటి జన్మదిన వేడుకల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించి జ్ఞాపికను అందజేశారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కనుమరుగుల సదయ్య,నేరెళ్ల శ్రీనివాస్, పెరుమడ్ల మొగిలి,మన్న సంపత్, కోరే చంద్ర మౌళి,కనుమరుల సంపత్,శనిగరపు పున్నం.కాసగోని రాజు,కసాగాని రమేష్.నేరెళ్ల కుమార్,సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సుధీర్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**శాయంపేట ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి:** వరంగల్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పరకాల మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ నందం అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు నీళ్లు అందించలేక విఫలం అయింది అన్నారు. పంట పొలాలకు నీరు అందించకపోవడంతో ఎక్కడి పంటలు అక్కడనే ఎండిపోయాయి అన్నారు.ఈ నాలుగు నెలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం గురించి ప్రజలకు తెలిసిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిందని గుర్తు చేశారు. ఎంపీగా సుధీర్ కుమార్ గెలిస్తే పార్లమెంటులో కొట్లాడి ఉమ్మడి జిల్లాకు నిధులు తీసుకొస్తారని అన్నారు. రైతులను ఆదుకుంటారని తెలిపారు. బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు తోడుదొంగలని అన్నారు. వారి స్వలాభం కోసం పార్టీలు మారి ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు.

## అశోక్ కుటుంబానికి స్నేహ హస్తం

*13వేల ఆర్థిక సహాయం,



**వరంగల్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ ఉద్యోగం రాలేదని ఇటీవల ఆత్మహత్య చేసుకున్న గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన సారెకొక్కు అశోక్ కుటుంబానికి స్నేహ హస్తం గ్రూప్ సభ్యులు చేయూతనందించారు. ఈ మేరకు గురువారం స్నేహ హస్తం గ్రూప్ ప్రతినిధి ఎండి రఫి ఆధ్వర్యంలో మాజీ టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ చేతుల మీదగా అశోక్ సతీమణి లతకు 13వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా అడప మహేష్ మాట్లాడుతూ స్నేహ హస్తం వాట్సాప్ గ్రూప్ సభ్యులు అశోక్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని సహాయం అందించడం గొప్ప విషయం అన్నారు. యువత ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ హస్తం గ్రూప్ సభ్యులు జంగాలపల్లి రాజు, గణిపాక శివ, పిట్టల సంజీవ్, కొత్తపెల్లి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## మోడికుంట ప్రాజెక్ట్ ను నిర్లక్ష్యం చేస్తున్న పాలకులు...

*సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్




**వాజేడు, ప్రజాజ్యోతి:** వాజేడు మండలంలోని పూసూరు బ్రిడ్జి వద్దగల రిషర్ట్స్ లో దావుద్ అధ్యక్షతన గురువారం జరిగిన సిపిఎం పార్టీ ములుగు జిల్లా కమిటీ సమావేశంలో బండారు రవికుమార్ మాట్లాడుతూ...వాజేడు మండలంలో మోడి కుంట ప్రాజెక్ట్ పూర్తి చేయటం ద్వారానే మండల ప్రజలకు సాగు, త్రాగు నీరు అందించే అవకాశం ఉందని, వ్యవసాయ రంగం అభి వృద్ధి అవ్వాలంటే సాగునీరె కీలకమని, వర్షం నీరు ఆధారంగానే రైతులు ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని, 2006 నుండి మోడి కుంట ప్రాజెక్ట్ కోసం ఎదురు చూస్తున్నారని, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించి అనుమతులు లేవనే సాకుతో కాలయాపన చేస్తున్నారని, అనుమతులు 2016 లోనే వచ్చి, ప్రజల అభిప్రాయాలు తీసుకొని ఈనాటికి నిధులు మంజూరు చేయకపోవటంతో రైతంగంపై ఎంతప్రేమ ఉందొ అర్ధం అవుతుందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే 36 గ్రామాలకు త్రాగునీరు, 25 వేల నుండి 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని, ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ప్రాజెక్ట్ ని పూర్తి చేయలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయకులు బీరెడ్డి సాంబ శివ, రత్నం రాజేందర్, గ్యానం వాసు, పొదిల్ల చిట్టిబాబు, కుమ్మరి శ్రీను, వంక రాములు, తీగల ఆగిరెడ్డి, గొంది రాజేష్, తదితరలు పాల్గొన్నారు.

## రామరాయిని బంగ్లాలో అంగన్వాడి స్కూల్ డే

**రఘునాథపల్లి, ఏప్రిల్ 18( ప్రజాజ్యోతి)**గురువారము రామరాయిని బంగ్లా గ్రామంలో అంగన్వాడి స్కూల్ డే కార్యక్రమాన్ని అంగన్వాడి సెంటర్ పరిధిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్టర్ సూపర్వైజర్ సరస్వతి హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యను అభ్యసించడం జరుగుతుంది. దీని ద్వారా పిల్లలలో శారీరక, సామాజిక వ్యక్తిగత, మేధో వికాసం భాష అభివృద్ధి జరుగుతాయని తెలిపారు. చిన్నారులతో అంగన్వాడి కార్యక్రమాల ప్రదర్శన చేయించడం జరిగింది. తదనంతరం పిల్లల అభివృద్ధి పరిశీలన కార్డ్స్ ను తల్లులకి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లులు, అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ పాల్గొన్నారు.

## కోదాడ పట్టణంలోని ఎమ్మార్పీఎస్ స్టేట్ సెక్రటరీ కొండపల్లి ఆంజనేయులు గారి పుట్టినరోజు వేడుకలు తొగరాయి యూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి

కోదాడ టౌన్ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)

ఈ సందర్భంగా శనగల రాధాకృష్ణ అనాధాశ్రమంలో అనాధ పిల్లలకు భోజనము



మరియు కోదాడ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎలమర్తి ఏసోబు , కొండపల్లి రాకేష్ , చిన్నపంగు విజయ్ , పల్లె శ్రీకాంత్ , సుల్తాన్ గణేష్ , కొండపల్లి శ్రీరామ్ , మంద మనోజ్ , కొండపల్లి సామేలు , కొండపల్లి అనిల్ , తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## స్థాయి మరిచి మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

### - సైకిలాబ్ నాయక్ వ్యాఖ్యలపై మండిపడ్డ బి ఆర్ ఎస్ గిరిజన నేతలు

మిర్యాలగూడ, ఏప్రిల్ 18, ( ప్రజా జ్యోతి ): మొన్నటివరకు టిఆర్ఎస్ పంచన ఉండి పదవులు అనుభవించి... పార్టీ అధికారం కోల్పోగానే పక్క పార్టీలో చేరి ఆదరించిన నాయకులపై ఇష్టారీతిగా మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు స్కైలాబ్ నాయక్ పద్ధతి మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బిఆర్ఎస్ గిరిజన నాయకులు హెచ్చరించారు. రెడ్డి కాలనీలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. మాజీ మిర్యాలగూడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుందూరు వీర కోటిరెడ్డి మాట్లాడుతూ 1989 నుండి స్కైలాబ్ తండ్రి రాగ్యా నాయక్,తామంతా ఒకే పార్టీలో కలిసిమెలిసి ఉన్నామని, కాంగ్రెస్ నుండి బయటకు వచ్చిన స్కైలాబ్ నాయక్ ను బి ఆర్ ఎస్ లో చేర్చుకొని భాస్కరరావు ఆదరించారన్నారు. ఆయన కోరిక ప్రకారం కుటుంబ సభ్యులకు ఎంపీపీ పదవి కట్టబెట్టారని, ఐదు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు అప్పగించారని, అయినా కార్పొరేషన్ పదవి ఇవ్వలేదన్న అక్కసుతో కాంగ్రెస్ పార్టీలో చేరి ఆదరించిన భాస్కర్ రావు పై వ్యక్తిగత దూషణలకు పాల్పడటం పద్ధతి కాదన్నారు. దామరచర్ల జడ్పిటిసి భర్త ఆంగోత్ హాతిరాం మాట్లాడుతూ రాగ్యా నాయక్ కుటుంబం అంటే గిరిజనుల్లో ఎంతో మంచి ఆదరణ ఉందని, కానీ స్కైలాబ్ నాయక్ ఆయన పరువు తీస్తున్నారని అన్నారు. ఆదరించిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు స్కైలాబ్ కుటుంబానికి ఎంపీపీ పదవి ఇవ్వడంతో పాటు, ఐదు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు ఇచ్చారని, వైన్స్ షాపుల సిండికేటుల నుండి 40 లక్షలు ఇప్పించారని, అప్పుడు టిఆర్ఎస్ పార్టీలో ఉండి జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లను దుర్భాషలాడాడని, ఇప్పుడు అటువైపు చేరి భాస్కరరావు,మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిల పై నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడని ఇది పద్ధతి కాదని అన్నారు. నిరాధారణమైన ఆరోపణలు చేస్తే బి ఆర్ఎస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ధనావత్ ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ స్థాయి మరిచి మాట్లాడుతున్న స్కైలాబ్ నాయక్, శంకర్ నాయక్ లవల్ల యావత్ గిరిజన జాతి అభాసు పాలు అవుతుందని అన్నారు. మిర్యాలగూడ ను అభివృద్ధి చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు దేనని అన్నారు. అసత్య ఆరోపణలు చేసే నాయకులు దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు.



మతిభ్రమించి మాట్లాడే స్కైలాబ్ నాయక్ ను జై కొట్టిన వారే ఛీ కొట్టే రోజు వస్తుందని పద్ధతి మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడవిదేవులపల్లి ఎంపీపీ బాలాజీ నాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరం సంపత్, లావూరి శ్రీను నాయక్,పున్నా నాయక్,వినోద్ నాయక్,వీర నాయక్, పాచ్చు నాయక్, లింగ నాయక్, కుర్ర శ్రీను,పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఫయాజ్,కొండలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి రాజకీయాలపై విశ్లేషణాత్మకమైన చిత్రం తీయడం అభినందనయం...

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...

కోదాడ టౌన్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) సమకాలిన రాజకీయాలపై, విశ్లేషణాత్మకమైన వెబ్ సినిమా నిర్మించడం అభినందనీయమని నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పెన్షన్స్ భవన్లో ప్రస్తుత రాజకీయాలపైనిర్మాతలురోడ్డవేని. శ్రీనివాస్, బుడిగం.లికిత్



కుమార్, పూజిత్ కుమార్, దర్శకులు ,సాయి నిఖిల్ లు , నిర్మించిన వ్యవస్థ రెండవ భాగం నాయకుడు షార్ట్ ఫిలింను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు తో కలిసి వారు ప్రారంభించి మాట్లాడారు.హకోదాడ ప్రాంతానికి చెందిన కళాకారులు సందేశాత్మకమైన చిత్రాలను నిర్మిస్తూ ప్రజలందరి ఆదిరాబిమానాలు పొందడం పట్ల చిత్ర బృందం యూనిట్ సభ్యులను వారు ప్రత్యేకంగా అభినందించారు.హకొగా ఈ షార్ట్ ఫిలిం లోహకోదాడకు చెందిన బుడిగం నరేష్, దేవరకొండ రమేష్, గుండపునేని ప్రభాకర్ రావు,ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, అఖిల్, పుల్లారావు, శరత్, కమతం. వెంకటయ్య, సత్యనారాయణ లు నటులుగా నటించారు. సాయి శ్రీనివాస్ ఈ చిత్రానికి కెమెరామెన్ గా పనిచేశారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

నాంపల్లి,ఏప్రిల్,18(ప్రజా జ్యోతి): మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి సమక్షంలో గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి



కాంగ్రెస్ పార్టీలో చేరారు. మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి జెడ్పిటిసి ఏవి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ నాయకులు పూల వెంకటయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, నాంపల్లి వైస్ ఎంపీపీ పానగంటి రజిని వెంకన్న గౌడ్, శీలం జగన్మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆఫ్రికా[చీకటి, వెనుకబడిన]ఖండం విశిష్టత

### అన్ని పోటీ పరీక్షల ప్రత్యేకం..

నాంపల్లి,ఏప్రిల్,17(ప్రజాజ్యోతి): జనాభాపరంగా, విస్తీర్ణం పరంగా ఆసియా ఖండం తర్వాత ప్రపంచంలో అతిపెద్ద రెండవ ఖండం. దక్షిణ ఖండములలో ఆఫ్రికా ఖండం పెద్దది. ప్రపంచంలోని ఖండాలలో రెండవ అతిపెద్ద ఖండంగా పిలువబడుతుంది. భారతదేశానికి ఆఫ్రికా ఖండం పశ్చిమ భాగంలో కనిపిస్తుంది. ప్రపంచంలో బంగారు, వజ్రాలు గనులు చీకటి ఖండంలో కలవు. చీకటి ఖండం వైశాల్యం11.5మిలియన్ చదరపు మైళ్ళు. ఈ దేశం మీదుగా భూమధ్య రేఖ, కర్కట రేఖ పోవును. ఈ ఖండానికి ఉత్తరాన మధ్యధర సముద్రం, ఈశాన్యంలో సూయేజ్ భూ సంధి, ఎర్ర సముద్రం, ఆగ్నేయంలో హిందూ మహాసముద్రం, పశ్చిమాన అట్లాంటిక్ మహాసముద్రం, ఉన్నాయి. ఈ ఖండానికి దక్షిణాన మడగాస్కర్ దీవి, వివిధ సముదాయాలు ఉన్నాయి. ఈ ఖండంలో నైలు, నైజర్, కాంగో,చాద్, వోల్టా,జాంబసీలు ముఖ్య నదులు. పీఠభూమి పగుళ్లలో విక్టోరియా, న్యాసా, తాంగనీకా సరస్సులు కలవు. దట్టమైన అరణ్యాలు, ఎడారి బాగాలు ఎక్కువగా ఉండటం వలన దీనిని "చీకటి ఖండము"వెనుకబడిన ఖండము అంటున్నారు. ఈ ఖండంలో ఏనుగులు కూడా కనిపించకుండా పెరిగే అతిపెద్ద పచ్చిక బయళు ృ,వీటిని సవన్నాలు అంటారు. మానవజాతికి పుట్టినిల్లుగా పిలువబడే ఖండం ఆఫ్రికా ఖండం.ఈ ఖండానికి రాకపోకలు తక్కువ. ఆఫ్రికాలోని స్వదేశీయులు, కాండోమండలంలోని పిగ్మి లు, గిని, తీరమండలి పిగ్మీలు, గినీ తీరమండలి నీగ్రోలు



ఈ జాతులలో నాగరికత కనిపించదు. ఈ ఖండం యొక్క ముఖ్య రేవు కాసబ్లంకా . "ప్రపంచంలోని పెద్ద ఎడారి సహారా ఎడారి" ఇక్కడ ఉన్నది. కలహరి ఎడారి కూడా కలదు. ఇసుక కన్నా పీఠభూమి ఎక్కువ. నైలు నది ఈజిప్టు దేశంలో కలదు. ఈ నది ప్రవహించే ప్రాంతమున ఎడారి లేదు. "ఎడారి ఓడ"ఒంటె వీరి ప్రయాణ సాధనము. సైమూను,లను ఇసుక తుఫానులుగా బాగా వస్తాయి. ఈ ఖండంలో నివసించే నీగ్రోల్లో కుటుంబంలో ఏకపత్నీ ధర్మాన్ని పాటిస్తారు. వీరు ఇప్పటికీ ఆదిమ దశలో ఉన్నారు వీరికి భూమి సాగు చేయుట మట్టి పాత్రలు చేయుట తెలియదు. సహారా ఎడారికి దక్షిణముగా ఉన్న పచ్చిమాఫ్రికాలో నీగ్రోయిడ్ ప్రజలు ముదురు గోధుమ రంగు మొదలు నల్లని నలుపు రంగు అనేక రంగులలో ఉ ంటారు. వీరి తలలపై శిరోజాలు ఉంగరముల వలె మేలి తిరిగి ఉంటాయి. ముఖము కోరలు ముందుకు వచ్చిన ముక్కులు చదునుగా వెడల్పుగా ఎక్కువగా ఉండదు. వీరు అండమాన్ దీవులలోను, ఫిలిప్పిన్ దీవులకు చెందిన ఒకే దీవులలో నివసిస్తున్నారు. మీరు పాపున్ భాష మాట్లాడతారు.దక్షిణాఫ్రికాలోని జాతివారిని బుష్ మెన్ ప్రజలు అంటారు వీరు దేశదిమ్మర్లు. బ్రిటిష్ వారు ఈ దేశంలో ప్రవేశం చేసి స్థిరనివాసములు ఏర్పరచుకొనిరి. దక్షిణ ఆఫ్రికాలో మహాత్మా గాంధీజీ (1869 –1948) నూతన విధాలుగా , సత్యాగ్రహాలు చేసి ఇక్కడ మానవజాతిని మేల్కొల్పిరి. ఇక్కడ పశువులను భార్య కుటుంబానికి కానుకగా ఇవ్వవలెను ఇక్కడ అనేక యుద్ధంలో చేసి వీరుడు బానిసలుగా చేయుటతో మీరు పూర్వము వారివలె సూరత్వం పోయి సాధారణంగా జీవిస్తున్నారు.

ప్రచురణకర్త:
గాదేపాక రవీందర్, నాంపల్లి
9652700324

## విద్యార్థులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

### పట్నం కపిల్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు

భువనగిరి,ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) భారతీయ జనతా యువ మోర్చ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ,ఆధ్వర్యంలో భువనగిరి గురుకుల పాఠశాలలో జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మరియు బీజేవైఎం,జిల్లా టీం సభ్యులతో కలిసి సందర్శింషి,విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగింది.అదేవిధంగా విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పట్టణ కపిల్ మాట్లాడుతూ,విద్యార్థుల పట్ల కాంగ్రెస్,ప్రభుత్వం విద్యార్థుల ను పట్టించు కోకపోవడం



వల్ల ఈరోజు విద్యార్థులపరిస్థితి చావడాని వరకు వచ్చిందని అన్నారు.కలుషిత ఆహారం తిని విద్యార్థులు తీవ్ర అస్వస్థత కు గురి అయినా కనీసం వారి ఆరోగ్యం మీద శ్రద్ధ చూపక పోవడంతో,నేడు ఎంతో భవిష్యత్ కలిగిన విద్యార్థి చనిపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. అదే విధంగా రోజు రోజుకు విద్యార్థుల ఆరోగ్యం క్షీణిస్తుందని వారి తల్లి దండ్రులు,చెబుతున్న ప్రభుత్వ అధికారులు కానీ ప్రభుత్వం కానీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. అలాగే గత నెలలో కూడ ఇద్దరు ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థినులు హాస్టల్ లో చనిపోయిన కూడ పట్టించు కోకపోవడం ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనం అని ఘాటుగా విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం శవ రాజకీయాలు మాని విద్యార్థుల భవిష్యత్ పై దృష్టి పెట్టాలని డిమాండ్ చేసారు. చనిపోయిన విద్యార్థికి ఎక్స్ గ్రేషియా తో పాటు వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేసారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలురాస్తారోకో లు,చేస్తామని ప్రభుత్వన్ని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో,జిల్లా ప్రధాన కార్యదర్శి,దయ్యాల కుమార స్వామి,భూర్గు,మణికంఠ గౌడ్ బీజేవైఎం జిల్లా నాయకులు కత్తులశంకర్,ముక్కెర్ల గణేష్ యాదవ్,రేగు అమరేందర్, మహేష్,శేఖర్ రెడ్డి,మేకల పాండు,కనుకుంట్ల రమేష్ ఎరుకల,చైతన్య గౌడ్ మహేష్ గౌడ్ మచ్చ వివాకర్ రెడ్డి, రాళ్లపల్లి కృష్ణమా చారి మహేష్,నరేష్,నవీన్ జాంగిర్,ఉషా కిరణ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ కు భయపడొద్దు అందుబాటులోకి అధునాతన చికిత్సలు – డాక్టర్ హారీష్ కంచర్ల

### తక్కువ ఖర్చులో ముందస్తు పరీక్షల పై ప్రజలు అవగాహన పెంచుకోవాలి

### క్యాన్సర్ రోగికి కుటుంబ సభ్యుల భరోసా కూడా ముఖ్యమే

మిర్యాలగూడ, ఏప్రిల్ 17, ( ప్రజా జ్యోతి ): ప్రపంచ మానవాళిని పట్టిపీడిస్తున్న రోగాలలో క్యాన్సర్ కూడా ఒకటి.... కానీ అభివృద్ధి చెందిన అధునాతన వైద్య విధానంలో ఇప్పుడు క్యాన్సర్ ను కూడా నయం చేసే అధునిక చికిత్స అందుబాటులో ఉందని క్యాన్సర్ వ్యాధి పట్ల ఎవరు భయపడాల్సిన పనిలేదని సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో క్యాన్సర్ స్పెషలిస్ట్ గా పని చేస్తున్న డాక్టర్ హరీష్ కంచర్ల అన్నారు. గురువారం పట్టణంలోని స్వాగత్ గ్రాండ్ హోటల్ లో నిర్వహించిన క్యాన్సర్ పై అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అధికారిక లెక్కల ప్రకారం సంవత్సరానికి7,80,000 కొత్త రక్త క్యాన్సర్లు నిర్ధారణ అవుతున్నాయని, ప్రతి ఏటా 4.5 లక్షల మంది క్యాన్సర్ తో మృత్యువాత పడుతున్నారని, ప్రతి 20 సెకండ్లకు ఒకరు బ్లడ్ కాన్సర్ తో మరణిస్తున్నారని తెలిపారు. క్యాన్సర్లలో బ్లడ్ క్యాన్సర్, లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా వంటి పలు రకాల క్యాన్సర్లు ఉ న్నాయన్నారు. కాగా క్యాన్సర్ ను ముందుగా గుర్తించినట్లయితే పూర్తిగా నయం చేసే చికిత్సల ద్వారా గణనీయమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. బ్లడ్ క్యాన్సర్లను నయం చేసేందుకు కీమోథెరపీ, ఇమ్యునో థెరపీ, బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ వంటి ఆధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి అన్నారు. ఇటీవల తాము మిర్యాలగూడ చెందిన 24 ఏళ్ల సాఫ్ట్ వేర్ విద్యార్థికి, 28 సంవత్సరాల బ్యాంకు ఉద్యోగికి ప్రాణాంతకమైన



అక్యూట్ లింఫో బ్లాస్టిక్ లుకేమియా క్యాన్సర్ తో బాధపడుతూ తమ దగ్గరికి వచ్చారని వారికి ఆధునిక వైద్య విధానంలో చికిత్స అందజేయడంతో పూర్తిగా ఆరోగ్యవంతులుగా మారారు అన్నారు. తమ యశోద హాస్పిటల్ లో అలాంటి ఎంతో మంది రోగులకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. క్యాన్సర్ వ్యాధి వచ్చినప్పుడు రోగి భయపడొద్దని, కుటుంబ సభ్యులు కూడా వారిలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలబడాలని అన్నారు. నల్లగొండ జిల్లా వాసిగా క్యాన్సర్ పరీక్షలను ఉ చితంగా అందజేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పణి భూషణ్, డాక్టర్ బాలాజీ, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ఎస్ ఎఫ్ ఐ పై,దాడిని ఖండిస్తూ ఏబీవిపి దిష్టి బొమ్మ దగ్ధం

భువనగిరి,ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీలో,ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ దాడిని ఖండిస్తూ ఏబివిపి దిష్టి బొమ్మను,ప్రిన్స్ చౌరస్తా వద్ద దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు మాట్లా డుతూ,హైదరాబాద్ సెంట్రల్, యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ, మతోన్మాద గుండాలు మద్యం, మత్తులో ఎస్ఎఫ్ఐ నాయ కులపై కత్తులతో దాడి చేయడం,పిరికి పంద చర్యగా భావిస్తున్నామని అన్నారు. మొన్న జరిగిన,విద్యార్థి సంఘం ఎన్నికల్లో లెఫ్ట్ కూటమి విద్యార్థి సంఘం,గెలుపొందిన నేపథ్యంలో జీర్ణించుకోలేక ఏబీవీపీ,మతోన్మాదులు గుండాలు,మద్యం మత్తులో దాడులకు,దిగబడ్డారని,విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఎండి అతీక్,అహ్మద్ యూనిట్ సెక్రటరీ,కృప మరియా జార్జ్ తదితరులపై దాడి చేశారని తెలిపారు.అదే విధంగా మహిళా సహచ రులను కూడ చూడకుండా మద్యం మత్తులో దాడి చేసారని ఇటువంటి మతోన్మాద విద్యార్థి సంఘం కళాశాల లో మిగత విద్యార్థుల భవిష్యత్ ఏంటో ప్రశ్నర్ధకంగా ఉందని అన్నారు. పోలీసులు వెంటనే ఏబివిపి పై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేసారు. ఇటువంటి ఘటన లు మళ్ళీ జరిగితే,ఏబివిపి పుట్ట గతులు లేకుండ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్ ,పట్టణ ఉ పాధ్యక్షులు ఈర్ల కార్తీక్,నాని,రాంబాబు, సాయి తదితరులు పాల్గొన్నారు..




## అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈవిఎంల తరలింపు

### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు.

సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి): లోక్ సభా ఎన్నికల నేపథ్యంలో మొదటి ర్యాండమైజేషన్ తదుపరి ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఈవీఎంఎస్ పోలీస్ బందోబస్తు నడుమ వాహనాల్లో తరలించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.గురువారం కలెక్టరేట్ ఆవరణలో గల ఈవీఎం గోదాం లో ఈవీఎం తరలింపు ప్రక్రియను జిల్లా ఎస్.పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక,బి.ఎస్. లతలతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా రెజర్వ్ 25 శాతం తో బి.యు లు



1500,సి.యు లు 1500,అలాగే 40 శాతం రిజర్వ్ తో 1680 వివి ప్యాడ్ లు అసెంబ్లీ సెగ్మెంట్ల ఏ.ఆర్.ఓ ల ఆధ్వర్యంలో పోలీస్ భద్రత నడుమ వాహనాల్లో తరలించడం జరిగిందని అలాగే ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ల స్టాంగ్ రూమ్ లో భద్రతా తదుపరి రెండో ర్యాండమైజేషన్ నిర్వహణ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ లు సూర్యాపేట వేణు మాధవ్,కోదాడ సూర్యనారాయణ,హుజూర్ నగర్ శ్రీనివాస్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు,తహశీల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కళాశాలల ఎంపికకు ధరఖాస్తుల ఆహ్వానం.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):

సూర్యాపేట జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాల నుంచి 2024–25 సంవత్సరమునకు గాను యస్.సి.,యస్.టి.,బి.సి.,మైనారిటీ,డిసెబుల్డ్ విద్యార్థిని విద్యార్థులకి ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఎంసెట్ శిక్షణ అందించుటకు కార్పొరేట్ కళాశాలల ఎంపికకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారిణి కె.లత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ఈ పాస్ వెబ్ సైట్ ద్వారా తేది 27.04.2024 లోపు దరఖాస్తు చేసుకోవాలని,అట్టి దరఖాస్తు ప్రతితో కళాశాల డాక్యుమెంట్ వివరములతో జత చేసి రూమ్. నెం.ఎఫ్ 3,మొదటి అంతస్తు,ఐడిఓసి,సూర్యాపేట లో అందించాలి అని పేర్కొన్నారు.తేది 08.05.2024 లోపు ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు.

# నూతన కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు



రుద్రూర్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) : బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు రుద్రూర్ మండల ఇంచార్జ్ మేక వీర్రాజు సమక్షంలో రుద్రూర్ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని అక్బర్ నగర్ గ్రామ నూతన కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా ఎం వి కె. సీతారామరాజు, ప్రధాన కార్యదర్శిగా గోగినేని కృపారావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో రుద్రూర్ మండల ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, చిక్కడపల్లి గ్రామ అధ్యక్షులు దువ్వా రవి కుమార్, అక్బర్ నగర్ గ్రామ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ఏర్పాటు



రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 18 : తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన వద్ద చెక్పోస్ట్ ను ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ కలీం తెలిపారు. బుధవారం రెంజల్ మండలంలోని కందాకుర్తి వద్ద చెక్పోస్ట్ ను ఏర్పాటు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చేయడం జరిగిందని తాసిల్దార్ తెలిపారు. ఎన్నికల దృష్టిలో పెట్టుకుని ఇరు రాష్ట్రాల మధ్య అక్రమ మద్యం, డబ్బు, ఇతర ప్రలోభాలకు పెట్టే సామాగ్రి రవాణా జరగకుండా ఉండేందుకై చెక్పోస్ట్ ను ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ పేర్కొన్నారు. చెక్ పోస్ట్ వద్ద వివిధ శాఖల అధికారులు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కొండగట్టు వరకు హనుమాన్ స్వాముల పాదయాత్ర



రుద్రూర్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంతో పాటు చిక్కడపల్లి గ్రామానికి చెందిన హనుమాన్ స్వాములు గురువారం కొండగట్టు వరకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. 41 రోజులు హనుమాన్ మాల ధరించి నియమ నిష్ఠలతో, భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామి వారికీ పూజలు నిర్వహించి భజన పాటలు ఆలపిస్తూ జై శ్రీరామ్ అనే నినాదాలతో కొండగట్టు వరకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. పాదయాత్రగా బయలుదేరి వెళ్ళిన వారిలో అంబం గ్రామానికి చెందిన హనుమాన్ స్వాములు శ్రీకాంత్, భూమన్న, చిక్కడపల్లి గ్రామానికి చెందిన హనుమాన్ స్వాములు ఉన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాల సాధనకు పాఠశాల విద్య కీలకము

– పోటీ పరీక్షలు విద్యార్థుల ఆత్మవిశ్వాసంను పెంపొందిస్తాయి

– విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ దాసరి చంద్రశేఖర్





సిరికొండ,ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) విద్యార్థులు భవిష్యత్తులో నిర్దేశించుకున్నహా లక్ష్యాలను సాధించుటకు పాఠశాల విద్య కీలకమని, ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలలో పాల్గొనడం అభినదనీయమని, ఇవి విద్యార్థులలో ఆత్మవిశ్వాసంను పెంపొందిస్తాయని సిరికొండ విద్యుత్ శాఖ ఎ.ఈ. దాసరి చంద్రశేఖర్ తెలిపారు. అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్స్ వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థులకు నేడు పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో చాంపియన్, జీనియస్ అవార్డులు , మెడల్స్ లను బహుకరించి అభినందించనైనది. ఈ సందర్భంగా ఎ.ఈ.చంద్రశేఖర్ మాట్లాడుతూ గణితమంటే భయాన్ని తొలగించి ఆసక్తిని పెంపొందించుటకు, సులభంగా తక్కువ సమయంలో గణిత సమస్యలను సాధించుటకు అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్స్ దోహద పడుతుందని, పాఠశాల స్థాయిలో మనం అలవర్చుకున్న క్రమశిక్షణ, ఉత్తమ నడవడిక మన వ్యక్తిత్వ వికాస నిర్మాణానికి దోహదపడుతాయని, కృషి, పట్టుదల కఠోర సాధనతో విద్యాభ్యాసంపాటిేస్తే అనుకున్న లక్ష్యాలను సులభంగా చేరుకుంటమన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విషయ పరిజ్ఞానం, నైపుణ్యత, సమయపాలన, వినూత్న ఆలోచనలు, సమకాలీన అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య గణితశాస్త్ర బోధన సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొననైనది.

# పోతంగల్ పాఠశాలను ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దాలి


– కలెక్టర్ జితేష్ వి పాటిల్





కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 18. పోతంగల్ పాఠశాలను ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గాంధారి మండలం పోతంగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాల ఆవరణలో ఉన్న నాలుగు మరుగుదొడ్లకు మరమ్మత్తులు, రెండు కొత్తగా మరుగుదొడ్లు నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. 9 గదులలో ప్రతి గదిలో నాలుగు ఫ్యాన్లు, ఆరు ట్యూబ్ లైట్లు అమర్చడానికి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. పాఠశాలలో తాగునీటి వసతి కల్పించాలని సూచించారు. మౌలిక వసతులు కల్పించే విధంగా అధికారులు ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు. ఇతర ప్రభుత్వ పాఠశాలలకు పోతంగల్ అమ్మ ఆదర్శ పాఠశాలను ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీవో రాజ్ కిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగారావు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 18. గురువారం కామారెడ్డి రూరల్ కార్యకర్తల సమావేశం మీటింగ్, కి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ జహీరాబాద్ పార్లమెంట్ కామారెడ్డి నియోజీకవర్గం కామారెడ్డి మండల బిఆర్ఎస్ బిజెపి ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక కాంగ్రెస్ పార్టీ పతకాలకు ఆకర్షితులై ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేద ప్రజలకు అండ గా ఉంటుంది అని చెప్పడం జరిగింది పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది వచ్చే ఎలక్షన్లో చేతి గుర్తుకు ఓటు వేసి సురేష్ షేట్కర్,ని గెలిపించుకుందాం అని చెప్పడం జరిగింది. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కర్, కామారెడ్డి జిల్లా మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్ రూరల్ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి అవ్యహనిచడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అనాథలకు అండగా అమ్మ ఫౌండేషన్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 18. భిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామం లో వడ్ల మంగయ్య తో పాటు తన ఇద్దరు కుమారులు గత కొద్దిరోజుల క్రితం మరణించడం జరిగింది. ముగ్గిరి మరణంతో మంగయ్య తల్లి మరియు భార్య ఇద్దరు అనాథలయ్యారు.వారికి రెండు నెలలకి సరిపడే కిరణ సామాన్లు, బియ్యం అమ్మ ఫౌండేషన్ వాళ్ళు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ వాసులతో
# సమావేశం నిర్వహించిన డీఎస్పీ





కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 18. కామారెడ్డి పట్టణం దేవునిపల్లి డబుల్ బెడ్ రూమ్ ల వద్ద డీఎస్పీ సూచన మేరకు దేవునిపల్లి ఎస్సై, సిఐ డబల్ బెడ్ రూమ్ వాసులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ల వద్ద ఎటువంటి గొడవలు జరగకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఏవైనా ప్రమాదాలు గొడవలు జరిగినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. పోలీసులు ఎల్లప్పుడూ సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా ఉంటామని ఎస్సై పేర్కొన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు పాల్పడితే, ఓటిపి చెప్పాలంటూ ఎవరైనా కాల్ చేస్తే వెంటనే డయల్ హండ్రెడ్ కి కాల్ చేసి చెప్పాలని సూచించారు. ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇల్లు ఇచ్చినందున అందరూ ఒకరితో ఒకరు కలిసిమెలిసి సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకుని, ఐక్యమత్యంతో జీవించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవునిపల్లి ఎస్ఐ, సిఐ, కౌన్సిలర్ ఉర్దండ వనిత, పోలీసు కృష్ణాజి రావు, దేవునిపల్లి మాజీ ఉపసర్పంచ్ నాగల్ల రాజేందర్, ఉర్దొండ ప్రవీణ్, డబుల్ బెడ్ రూమ్ వాసులు పాల్గొన్నారు.

# ఆర్గొండ పీఏసీఎస్ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



రాజంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 18 :- రాజంపేట మండలంలోని ఆర్గో%శీ%డ పిఏసిఎస్ డైరెక్టర్ తోట మధుకర్ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక అయ్యారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ఆకార్షితులై పార్టీలో చేరిక అయ్యారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి కష్టపడి సురేష్ శెట్కార్ ని గెలిపించుకుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి,జనరల్ సెక్రటరీ అల్లకొండ సంతోష్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ధాన్యం తరలింపులో రైతులకు
# ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంట్రాక్టర్లు సహకరించాలి

– జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 18. ధాన్యం తరలింపులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు సహకరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని జేసీ చాంబర్లు గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పడిన సమస్యలపై ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలు లేకుండా ఎప్పటికప్పుడు ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం అకాల వర్షాల వల్ల తడువకుండా చూడాలని కోరారు. ధాన్యం తడిస్తే ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు, ఇన్చార్జి జిల్లా పౌరసరఫరాల మేనేజర్ నిత్యానంద్,10 క్లస్టర్ల ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# జుక్కల్ నుండి కొండగట్టుకు ఆంజనేయస్వాముల పాదయాత్ర





జుక్కల్ ఆర్ సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 18 జుక్కల్ మండలకేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన హనుమాన్ మాలాధారణ స్వాములు గురువారం జుక్కల్ మండలకేంద్రం నుండి కొండగట్టుకు ఇరుముడులు కట్టుకుని పాదయాత్రగా సామూహికంగా బయలుదేరి వెళ్ళారు. దీంతో జుక్కల్ మండలకేంద్రం ఆంజనేయస్వామి నామస్మరణతో మార్మోగింది. మండలకేంద్రానికి చెందిన ప్రజాప్రతినిధులు పూలమాలలతో పలువురు స్వాములను సన్మానించడమే కాకుండా కొందరు గ్రామ పొలిమేరల వరకు, మరికొందరు పత్లాపూర్ ఆంజనేయస్వామి ఆలయం వరకు సాగనంపారు. ఈ పాదయాత్ర సందర్భంగా భారీ ఎత్తున ట్రాక్టర్ ర్యాలీతో పాటు ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహం ఏర్పాటు చేయడంతో భక్తులకు, ప్రజలకు కన్నులవిందుగా మారింది. స్వామివారి భక్తిగీతాలు, నామస్మరణతో లయబద్దకంగా స్వాములు నాట్యం చేస్తూ స్వామి గీతాలాపనలో లీనమయ్యారు. వీరు జుక్కల్ నుండి పత్లాపూర్, బిచ్కుంద మీదుగా కొండగట్టు యాత్రకు బయలుదేరగా స్వాముల కుటుంబీకులు సైతం వారిని సాగనంపిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించారు. తరలివెళ్ళిన వారిలో అయిల్వార్ మారుతిస్వామి, రాందాస్‌స్వామి, భజరంగ్‌స్వామి, బాలాజీస్వామి, యాదరావుస్వామి, పదుల సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు.

## త్రాగునీటి పైప్
# లీకేజీ పనులకు శ్రీకారం

రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 18 : గ్రామంలోని ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు అధికారులు లీకేజీ ఉన్నటువంటి పైప్ లైన్లకు మరమ్మత్తులకు చేపట్టారు. బుధవారం రెంజల్ మండలంలోని పేపర్ మిల్ గ్రామపంచాయతీ పరిధిలో గల రెండు మూడు వార్డులలో త్రాగునీటి సమస్య రావడంతో అధికారులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన అధికారులు వెంటనే లీకేజీ మరమ్మత్తులు పనులను శ్రీకారం చుట్టినట్లు ప్రత్యేక అధికారి ముని నాయక్ తెలిపారు. పైప్ లైన్ పూర్తిగా చెడిపోవడంతో దాదాపు సుమారు 100 మీటర్ల పైపుతో నూతనంగా ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు కృషి చేయడం జరుగుతుందని కార్యదర్శి అమ్రిన్ తెలిపారు.

# ఆలయ పనులను పరిశీలించిన ఏడి



సిరికొండ, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) మండలంలోని న్యావనంది గ్రామ పరిధిలోని రామాలయం ను ఏడి దేవాదాయ శాఖ ఓమ్ ప్రకాష్ ఆలయ పనులను పరిశీలించారు. న్యావనంది గ్రామనికి చెందిన పలువురు ఆలయ నిర్మాణం నాణ్యత లోపంతో నిర్మాణం చేశారని ఫిర్యాదు చేయగా పరిశీలించారు. గ్రామాభివృద్ధి కమిటీ 15 లక్షలు విరాలము అందించగా 35 లక్షలు ప్రభుత్వం అందించిందని తెలిపారు.అనంతరం ఎడి మాట్లాడుతూ.... కొంతమేరకు పనులు నాణ్యత లోపం తో నిర్మించారని, ఇప్పటివరకు కొంతమేరకు డబ్బులు చెల్లించామని,మిగిలినవి పనులు పూర్తి అయిన తర్వాత చెల్లిస్తామని తెలియపర్చారు.ద

# సర్పల్లి తాండాలో రాస్తారోఖో



సిరికొండ, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) మండలంలోని సర్పల్లి తాండ గ్రామ పంచాయతీ లో నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మించాలని తాండా వాసులు గురువారం రాస్త రొఖో నిర్వహించారు. త్రి హిల్స్ అన్నపూర్ణేశ్వరి కాలనిలో గ్రామ పంచాయతీ నూతన భవనం ఏర్పాటు చేస్తున్నందున తమ తాండాలో నిర్మించాలని రాస్తా రొఖో చేశారు.పరిస్థితిని తెలుసుకుని స్థానిక ఎస్సై జి.రమేష్,ఏ ఎస్సై బాల్ సింగ్ లు పరిస్థితులను చక్కదిద్ది రాస్తా రొఖో ను విరమింప జేశారు.

# మొదటి రోజు ఒకటే నామినేషన్





కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 18. పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభం కాగా, జహీరాబాద్ లోక్ సభ నియోజకవర్గానికి సంబంధించి కాంగ్రెస్ అభ్యర్థి గా సురేష్ శెట్కార్ తరుపున ప్రతినిధి గా సాగర్ నామినేషన్ దాఖలు చేశారు. మొదటి రోజు ఒకటే నామినేషన్ దాఖలయ్యిందని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.

## ఐలాపూర్ గ్రామంలో మురికి కాలువలో పసికందు మృత్తిదేహం కలకలం



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 18. కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల్ ఐలాపూర్ గ్రామంలో మురికి కాలువలో పసికందు మృతదేహం కలకలం రేపింది గురువారం ఉదయం గ్రామస్తులు పసికందు మృతదేహాన్ని మురికి కాలువలో గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## భారీ మెజారిటీతో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

* అప్పం శ్రావణ్ కుమార్



**జహీరాబాద్, ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** లోక్ సభ ఎన్నికల్లో జహీరాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థి బిబి పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ జహీరాబాద్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ అప్పం శ్రావణ్ కుమార్ ఓటర్లను కోరారు. ఈ మేరకు పట్టణంలోని పదో వార్డులో ఇంటింటి ప్రచారాన్ని పార్టీ నాయకులు, కార్య కర్తలతో కలిసి గురువారం నిర్వ హించారు. జహీరాబాద్ లోక్ సభ స్థానంలో బీజేపీని గెలిపించడం అంటే కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని బలోపేతం చేయడమేనని శ్రావణ్ అన్నారు. గత పదేళ్ళలో జహీరాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి, రహదారుల అభివృద్ధి, పట్టణ, పల్లె అభివృద్ధి కార్యక్రమాలకు మోడీ ప్రభుత్వం వందల కోట్ల నిధులు ఇచ్చింది గుర్తు చేశారు. దీపం పథకం, ప్రధాన మంత్రి భీమా పథకాల ద్వారా చాలా మంది పేదలు లబ్ధిపొందిన విషయాన్ని తెలియజేశారు. దేశాన్ని ప్రగతి పథంలో నడపడం కేవలం నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ - ఎన్డీయే ప్రభుత్వానికి సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. కాబట్టి వికసిత భారత్ ఆకాంక్షను సాకారం చేయడానికి, ప్రజా సంక్షేమం సాధ్యం చేసేందుకు కమలం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలని కోరారు. అబ్ కీ బార్ 400 పార్ నినాదంతో మన మంతా ముందుకు సాగుదాం అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి పాళింకార్ సంతోష్, అర్చన సారడ, కె.శోభారాణి, రాజు యాదవ్, రిషబ్ రాజ్ కుమార్, శ్రీనివాస్ యాదవ్, బర్ల వీరన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వధూ వరులను ఆశీర్వదించిన టిఎస్ ఎస్ సిసిడిసి మాజీ చైర్మన్



**ఝరాసంఘం, ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల కేంద్రంలోని రాగోజి కళ్యాణమండపంలో గురువారం జరిగిన నాగేష్ పాటిల్ సోదరుని వివాహానికి, మరియు జహీరాబాద్ మండలం రాయిపల్లి (డి) గ్రామంలో గురువారం జరిగిన ఏ.నర్సింలు కుమారుని వివాహానికి, టిఎస్ ఎస్ సిసిడిసి మాజీ చేర్మెన్ వై.నరోత్తం హాజరు అయి నూతన వదువరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ వివాహ వేడుకల్లో మాజీ సర్పంచ్ లు శంకర్, విజయ కుమార్, నాయకులు మాణిక్ ప్రభు గౌడ్, నబిసాబ్, మోహన్, చెంగల్ జైపాల్, తదితరులు ఉన్నారు.


## బీబీ పాటిల్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**జహీరాబాద్, ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల 65 నంబర్ జాతి రహదారిపై శ్రీరామ నవమి శోభయాత్ర సందర్భంగా బుధవారం రాత్రి ఆ శుభయాత్రలు పాల్గొన్న శ్రీరామ భక్తులకు బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సిద్దాపురం అరుణ్ కుమార్ నుండి రామ భక్తులకు మజ్జిగ ఇచ్చి సేదతీర్చారు.వారుమాట్లాడుతూ బిబి పాటిల్ మూడోసారి ఎంపిక గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు, ఇలాంటి శ్రీరామ నవమి రామభక్తులు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఇంకా ఎన్నో శ్రీరామనవమి శ్రీరాముని దీవెనతో జరుపుకోవాలని సిద్దాపురం అరుణ్ కుమార్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మజ్జిగ కార్యక్రమంలో జహీరాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు మఠం విశ్వనాథ్ స్వామి, జనార్దన్ రెడ్డి, అప్పం శ్రావణ్ కుమార్ పాలేకర్ సంతోష్, సోమ అనిల్, అఖిలేష్ యాదవ్, అశోక్ బేళకరీ, రవీందర్ నాయక్, జ్యోతి న్యూస్ జర్నలిస్ట్ సంజీవ్ కుమార్, కోహీర్ విశ్వశాంతి పాఠశాల కరస్పాండెంట్ విజయ కుమార్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాలి అనిల్ కుమార్‌కు బీఫామ్

*పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు



**జహీరాబాద్, ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** గురువారం నాడు తెలంగాణ భవన్లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసన సభ్యులు కేటీఆర్ చేతుల మీదగా జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా ఎన్ను కున్నటువంటి గాలి అనిల్ కుమార్ కి బి ఫామ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాజీ అసెంబ్లీ స్పీకర్ బాన్సువాడ శాసన సభ్యులు పెద్దలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ శాసన సభ్యులు మాణిక్ రావు, ఆందోల్ మాజీ శాసనసభ్యులు క్రాంతికుమార్, జుక్కల్ మాజీ శాసన సభ్యులు హనుమంతు షిండే, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, ఎల్లారెడ్డి మాజీ శాసన సభ్యులు నల్లమడుగు సురేందర్, కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, సంగారెడ్డి జిల్లా పరిషద్ చైర్మన్ మంజు శ్రీ, జైపాల్ రెడ్డి, నిజామాబాద్ కామారెడ్డి జడ్పీ చైర్ పర్సన్ ద పేదర్ శోభ రాజు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్, ఉమ్మడి జిల్లాలో మాజీ జడ్పీ చైర్మన్, బాన్సువాడ నియోజకవర్గ సమన్వాయకర్త దఫేదార్ రాజు, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు ముజుబుద్దిన్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పాక్స్ మచెందర్ తదితరులు పాల్గొన్నారు.

# హరితహారానికి రక్షణేదీ?




**జగదేవపూర్, ఏప్రిల్18(ప్రజాజ్యోతి):** వేసవి వచ్చిందంటే అడవులు పంట పొలాలకు అగ్గి రాజుకుంటుంది. దీంతో వందలాది వృక్షాలు చిన్న చిన్న మొక్కలు కాలి పోతాయి. వీటితో పాటు రోడ్డుకు ఇరువైపుల పంచాయతీ, అటవీ శాఖల ఆధ్వర్యంలో నాటిన హరితహారం మొక్కలు కూడా కాలిపోతున్నాయి. రైతుల చేలల్లో పంట తీసుకుని మిగిలిన వృక్షాలను దహనం చేయగా ఆ మంటలు రోడ్డు పక్కనే మొక్కలకు తాకి కాలిపోతున్నాయి. దీనివల్ల ప్రభుత్వ లక్ష్యం నేరవేరకపోవడంతో పాటు కోట్ల ప్రభుత్వ నిధులు వృధా అవుతున్నాయి. జగదేవపూర్ మండలంలో వివిధ గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా హరితహరం కింద అటవి శాఖ అధికారులు, పంచాయతీ అధికారులు మొక్కలను నాటారు. నిర్మల్ నగర్ నుండి పీర్లపల్లి శివారు వరకు ప్రధాన రోడ్డుకు లక్షలు వెచ్చించి మొక్కలు నాటారు. అలాగే పంచాయతీ ఆధ్వర్యంలో పంచాయతీ రోడ్ల గుండా మొక్కలు నాటారు. మొక్కల పెంపకానికి ప్రభుత్వం కోట్లు ఖర్చు చేస్తోంది. కానీ మొక్కల సంరక్షణ చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారు. వివిధ కారణాల వల్ల మొక్కలు దహనం అవుతున్న నివారణకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అలిరాజ్ పేట నుండి జగదేవపూర్ రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు ప్రస్తుతం కాలిపోయి కనిపిస్తున్నాయి.

అలాగే జగదేవపూర్ నుండి గొల్లపల్లికి వేళ్లే రోడ్డు, తిగుల్ నుండి అలిరాజ్ పేటకు వెళ్లే రోడ్డులో, ఇటిక్యాల కు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలు అగ్నికి ఆహుతి అయ్యాయి. అధికారులు ఆటు వైపు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఎండకు తల్లడిల్లుతున్న ఉపాధి హామీ కూలీలు

డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి




**గజ్వేల్ /రాయపోల్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):** ఏర్రటి ఎండకు తల్లడిల్లుతున్న ఉపాధి హామీ కూలీలకు నీడ సౌకర్యం కల్పించాలని గురువారం నాడు భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమంలో బాగంగా గజ్వేల్ మండల్ అక్కారం గ్రామంలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశానికి వెళ్ళిన సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు ఉపాందుకున్న సందర్భంలో కూలీలు అంతే రితులో అవస్థల పాలవుతున్నారన్నారు.పనుల దగ్గర నిలువ నీడలేక ఎండ వేడిమికి ఉపాధి కూలీలు తల్లడిల్లుతున్నరన్నారు.పని దగ్గర నీడ లేదు నీరు లేదు ఓ ఆర్ ఎస్ ఎస్ ప్యాకెట్లు లేవు అరకొర ప్రాథమిక చికిత్స బాక్సులున్నయన్నారు.ప్రతి గ్రామంలో ఉపాధి పనులు నడుస్తున్న క్రమంలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించి కూలీల హక్కులను కాపాడలన్నారు.పని దగ్గర సౌకర్యాలు కల్పించి కూలీలకు పనిముట్లు,పనికి తగ్గ వేతనం సకాలంలో అందించి కూలీల సమస్యలను పరిష్కించి ఉత్సాహంగా పనులో భాగస్వామ్యం అయ్యేవిధంగా సహకరించలన్నారు.

# పాలనపై అవగాహన లేని సీఎం రేవంత్‌రెడ్డి



**చిన్నకోడూర్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):**పాలనపై అవగాహన లేక రాష్ట్రానికి ముఖ్యమంత్రివి ఎలా అయ్యావని రేవంత్ రెడ్డిని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ప్రశ్నించారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ లను బీసీ డి .నుండి బీసీఏ కి మార్చే అంశం సుప్రీంకోర్టులో ఉందని మంచి లాయర్ ను పెట్టి వాదిస్తానన్నడం,రేవంత్ రెడ్డికి తెలువకన, లేక ముదిరాజ్ లను మోసం చేయడ మా అన్నారు. సుప్రీంకోర్టు గతంలోనే ముదిరాజులను బీసీఏలోకి మార్చాలని బీసీ కమిషన్ కు ఆదేశాలు పంపించిందని అన్నారు. నేటి వరకు బీసీ కమిషన్ దగ్గర ఉన్న ఫైల్ ను కదిలించడం లేదన్నరు. బీసీ కమిషన్ వద్ద ఉన్న ఫైల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరగా తెప్పించుకొని ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్చాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి మాటలను ముదిరాజ్ లు నమ్మే ప్రసక్తి లేదన్నారు. మరోసారి నమ్మి మోసపోలేమని, ముదిరాజ్ బిడ్డకు మంత్రి పదవి ఇచ్చి, బీసీఏ లోకి మారుస్తున్నట్లు అసెంబ్లీ తీర్మానం చేస్తేనే ముదిరాజ్ సమాజం రేవంత్ రెడ్డిని నమ్ముతుందన్నారు.ఈ కార్యక్రమంలోవైఎస్ ఎంపీపీ కీసరి పాపయ్య ముదిరాజ్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మిద్దె రవి ముదిరాజ్, యువత జిల్లా అధ్యక్షుడు పడిగ లింగం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వరి వేద సాగుపై క్షేత్ర ప్రదర్శన

ఏ ఓ నాగేందర్ రెడ్డి




**మర్కూక్ ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి )** మర్కుకు మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో వేద సాగు మరియు ఆయిల్ పామ్ తోటల పైన సిద్దిపేట జిల్లా డీలర్లకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డా.టి. నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ వరిలో వేద సాగువలన రైతుకు పెట్టుబడి ఖర్చు తగ్గడంతో పాటు సరైన సమయంలో విత్తనం వేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని, సాధారణ పద్ధతితో పోలిస్తే దిగుబడి కూడా 2 నుంచి 3 క్వింటాలు ఎక్కువగా వస్తుందని తెలియజేశారు. పంటకాలం 7 నుంచి 10 రోజులు తగ్గుతుందని తెలియజేశారు. ఆయిల్ ఫామ్ పంట సాగు గురించి మాట్లాడుతూ ఒక ఎకరా వరి సాగుకు అవసరమైన నీటితో 4 ఎకరాల పామాయిల్ పంటను సాగు చేయవచ్చు అని తెలియజేశారు. రైతులు నీటి యాజమాన్యం ఎరువుల యాజమాన్యం మరియు పురుగుల యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.

వాతావరణాన్ని బట్టి మొక్కల పాదు లలో తగినంత తేమ ఉండేలా నీరు అందించాలని, ఆయి ల్ పామ్ చెట్టు నాటిన 14 నెలల నుండి పూతకు వస్తాయ ని చెట్టు తొలి దశలో వేరువేవస్తా బాగా అభివృద్ధి చెంది నీరు పోషకాలు గ్రహించి చెట్టు బాగా పెరగాలంటే ఈ పూల గుతులను వెంటనే తుంచివేయాలని సూచించారు. ఆయిల్ పామ్ తోటలో మొక్కల మధ్య దూరం ఎక్కువ కనుక తొలి 3 సంవత్సరాల కాలంలో అంతర పంటలు పండించి రైతులు ఆదాయం పొందవచ్చునని తెలియజేశారు. 8 సంవత్సరాల తరువాత కోకో ,మిరియాలు వంటి అంతర్ పంటలను సాగు చేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేశీ కోఆర్డినేటర్ శంకర్ రావు గారు, విజయ్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు రజనీకాంత్ మరియు విష్ణువర్ధన్, రైతులు మరియు డీలర్లు పాల్గొన్నారు.

## 150 మంది దంపతులతో

శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవం

భక్తులకుఉదయం నుంచి రాత్రి వరకు అన్నదానం రాయపోల్



**రాయపోల్ ఎప్రిల్ 18(ప్రజా జ్యోతి):** రాయపోల్ మండల కేంద్రంలో స్థానిక హనుమాన్ల ఆలయం వద్ద శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం లోక కళ్యాణర్ధం కోసం 150 దంపతులతో అత్యంతంత వైభవంగా కాళ్యాణ మహోత్సవం బుధవారం 150 మంది కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటలకు స్వామి వారి ఉరేగింపు ఎదుర్కోళ్లు సీతారామ కళ్యాణ మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాని మామిడి మోహన్ రెడ్డి దంపతులు కార్యక్రమాన్ని నిర్వహించారు 150 మంది దంపతులు కుడా కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భక్తులకు ఉదయం నుంచి సాయంత్రం వరకు హనుమాన్ దేవాలయం వద్ద ఆలయ కమిటీ అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం సందర్భంగా రాయపోల్ మండల కేంద్రంలో ఘనంగా సీతారాముల కల్యాణాన్ని మామిడి మోహన్ రెడ్డి దంపతులు నిర్వహించారు అదేవిధంగా గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అగాపే ట్రస్ట్ నిరుపేద కుటుంబానికి అండ

* మరోసారి అగాపే ట్రస్ట్ నిరుపేద కుటుంబానికి చేయూత



**రాయపోల్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి:** భూంపల్లి లో చర్చి పాస్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న బాణాల దాసు గారి తండ్రి మరణించాడు తండ్రి యొక్క దినకర్మకాండలు జరపడానికి కూడా స్తోమత లేనటువంటి కుటుంబన్ని గుర్తించి ఆ కుటుంబానికి ఆగాపే ట్రస్టు అండగా ఉండి తక్షణమే 15,000 వేల రూపాయలు 25 కిలోల బియ్యం అందించడం జరిగింది కులమతాలకు అతీతంగా నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుంది గతంలో కూడా ముస్లింలకు హైందవులకు క్రైస్తవులకు నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం జరిగింది ఇక భవిష్యత్తులో కూడా ఇటువంటి నిరుపేద కుటుంబాలకు ఆగాపే ట్రస్టు అండగా ఉంటుంది అని ఈ సందర్భంలో వారు తెలియజేశారు ఇందులో నర్రా నవీన్ కుమార్ దొమ్మాట నర్ర రాజేందర్ దొమ్మాట రాగి ప్రభు ముత్యంపేట రాకేష్, నరేష్ ,శ్రీనివాస్, దివాకర్ ,జ్ఞాన్ రాజు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల రథోత్సవం

**రాయపోల్, ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి:** రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో బుధవారం రాత్రి సీతారాముల కళ్యాణం నిర్వహించగా గురువారం ఉదయం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామంలోని వీధుల గుండా రథాన్ని లాగి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం మహిళలు పెద్ద ఎత్తున బోనాలు తీసి పోచమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు ఖాయం

* భారీ మెజారిటీతో నీలం మధుముదిరాజ్ ను గెలిపించుకుంటాం
* దుబ్బాక నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు మాదాస్ రాములు గౌడ్



**రాయపోల్ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):** మెదక్ పార్లమెంట్ అభ్య ర్థినీలం మధు గెలుపు ఖాయమని దుబ్బాక నియోజక వర్గ సేవాదళ్ అధ్యక్షులు మాదాస్ రాములు గౌడ్ అన్నారు గురు వారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మాదాస్ రాములు గౌడ్ అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటివరకు కొన్ని హామీలను నెరవేర్చారని మిగతా హామీలను కూడా ఆగస్టు వరకు ప్రజలకు అమలు చేస్తుందని అన్నారు ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమ లు చేసిందని అన్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉచిత కరెంటు పేదలకు ఎంతో దోహద పడుతుందని అన్నా రు సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని పథకా లు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే ద క్కిందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ పార్లమెం ట్ అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్ ను ఎంపిక చేయడం గొ ప్ప విషయమని అన్నారు నీలం మధు ముదిరాజును ఎంపీగా గెలిపించి సిఎం కు గిఫ్టుగా ఇస్తామని దుబ్బాక నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు మాదాస్ రాములు గౌడ్ అన్నారు.

## నీలం మధు గెలుపుకు కృషి చేయండి

*టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ తీన్మార్ మల్లన్న



**జగదేవపూర్: ఏప్రిల్18(ప్రజాజ్యోతి):** మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి, బహుజన బిడ్డ నీలం మధు గెలుపుకు సైనికులా పనిచేయాలని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ తీన్మార్ మల్లన్న కోరారు. గురువారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు ఉప్పల ప్రవీణ్ గుప్త, నితీష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రవీణ్, కరుణకర్ రెడ్డి లు హైదరాబాదులో తీన్మార్ మల్లన్నను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ విజయం సాధించడం ఖాయమని, యూత్ నాయకులంతా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించారు. బహుజన బిడ్డ నీలం మధు ముదిరాజ్ గెలుపుకు సైనికులా పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకపోవాలని సూచించారు.

## వెంకట్రామిరెడ్డిని అవమానించిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి



**చిన్నకోడూర్ ,ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి):** మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి రెడ్డిని అవమానపరిచిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని బిఆర్ఎస్వీ మండల అధ్యక్షు లు గుజ్జ రాజు డిమాండ్ చేశారు. ఈనెల 16వ తేదీన కాసులాబాదులో బిఆర్ఎస్ పార్టీ ఉప ఎన్నికల ప్రచార రతాన్ని ఆపి రంగమైన యాదగిరి అతని తల్లి లక్ష్మి, భా ర్య లక్ష్మి వెంకటరామిరెడ్డి, చిత్రపటానికి చెప్పుల దండ వెయ్యాడానికి నిరసిస్తూ. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ. గతంలో కలెక్టర్గ ఉన్న సమయంలో వెంక ట్రామిరెడ్డి చట్టబద్ధంగా వీధులు నిర్వహిస్తే జీర్ణించుకోలేక యా దగిరి లాంటి చర్యలకు దిగుతున్నాడని ఆరోపించారు

## పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో....

**హుస్నాబాద్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):**కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంకు పోటీ చేయు అభ్యర్థులు ఈనెల 25వ తేదీ లోపు ప్రభుత్వ సెలవు దినంలో కాకుండా మిగతా రోజులలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ పత్రాలు అందజేయాలని హుస్నాబాద్ రెవిన్యూ డివిజన్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రామ్మూర్తి తెలిపారు. గురువారం ఐఓసీ బిల్డింగ్ ఆర్డిఓ కార్యాలయంలో గల నోటీస్ బోర్డు పై భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫామ్ ఒకటి నోటిఫికేషన్ ప్రచురించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ 26వ తేదీన దాఖలైన నామినేషన్ పత్రాల పరిశీలన, నామినేషన్ పత్రాల ఉపసంహారణకు తుది గడు ఏప్రిల్ 29 అని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలకు పోటీ చేయు అభ్యర్థులకు పోలింగ్ మే 3వ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుందని వెల్లడించారు.



## మూడు లక్షల నగదు క్యాష్, 70 లీటర్ల లిక్కర్ సీజ్

–ఎన్నికల కోడ్ ను అందరూ పాటించండి

నవాబుపేట్ ఎస్సై భరత్ భూషణ్

నవాబుపేట్ ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి)
నవాబు పేట్ మండల కేంద్రంలోని సీజర్స్ లో జరిపిన తనిఖీలు మూడు లక్షల నగదు క్యాష్ 70 లీటర్ల లిక్కర్ను స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని ఎస్సై భరత్ భూషణ్ ఒక ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల



ప్రకారం... ఎన్నికల కోడ్ ప్రారంభం మొదలుకొని గురువారం 18వ తారీకు వరకు సీజర్స్ లో జరిపిన తనిఖీలు మూడు లక్షల నగదు క్యాష్, 70 లీటర్ల లిక్కర్ ను సీజ్ చేశామని తెలిపారు. ఎన్నికల కోడ్ విషయంలో ప్రతి ఒక్కరు సహకరించాలని అలాగే ఎన్నికల కోడ్ నియమ నిబంధనలకు లోబడి ఉండాలని తెలిపారు. ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా క్యాష్ కానీ మద్యం కానీ ఇతర వాటి ద్వారా ఇబ్బంది పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో ఉన్న కిరాణా షాపుల్లో ఎన్నికల కోడ్ ఉల్లంఘించి మద్యం అమ్మినట్లయితే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నరు.

## కొత్తపల్లి గ్రామంలో చలివేంద్ర కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 18 :
వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో టి.ఆర్.ఆర్,బి.ఏం.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రం ప్రారంభోత్సవానికి.ముఖ్య అతిథిగా విచ్చేసిన వికారాబాద్ జిల్లా






కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,కుల్కచర్ల మండలం పి.ఎస్.సి.ఎస్ చైర్మన్ కనకం మొదలయ్య,పరిగి బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్ చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. భయపడవల్సి వస్తుంది తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వచ్చిన దాహం దాహం అంటూ గొంతు ఎండిపోతుంది.ఏప్రిల్ మే నెలలో ఎండలు బాగా ఉన్నందున రోడ్డు వెంబడి వెళ్లే పాదాచారులకు ప్రయాణికులకు ప్రజలకు దాహం తీర్చేందుకే కొత్తపల్లి గ్రామంలో చలివేంద్ర కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్,కొత్తపల్లిగ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎడ్ల మన్నెం,చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పెంటల చెన్నయ్య, టి.ఆర్.ఆర్,బి.ఏం.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు జంబుల డాక్టర్ నర్సింలు, జంబల రాఘవేందర్, జంబుల నరేందర్,దామోదర్ రెడ్డి,మాజీ సర్పంచ్ సుర్కా రాములు జంబుల అనంతయ్య,ఎడ్ల శీను,కర్నే రాములు,ఎడ్ల శేఖర్, గోపాల్,ఆంజనేయులు మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఆర్ ఓ కార్యాలయం నుండి ఎన్నికల విధులు నిర్వహించాలి

– జిల్లా ఆదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్18(ప్రజా జ్యోతి):
పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినందున గురువారం నుండి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది అందరు ఏఆర్ఓ



కార్యాలయం నుండే విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని వికారాబాద్ నియోజక వర్గానికి సంబంధించి ఆర్డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఈ రోజు నుండి ఏఆర్ఓ కార్యాలయం నుండే విధులు నిర్వహించాలని తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ నియోజక వర్గానికి కేటాయించిన ఈవియంలను భద్ర పరచిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. వికారాబాద్ నియోజకవర్గానికి సంబంధించి జిల్లానందు మేరీ ఎ నాట్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, స్ట్రాంగ్ రూమ్ ను ఈసందర్భంగా పరిశీలించారు. ఏర్పాటు చేసిన అన్ని సౌకర్యాలను పరిశీలించి విద్యుత్, త్రాగునీరు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదనపు కలెక్టర్ తోపాటు మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ , తహసీల్దారు లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## సింగిల్ మల్ట్ లో 'ఇంద్రి-ట్రిని' వృద్ధి

పిక్కాడిలి డిస్టిలరీస్ సీఈఓ ప్రవీణ్ మాల్ వీయ

హైదరాబాద్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) : ప్రపంచ వ్యాప్తంగా అత్యంత వేగంగా పెరిగే సింగిల్ మాల్ట్ విస్కీగా ఇంద్రి-ట్రిని వృద్ధిని సాధించిందని పిక్కాడిలి డిస్టిలరీస్ సీఈఓ ప్రవీణ్ మాల్ వీయ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది కేవలం బ్రాండ్ కాదని జాతీయ అభిమానానికి చిహ్నం అన్నారు. భారత దేశపు హోదాను పెంచిందన్నారు. న్యూయార్క్ వరల్డ్ వైన్ అండ్ స్పిరిటిస్ పోటీలో ఆసియన్ ఆఫ్ ది ఇయర్, గోల్డ్ మెడల్ వంటి ప్రముఖ టైటిల్స్ తో ఇంద్రి భారత దేశాన్ని ప్రపంచ స్థాయిలో గర్వించేలా చేసిందన్నారు. విస్కీస్ ఆఫ్ ది వరల్డ్ అవార్డ్స్ లో స్కాచ్, అమెరికన్ పోటీదారులను అధిగమించి ఇంద్రి దీపావళి కలెక్టర్ ఎడిషన్ బెస్ట్ విస్కీ ఇన్ ది వరల్డ్ గా ప్రకటించడంతో ఉన్నతమైన విజయాన్ని సాధించిందని చెప్పారు. ఇండియన్ సింగిల్ మాల్ట్స్ 2023లో మొత్తం సేల్స్ లో ఆశ్చర్యగొలిపే 53 శాతం పెంపుదలతో ఇంపోర్టెడ్ బ్రాండ్స్ వెనకబడ్డాయని కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బెవరేజ్ కంపెనీస్(సీఐఏబీ) తెలిపిందన్నారు.

# బిజెపి గెలుపే మాదిగల గెలుపు

- ఎమ్మార్పీఎస్ కొడంగల్ నియోజకవర్గం స్థాయి ముఖ్య నాయకులు సమావేశం
- మహబూబ్నగర్ పార్లమెంటు బిజెపి పార్టీ అభ్యర్థి డీకే అరుణ గారికే ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు
- కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి గ్రామ గ్రామాన ప్రచారం చేస్తాం
- ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లికార్జున మాదిగ
- బిజెపి గెలుపే మాదిగల గెలుపు మాదిగలను వంచించిన కాంగ్రెస్ ఓడిద్దాం.
- మాదిగలకు అండగా నిలిచిన బిజెపిని గెలిపిద్దాం...ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్కప్ప మాదిగ
- మాదిగ మరియు ఉప కులాల 30 సంవత్సరాల కళా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ను నెరవేరుస్తున్నా బిజెపి వెంటే మాదిగలంతా ఎమ్మార్పీఎస్

కొడంగల్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి న్యూస్ :
గురువారం ఎమ్మార్పీఎస్ కొడంగల్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు సమావేశం ఇంచార్జ్ రుద్రారం అంజి మాదిగ ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలో ని అతిథి గృహంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లికార్జున్ మాదిగ – జిల్లా ఉప అధ్యక్షుడు మల్కప్ప మాదిగ హాజరై మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గం మహబూబ్నగర్ పార్లమెంట్ పరిధిలోకి వస్తున్న నేపథ్యంలో – ముందుగానే ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ పై గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు వర్గీకరణ పైన ఇచ్చిన హామీని నెరవేర్చారు దాదాపు మూడు రోజులపాటు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఏడుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసి వర్గీకరణ పైన దాదాపు మూడు రోజుల పాటు విచారణ జరిపారు కేవలం యిప్పుడు జడ్జిమెంట్ ఒక్కటే మిగిలిందన్నారు, కానీ కాంగ్రెస్ పార్టీ 70 సంవత్సరాలుగా ఈ దేశాన్ని ఏలిన రిజర్వేషన్లలో మాదిగలకు మరియు ఉప కులాలకు జరగుతున్న దోపిడి అన్యాయం జరుగుతున్నదని అనేక కమిషన్ ఆధారాలు ఉన్నప్పటికీ కూడా మాదిగలను కాంగ్రెస్ పార్టీ ఒ ఏ



ఒక్క రోజు పట్టించుకోలేదు కాబట్టి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా తెలంగాణ రాష్ట్రంలో 3 ఎస్సీ రిజర్వుడు ఎంపీ స్థానాలు ఉంటే ఒక్కటి కూడా కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఇవ్వలేదన్నారు ఇలా అన్ని రకాలుగా మాదిగలను రాజకీయంగా అనగదొక్కాలని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నందున కచ్చితంగా మాదిగల వ్యతిరేకిగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరును ఎండగడుతూ ప్రచారం చేస్తామన్నారు,
మాకు అండగా ఉన్న నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీకి అండగా ఉండడానికి మహబూబ్నగర్ పార్లమెంట్లో డీకే అరుణమ్మను గెలిపించుకోవడానికి ఎంఆర్పిఎస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు కొడంగల్ నియోజకవర్గంలో ప్రతి ఒక్క ఓటరు కమలం పువ్వు గుర్తుకు ఓటెయ్యాలని భారతీయ జనతా పార్టీని గెలిపించాలని ప్రచారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మల్కప్ప మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల నాయకులు సిద్దు మాదిగ. ఆనంద్ మాదిగ. నరేష్ మాదిగ. ప్రకాష్ మాదిగ. మహేష్ మాదిగ. తుల్జప్ప మాదిగ. యాదప్ప మాదిగ. అశోక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సంఘటిత ప్రజాస్వామిక పోరాటాల ద్వారా ముదిరాజుల హక్కులను సాధించుకుందాం

ముకుంద నాగేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ

ముదిరాజులపై నారాయణపేట సభలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం, అవగాహన రాహిత్యం

పరిగి, ఏప్రిల్ 18 : (ప్రజా జ్యోతి)
తెలంగాణలో 17 ఎంపీలలో 14 ఎంపీలను గెలిపించే సత్తా ముదిరాజులకు ఉంది అని గుర్తించిన, కోడంగల్ లో ముదిరాజ్ ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ, అదేవిధంగా 14 ఎంపీ స్థానాలను గెలిపిస్తే ముదిరాజును మంత్రిని చేస్తా అన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం అని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ అన్నారు.



ముదిరాజులకు సంబందించిన రిజర్వేషన్ విషయం సుప్రీంకోర్టు పరిధి నుండి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి వచ్చినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోర్టులో లాయర్లను ఏర్పాటు చేసి పోరాడదామన్న వ్యాఖ్యలు అత్యధిక జనాభా ఉన్న ముదిరాజుల రిజర్వేషన్ అంశంపై అవగాహనా రాహిత్యానికి నిదర్శనం అని గురువారం ముకుంద నాగేశ్వర్ ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర బీసీ కమిషన్ ద్వారా ముదిరాజుల విద్య, ఉద్యోగ, ఆర్థిక స్థితిగతులు, సాంస్కృతిక, కులవృత్తుల గురించిన అంశాల నివేదికను ప్రభుత్వానికి అందజేస్తే రాష్ట్ర ప్రభుత్వం ఆ నివేదిక అనుసరించి ముదిరాజులకు రిజర్వేషన్ పెంచుకోవచ్చు అని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ముదిరాజుల రిజర్వేషన్ కు సంబంధించిన అంశం ఉన్నది కావున రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన ముదిరాజులకు సంబంధించిన రిజర్వేషన్ పై నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం అని తెలిపారు. ప్రభుత్వం నుండి ముదిరాజులు కోరుకుంటుంది ఒక మంత్రి పదవి మాత్రమే కాదు జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో ప్రాథినిత్యం అలాగే విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో అవకాశాలు, కావున తెలంగాణలో ముదిరాజులకు జనాభా ప్రాతిపదికన రావాల్సిన మూడు మంత్రి పదవులు, ఐదు ఎమ్మెల్సీలు, ఒక రాజ్యసభ తోపాటు అన్ని రకాల నామినేటెడ్ పదవులలో 12 శాతము పదవులను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజులకు తెలంగాణలో 17 ఎంపీలలో మూడు ఎంపి స్థానాలను, 119 ఎమ్మెల్యే స్థానాలలో 18 ఎమ్మెల్యే స్థానాలను తోపాటు జిల్లా పరిషత్ చైర్మన్లు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లలో 12 శాతం స్థానాలను బాధ్యతగా కేటాయించి ప్రజాస్వామిక, సామాజిక న్యాయాన్ని పాటించాల్సిన అవసరం ఎంతయినా ఉన్నది అని అన్నారు. గత తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో ముదిరాజులకు తీవ్ర అన్యాయం జరిగిందని కాబట్టి భవిష్యత్తు ఎన్నికల్లో, నామినేటెడ్ పదవుల్లో జనాభా ప్రాతిపదికన సీట్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని, రాజకీయ పార్టీలను కోరుతున్నాం అని తెలిపారు.
ముదిరాజులకు జనాభా ప్రాతిపదికన అన్ని రంగాలలో న్యాయం జరగకపోతే హక్కుల సాధన కొరకు ఆగస్టు 15 తర్వాత ప్రత్యక్ష, ప్రజాస్వామిక ఉద్యమ కార్యాచరణతో శక్తి, యుక్తి, పట్టుదల, పౌరుషంతో సంఘటితమై ప్రత్యక్ష పోరాటాల ద్వారా హక్కులను సాధించు కోవడానికి సిద్ధంగా ఉన్నామన్న విషయాన్ని ప్రభుత్వం తోపాటు అన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని కోరుతున్నాం అని ముకుంద నాగేశ్వర్ తెలిపారు.

## బిజెపితోనే చేవెళ్ల అభివృద్ధి చేస్తాం : కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):
భారతీయ జనతా పార్టీతోనే చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమన్నారు ఆ పార్టీ లోక్ సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి.గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన చేవెళ్ల అభివృద్ధిపై తనకున్న రోడ్డు మ్యాప్ ను వివరించారు.గతంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు చేవెళ్ల అభివృద్ధికి ఎంతో కృషి చేశానని చెప్పారు.సుమారు 200 కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. సర్పంచులకు నేరుగా నిధులు ఇప్పించడం ద్వారా గ్రామాల అభివృద్ధి చెందాయి అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి స్కూల్ ని డెవలప్ చేసింది తానేనని అన్నారు.సిట్టింగ్ ఎంపీగా రంజిత్ రెడ్డి నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సవాల్ చేశారు. తాను ఎంపీగా ఉన్న కాలంలోనే తాండూర్ రాయికి జీఎస్టీ ని 18 నుంచి 5 శాతానికి తగ్గించిన విషయాన్ని గుర్తు చేశారు.తాండూర్ కంది పప్పుకు జియోగ్రాఫికల్ ఇండికేషన్ ఇవ్వాలని ఢిల్లీ స్థాయిలో మొదటిసారి గళమెత్తింది తానేనని ఆయన చెప్పారు.తన



పదవీకాలం అయిపోయాక తాండూరు కందిపప్పుకు జియో ట్యాగ్ వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం ద్వారా కోటిపల్లి డెవలప్ మెంట్ కు 100 కోట్ల రూపాయలు తీసుకు రాగలిగానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. త్వరలోనే శంకర్ పల్లి వరకు ఎంఎంటిఎస్ సర్వీస్ ల పొడిగింపునకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.దేశ అభివృద్ధికి సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడంలో భారతీయ జనతా పార్టీ ముందుంటుందన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి.పారిశ్రామిక బ్యాంకింగ్ రంగంలో నరేంద్ర మోడీ తీసుకున్న సాసోపేతమైన నిర్ణయాలు దేశ అభివృద్ధికి కీలకంగా మారాయి అన్నారు.ఇవాళ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ పిలవడానికి ఆ నిర్ణయాలే కారణమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు.బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే ఎప్పుడూ నష్టాల్లో ఉండే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఇవ్వాలా లాభాల్లో నడుస్తున్నాయి ఆయన గుర్తు చేశారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం నిస్వార్థంతో పనిచేస్తున్న తనకే చేవెళ్ల ప్రజలు పట్టం కడతారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయడం ద్వారా చేవెళ్ల ప్రజలు తనతోపాటు నరేంద్ర మోడీని కూడా ఆశీర్వదిస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చేవెళ్ల బిజెపి కన్వీనర్ కేఎస్ రత్నం, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా ఆద్వర్యంలో ఉపాధి పని కూలీలకు పండ్లు, నీల్లబాటిల్ల పంపిణీ..

– ఎండలో పనులు చేసి, నీడన సేదధీరుతున్న కూలీలతో బిజెపి నాయకుల మాటామంతి
– కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించిన అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్

అందోల్, (ప్రజాజ్యోతి) :
అందోల్ నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి మండలం నాగులపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వర్తిస్తున్న కూలీలకు వట్పల్లి మండల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం పండ్లు, వాటర్ బాటిల్లు పంపిణీ చేశారు. పని ముగించుకొని భగభగమంటున్న బానుడి తాపాన్ని తప్పించుకునేదుందుకు చెట్లకింద సేదదీరుతున్న ఉపాధి పని కూలీలతో భారతీయ జనతా పార్టీ అందోల్ అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి అక్కడ పనిచేస్తున్న కూలీలకు వివరించి చెప్పారు. కరోనా కాలం నుండి మనం ప్రతినెలా ఉచితంగా తీసుకుంటున్న రేషన్ బియ్యాన్ని మోడీ ప్రభుత్వం అందిస్తున్నదని, ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్ లను మోడీ ప్రభుత్వం అందించినదని అన్నారు. 2005లో ఈ ఉపాధి హామీ పథకం ప్రారంభించినప్పుడు దినసరి వేతనం 87.50రూ.గా ఉండేదన్నారు. గత నెలలో 272దినసరి వేతనం ఉంటే పెరుగుతున్న ధరలకు



అనుగునంగా దానికి మరో 28రూ. పెంచి ఈ ఏప్రిల్ నెల నుండి దినసరి వేతనాన్ని 300 రూ. చెల్లిస్తున్నదని కూలీలకు తెలియజేసారు. ఇలా పేదలకు ఉపయోగపడే ఎన్నో మంచి పనులు, అక్కరకు వచ్చే పథకాలు అందిస్తున్న మోడీ గారిని మరోమారు ప్రధానిని చేయడానికి ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు నాయకులు రాజశేఖర్, విజేందర్, అభిలాష్, యాదుల్లా, మొగిలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న కూలీలను ఉపాధి పనులకు తీసుకోవద్దు

– జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):
వేసవి కాలాన్ని దృష్టి లో ఉంచుకొని జాతీయ ఉపాది హామీ పథకం



క్రింద చేపట్టిన పనులకు అనారోగ్యంతో ఉన్న లేబర్ ను ఎట్టిపరిస్టితిలో పనిలోకి తీసుకోవద్దని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం టెలి కాన్ఫరెన్సు ద్వార మాట్లాడుతూ జిల్లా లో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా డిజిట్ నోటిఫికేషన్ విడుదల అయినదని , అట్టి నోటిఫికేషన్ ను ప్రతి ఏం పి డి ఓ , తహసిల్దార్,ఆర్ డి ఓ, ప్రతి గ్రామ పంచాయతి కార్యాలయం నందు డిస్ప్లే చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. లేబర్ మొబిలైసేషన్ జరగాలి, వేసవి కాలం ను దృష్టి లో ఉంచుకొని అనారోగ్యం తో బాధపడే లేబర్ ను పనిలో తీసుకోరాదని, యాక్టివ్ గా ఉన్న లేబర్ ను పనిలోకి తీసుకోవాలని అన్నారు. వ్యవసాయ పొలాలకు వెళ్ళే రోడ్లను బాగు చేయడం, ముండ్ల పొదలు తొలగించడం ఇరిగేషన్, నీటి పొడుపు కు సంబంధించిన పనులు గ్రామాలకు ఉపయోగపడే పనులు జరగాలని, ఇప్పటి వరకు పూర్తి అయిన పనులకు తప్పని సరిగా ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ అన్నారు. ప్రణాళిక ప్రకారం పనులు చేస్తే లక్ష్యం చేరుకోవచ్చని అన్నారు. ఈ టెలికాన్ఫరెన్సు లో డి ఆర్ డి ఏ శ్రీనివాస్, డి పి ఓ జయసుధ , సంబంధిత అదికారులు తదితరులు ఉన్నారు.

## తెలుగు మాస క్యాలెండర్ ఆవిష్కరించిన తుల్జా భవాని ఆలయ కమిటీ సభ్యులు

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి తారా నగర్ మన ధర్మాన్ని సాంప్రదాయ అనుసరించి తెలుగు మాస క్యాలెండర్ ఆవిష్కరణ18-04-2024 గురువారం అర్చకులు తుల్జా భవాని అమ్మవారి సన్నిధిలో క్యాలెండర్ ఆవిష్కరణ



చేయబడినది. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దివ్యమైన క్యాలెండర్ తీసుకొని వెళ్లగలరు.చాలా అద్భుతంగా ఇవాల్టి మన తెలుగు మాస సంస్కృతి సాంప్రదాయ ధర్మాన్ని అనుసరించి క్యాలెండర్ ప్రారంభోత్సవంలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది. కావున భక్తులు ధన రూపేణ సేవలో పాల్గొన్న వారు వచ్చి ఈ యొక్క క్యాలెండర్ తీసుకోగలరని అమ్మవారి ఆశీస్సులు తో తెలుపజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో తారా నగర్ వాసులు అమ్మవారి భక్తులు ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

షాబాద్ ప్రజా జ్యోతి ప్రతినిధి (18.04.2024)
షాబాద్ మండలంలోని సోలిపేట గ్రామములో చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గడపగడపకు ప్రచార కార్యక్రమం షాబాద్ మండలంలోని సోలిపేట గ్రామములో చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గడపగడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్





పామేన భీమ్ భరత్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్గంటి మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీలు పొన్న జయమ్మ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు జనార్ధన్ రెడ్డి ,ఎండి ఖాజామియ పటేల్ , దర్శనాల బుచ్చయ్య,మహేనాదర్ గౌడ్ ,మంగలి చెన్నయ్య ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పామేన నర్సింలు తమ్మలి రవీందర్, మహమ్మద్ కుదూస్, జంగయ్య, సుభాష్ రెడ్డి, శేఖర్, కిషోర్ నాయక్,శ్రీనివాస్ ,కావలి శ్రీరాములు, వెంకట్ రెడ్డి, రమేష్, కృష్ణారెడ్డి, నరసింహ, ప్రభాకర్ రెడ్డి, రవీందర్, మన్మరి వెంకట్ రెడ్డి, కిరణ్, నవీన్, చేవెళ్ల స్వామి, బేగరి యాదయ్య, గోపాల్, ఆంజనేయులు,దేవేందర్ రెడ్డి, హరికిషన్ రెడ్డి,పాముల ఆంజనేయులు, దశరథ్, శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉచితాలు కాదు చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కావాలి

– బీసీ సంక్షేమ సంఘం డిమాండ్



ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రజలకు ఉచితాలు ఇవ్వడం కాదు చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలుకు చట్టం చేస్తామని హామి ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు కోరారు.గురువారం కరీంనగర్ లోని జ్యోతి నగర్ లోని బీసీ సంఘం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి దుంపటపల్లి మురళీ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ దేశంలోని 70 కోట్ల మంది బీసీల ఆకాంక్షలను ప్రతి జాతీయ పార్టీ పరిగణనలోకి తీసుకొని వారి మ్యానిఫెస్టోలో చేర్చాలని కోరారు.బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో బీసీ ల ఊసే ఎత్తక పోవడం ఆ పార్టీకి బిసిలపై ఉన్న వ్యతిరేక వైఖరికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో బీసీలకు చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించే డిమాండ్ చేర్చక పోతే ఆ పార్టీ కూడా బీసీల వ్యతిరేకమని ఎన్నికల్లో ఆ పార్టీ నీ కూడా బీసీలు బొంద పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కరీంనగర్ జిల్లాలోనీ బీసీ ఆల్ ఇండియా సేవా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా చెప్పుకునే వ్యక్తి బీసీ ఉద్యమకారులను కించపరిచే విధంగా మాట్లాడడం మానుకోవాలని లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషిని , సరోజన ,మనోజ్ కుమార్, మెరుగు రవి తదితరులు పాల్గొన్నారు.

## 15 రోజుల్లో జీపీపీ పీపీజీను పునర్నిర్మించాలి

– ఒంటెద్దు పోకడలతో కార్పోరేషన్ కమిషనర్

– సెంట్రల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేస్తాం



గోదావరిఖని, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) కోదండ రామాలయ షాపింగ్ కాంప్లెక్స్ లోని జి పిపి పి పి జి కార్యాలయాన్ని 15 రోజులలో పునర్నిర్మించాలని జీపీపీపీపీజీ అధ్యక్షులు ఎల్. రాజయ్య వ్యవస్థాపక సభ్యులు గుమ్మడి కుమారస్వామి డిమాండ్ చేశారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.సింగరేణి ఎస్టేట్ విభాగం, కార్పొరేషన్ సిబ్బంది ఈ కూల్చివేత కార్యక్రమంలో పాల్గొన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 23 ఏళ్ల నుంచి సంస్థ అనేక పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహిస్తుందని ,గతంలో సింగరేణి యాజమాన్యం ,దేవాదాయ శాఖ అధికారికంగా కోదండ రామాలయం సమీపంలోని 39 గుంటల భూమిని తమకు రాసి ఇచ్చినట్లు చెప్పారు. ఈనెల 12న సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకల పేరుతో ముందస్తు సమాచారం లేకుండా తమ కార్యాలయానికి సంబంధించిన కాంపౌండ్ గేటును ఫెన్సింగ్ ను తొలగించారని, పర్యావరణానికి సంబంధించిన వివిధ రకాల మొక్కలను ధ్వంసం చేయడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అడిగితే సింగరేణి ఆర్జీ వన్ జిఎం ఎస్టేట్ అధికారులు కార్పొరేషన్ సిబ్బంది తమకు ఎలాంటి సంబంధం లేదని దాటవేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేషన్ కమిషనర్ ఒంటెద్దు పోకడల తో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.కూల్చివేసిన వారిపై క్రిమినల్ కేసు పెడతామని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంపై గవర్నర్,ఎలక్షన్ కమిషన్, రామగుండం పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశామన్నారు. అధికారం ఉందని ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని, ఈ విషయంపై తాము న్యాయపోరాటం చేస్తామని ,అవసరమైతే సెంట్రల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం గాని కార్పొరేషన్ గాని స్పందించి తమ కార్యాలయాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు విలేకరుల ఈ సమావేశంలో జీపీపీపీపీజి ప్రతినిధులు బాణయ్య, భీమ్ సేన్, నాగరాజు, మురళీకృష్ణ పాల్గొన్నారు.

## కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి

– కరీంనగర్ గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేద్దాం

– మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా కవ్వంపల్లి సత్యనారాయణ





గన్నేరువరం ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు కృషిచేసి కరీంనగర్ గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం మానకొండూర్ నియోజకవర్గం అల్గునూర్ ఏ ఎం ఆర్ ఉన్నతి కన్వెన్షన్ లో పార్లమెంట్ ఎన్నికల సభ సందర్భంగా మానకొండూర్ నియోజకవర్గ కార్యకర్తల సన్నాహక సమావేశం మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతననిర్వహించడం జరిగింది.ఈ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర రవాణా %ు% బీసీ సంక్షేమశాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ పాల్గొని కరీంనగర్ పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేలా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినీ భారీ మెజారిటీతో గెలిపించేలా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కష్టపడి పని చేయాలని దిశానిర్దేశం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,కరీంనగర్, హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలు పురుమల్ల శ్రీనివాస్, వోడితల ప్రణవ్ పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు వెలిచాల రాజేందర్ రావు మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు బ్లాక్ అధ్యక్షులు జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులుపాల్గొన్నారు.

## టీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పండి.. కాంగ్రెస్‌ను గెలిపించండి

– సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తాం

– రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో టిఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ విజ్ఞప్తి చేశారు.గురువారం ఆర్ జీవన్ జీడీకే 11ఇంక్లైన్ లో ఐ.ఎన్. టి యు. సి వేజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ , పెద్ద పెల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎలక్షన్ కోడ్ పూర్తయిన వెంటనే కార్మికుల సమస్యలన్నింటిని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కార్మికుల కష్టనష్టాలను గాలికి వదిలేసి ఇపుడు ఓట్లు అడగడం సిగ్గుచేటని మండి పడ్డారు. ఎమ్మెల్యే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి చమర గీతం పాడిన ప్రజలు పార్లమెంటు ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీని అధఃపాతాలానికి తొక్క బోతున్నారని జ్యోతి అని చెప్పారు.ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే తప్పకుండా కార్మికుల సమస్యలన్నింటికీ పరిష్కారం చూపుతామని ,ఇప్పటికే కార్మికుల కారుణ్య నియామకాల ఉద్యోగ నియామక పత్రాలు కూడా అందజేశామని, పారిశ్రామిక క్షేత్రంలో కార్మికుల కుటుంబాల ప్రయోజనాలను ,యువతను దృష్టిలో ఉంచుకొని స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించిన ఇన్స్టిట్యూట్ ను త్వరలోనే ఏర్పాటు చేయనున్నామని, సింగరేణి కార్మికులకు ప్రమాద బీమా ఒక్క కోటి వరకు అందజేయాలని, సింగరేణిలో ఉద్యోగ నియామక వయోపరిమితి 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచేందుకు వెసులుబాటు కల్పించాలని ఉత్తర్వులు జారీ చేశామని ,త్వరలోనే సింగరేణి ఆధ్వర్యంలో 800వందల మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంటును ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను లాభాల బాటలో నిలిపితే గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరించి కార్మికుల ప్రయోజనాలను కాల రాసిందని ఆక్షేపించారు.త్వరలో జరగనున్న ఎంపీ ఎన్నికలలో చేతి గుర్తుపై ఓటు వేసి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## బీజేపీ హటావో.. భారత్ బచావో

- మంత్రి పొన్నం పిలుపు - కరీంనగర్‌లో ఓటు అడిగే అర్హత వినోద్ కుమార్‌కు లేదు
- ఏ మొఖం పెట్టుకొని వీళ్ళు ప్రజల్లోకి వస్తున్నారు?
- దేశాన్ని అభివృద్ధిలో నడిపించింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే
- జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ - కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు
- నాన్న స్ఫూర్తితో అభివృద్ధికి పాటుపడతా
- నాకే కాక ఎవరికి సీటు వచ్చినా గెలుపే ధ్యేయంగా ముందుకు సాగుదాం
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు



కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి:-బిజెపి హటావో భారత్ బచావో.. నినాదంతో ముందుకు సాగి కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని బొంద పెడదామని రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ లోకసభ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమావేశం గురువారం మానకొండూరు నియోజకవర్గంలోని అలుగునూరులోని ఓ ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ సమావేశానికి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పదేళ్ల పాలన కొనసాగించిన టిఆర్ఎస్, బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ గొంతుకను పార్లమెంట్లో వినిపిస్తానని ప్రగల్బాలు పలుకుతున్న వినోద్ కుమార్ కరీంనగర్ ప్రజలకు ఉద్ధరిచ్చింది ఏమిటని ప్రశ్నించారు. ఇక బండి సంజయ్ ఒక్కసారైనా కచ్చితంగా ప్రజలకు అందుబాటులో ఉన్నారా? అని నిలదీశారు. ఎప్పుడూ రాముని జపం చేస్తూ ఓట్లు దండుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. మోడీ ముఖం కానీ.. బండి సంజయ్ ముఖం కానీ చూపించి ఓట్లు అడిగే దమ్ముందా? అని మంత్రి సవాల్ చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టేందుకు కృషి చేస్తారని అన్నారు. సుదీర్ఘ కాలం పాటు తన తండ్రి జగపతిరావు ప్రజలకు చేసిన సేవా మార్గంలో తాను పయనిస్తానని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. దివంగత నేత జగపతిరావు స్ఫూర్తితో ప్రజాసేవ ధ్యేయంగా ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు. తన తండ్రి ఆశీర్వాదంతో తన చివరి రక్తబొట్టు వరకు కరీంనగర్ ప్రజలకు సేవ చేసుకుంటానని పేర్కొన్నారు. బిజెపి, టిఆర్ఎస్ దొందు దొందే అని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మాదిరిగానే ఈసారి జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలు పెంపోందించడం మనందరి బాధ్యత

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ -18: భూ గర్భ జలాలను పెంపోందించడం మనందరి బాధ్యత అని, ఇందులో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ తో కలిసి ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలంలో కురిసే ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టుకుని భూ గర్భ జలాలను పెంపోందించుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద వర్షపు నీటిని ఇంకేలా చేసేందుకు వీలుగా 19 స్పాట్లను గుర్తించి ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టామని, వచ్చే వర్షాకాలం నాటికి ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వాటర్ హార్వెస్టింగ్ లో భాగంగా మనమంతా ఇంకుడుగుంతలను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



కథలాపూర్, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి): సెర్ఫ్ ఐకెపి ఆధ్వర్యంలో మండలంలోని కథలాపూర్, భూషణ్రావుపేట, చింతకుంటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం డి.ఆర్.డి.ఓ సంపత్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా డేటా ఎంట్రీ, పుస్తక నిర్వహణ, మౌలిక వసతులను పరిశీలించారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకొని కొనుగోలు చేసిన వరి ధాన్యంను వెంటది వెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలని కొనుగోలు నిర్వాహకులతో పేర్కొన్నారు. లారీల కొరత లేకుండా చూడాలని, వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని, వరి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గోనె సంచుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని తెలిపారు. రైతులు తేమ శాతంను పాటిస్తూ కొనుగోలు నిర్వాహకులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడిఓ శ్రీనివాస్, ఏ.పీ.ఏం నరహరి, సీసీలు అంజయ్య, అశోక్, విజయనిర్మల, విఓఏలు లక్ష్మి, రామకృష్ణ, లక్ష్మి, రైతులు ఉన్నారు.

## అభివృద్ధి చేస్తాడు.. ఆదరించండి..

– కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్ కుమార్‌ను గెలిపించాలి

– డాక్టర్ బోయినపల్లి మాధవి



ఇల్లంతకుంట ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తి ఎప్పుడు అభివృద్ధి కోసమే ఆరాటపడే గొప్ప వ్యక్తిత్వం కల మనిషి రాజకీయాలకు అతీతంగా పని చేసి ప్రజానాయకుడిగా ప్రజలు ఆశీస్సులు అందుకుంటున్న బోయినపల్లి వినోద్ కుమార్ ను రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా గెలిపించాలని ఆయన సతీమణి డాక్టర్ బోయినపల్లి మాధవి అన్నారు.మండలంలోని గాలిపల్లి, తాళ్లపల్లి, ఇల్లంతకుంట, అనంతగిరి గ్రామాల్లో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు తో కలిసి ఉపాధిహామీ కూలీలను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బోయినపల్లి మాధవి మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఓటమి చెందిన కూడా బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ లో ఉంటూ నిత్యం ప్రజల్లో ఉన్నారని కానీ బండి సంజయ్ ఎంపీగా గెలిచి హైదరాబాద్ కు పరిమిత మయ్యారని పేర్కొన్నారు. ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిదిలో బండి సంజయ్ ఐదు కొత్తల పని చేయలేదని ఎన్నికలు వస్తేనే బండి సంజయ్ కి ప్రజలు గుర్తుకు వస్తారని అన్నారు. బండి సంజయ్ ఐదేళ్ల కాలంలో ఒక్క గుడి తేలేదు ఒక్క బడికి నిధులు తేలేదని పేర్కొన్నారు. ఎప్పుడు ప్రజల మనోభావాలతో బండి సంజయ్ రాజకీయం చేస్తారని అన్నారు.బోయినపల్లి వినోద్ కుమార్ 2014నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలోనే కరీంనగర్-మనోహరబాద్ రైల్వేలైన్ తెచ్చారని...కరీంనగర్ కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకొచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లోనే ఆరాగ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు అరగ్యారెంటీ కూడా అమలు చేయలేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు బాగా ఆలోచించి విద్యావంతుడు.. అభివృద్ధి చేసే నాయకుడైన బోయినపల్లి వినోద్ కుమార్ కు ఓటు వేసి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహ రెడ్డి, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవిందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి రోజు నాలుగు నామినేషన్లు స్వీకరణ

– పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ -18: పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో తొలి రోజు 4 నామినేషన్లు స్వీకరించినట్లు పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 02- పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో స్వతంత్ర అభ్యర్థులు దూడ మహిపాల్, దుర్గం రాజ్ కుమార్, నూకల నవీన్ , అక్కపాక తిరుపతి లు తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన నియామకం



సుల్తానాబాద్ ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి) పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ విభాగం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ ఇన్చార్జిగా మాజీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు కలవల శ్రీనివాస్ గారిని ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నగరి గారి ప్రీతం నియమించడం జరిగింది. ఈ నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఐటీ అండ్ ఇండస్ట్రియల్ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సి విభాగం అధ్యక్షులు నగరి గారి ప్రీతం గారికి కలవల శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు.

## పదేళ్ళ బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంకు ఒరిగిందేమిలేదు

– రావాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్, ఏప్రిల్ 18, (ప్రజాజ్యోతి): రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నగరంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూర్ శాసన సభ్యులు కవ్వం పల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మార్నింగ్ వాక్ చేస్తూ, వాకర్స్ను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయమని కోరుతూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులతో మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ఇబ్బందుల్లో ఉందని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. పది సంవత్సరాల బిజెపి, బిఆర్ఎస్ పాలనలో కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి ఏమైనా ఇచ్చినారా, విభజన హామీలను అమలు చేయని బిజెపి ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రాన్ని పార్లమెంటు తలుపులు మూసి ఏర్పాటు చేశారని చెప్పిన నరేంద్ర మోడీ, ఈరోజు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడని ప్రశ్నించారు. నరేంద్ర మోడీ అమరవీరులను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కించపరిచారన్నారు. హిందూ భక్తుడిని అని చెప్పుకుంటున్న బండి సంజయ్ ఉమ్మడి జిల్లాలోని ప్రముఖ దేవాలయాలైన వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కాళేశ్వరం దేవాలయాలకు ఎందుకు ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని ప్రశ్నిస్తున్నారన్నారు. మేము కూడా రాముడి భక్తులం నిన్న శ్రీరామనవమిని ఘనంగా నిర్వహించామని, శ్రీరాముడు అందరివాడన్నారు. రాముడు ఫోటోతో పాటు నరేంద్ర మోడీ బండి సంజయ్ ఫోటోతో కూడిన ఫోటోలను ఇంటింటికీ పంపిణీ చేస్తూ ఓట్లు అడుగుతున్నారని, ఇది సిగ్గుచేటన్నారు. మేము కూడా రాముడి భక్తులం నిన్న శ్రీరామనవమిని ఘనంగా నిర్వహించామని, శ్రీరాముడు అందరివాడన్నారు. రాముడు ఫోటోతో పాటు నరేంద్ర మోడీ బండి సంజయ్ ఫోటోతో కూడిన ఫోటోలను ఇంటింటికీ పంపిణీ చేస్తూ ఓట్లు అడుగుతున్నారని, ఇది సిగ్గుచేటన్నారు. ఆగస్టు 15 తర్వాత రైతు రుణమాఫీతో పాటు ఇంకా మిగిలి ఉన్న హామీలను అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామ్అన్నారు. నేను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు తిరుపతికి వారానికి రెండు రోజుల రైలు ప్రయాణ సౌకర్యం కల్పిస్తే, దీన్ని రోజువారిగా చేయించలేని దద్దమ్మ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, వినోద్ కుమార్ అన్నారు. ఎలక్ట్రో బాండ్ల ద్వారా అవినీతి డబ్బులు తీసుకుంటున్న నరేంద్ర మోడీ, పరోక్షంగా అవినీతిని ప్రోత్సహించినట్టే. ఉదాహరణకు శరత్ చంద్రారెడ్డి 500 కోట్ల వాళ్ళ బిజెపి పార్టీకి ఇవ్వడం ఇందుకు నిదర్శనం అని అన్నారు.

## అంకమ్మ తల్లి తిరునాళ్ళ గోడ పత్రికలను ఆవిష్కరించిన గవర్నర్

భద్రాచలం, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ను ఆలయ అభివృద్ధి ప్రదాత, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు భద్రాచలంలోని ఐటిసి అతిధి గృహంలో గురువారం




మర్యాదపూర్వకంగా కలిసి అంకమ్మ తల్లి తిరునాళ్లకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆహ్వాన గోడ పత్రికను ఆవిష్కరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ళ ఈనెల 18 అర్ధరాత్రి నుండి 23వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతుందని, ఆలయ సందర్శానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తారని తెలిపారు. అనంతరం దేవాలయ ప్రాముఖ్యతను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ హనుమంతరావు, రాష్ట్ర గవర్నర్ సంయుక్త కార్యదర్శి భవాని శంకర్, ప్రముఖ ఆధ్యాత్మిక వ్యక్త దైవజ్ఞ శర్మ, భద్రాచలం రామాలయం కార్య నిర్వహణ అధికారి రమాదేవి ఉన్నారు.

## శ్రీ షిర్డీసాయిబాబా మందిరాలలో ప్రత్యేక పూజలు

అభిషేకాలు, అన్నదానాలలో భారీగా పాల్గొన్న భక్తులు

అశ్వారావుపేట, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:

మండలంలోని షిర్డీసాయిబాబా మందిరాలలో ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు. వినాయకపురం గ్రామంలో ఉన్న షిర్డీసాయిబాబా మందిరంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అశ్వారావుపేటలోని జంగారెడ్డిగూడెంరోడ్డులో ఉన్న శ్రీ




జ్ఞానసాయిబాబా మందిరంలో కొలువుదీరిన సాయినాథునికి మందిర అర్చకులు శుభం దీక్షిత్ ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటలకు బాబా మేలుకొలుపుతో ప్రారంభమైన పూజలు 5 గంటల15 నిమిషాలకు కాకడహారతి 6 గంటలకు బాబాకు పంచామృత అభిషేకాలు నిర్వహించి పూలమాలలతో అలంకరించారు.ప్రత్యేకపూజలు, అష్టోత్తరం జరిపి భక్తులకు దర్శనానికి అనుమతించారు. మధ్యాహ్నహారతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈఅన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి 7 గంటలకు పల్లకిసేవచేసి, 8:30గంటలకు బాబాపవళింపు సేవను(శేజ్ హారతి) కొనసాగించారు.ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి సేవ సమితి సభ్యులు పంబిహరిబాబు, పృథ్వీ, కోనేరు మురళీ కృష్ణ, కర్నాటి శ్రీనివాసరావు,రమాదేవి,స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు డుమ్మా కొట్టిన ఉపాధ్యాయుడు

విద్యార్థులకు దగ్గరుండి పరీక్ష రాయించిన పే సెంటర్ హెచ్ఎం

ములకలపల్లి, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:

బాధ్యతగా వ్యవహరించాల్సిన ఓ ఉపాధ్యాయుడు పరీక్షల సమయంలో పాఠశాలలో విధులకు డుమ్మా కొట్టిన సంఘటన ములకలపల్లి




మండలంలోని తిమ్మంపేట పంచాయతీ ఆనందపురం ఐటీడీఏ పాఠశాలలో గురువారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. విద్యార్థులకు 5వ తరగతి పరీక్షలు జరుగుతుండటంతో ఆనందపురం ఐటీడీఏ పాఠశాలలో ఉపాధ్యాయుడు పాఠశాలకు రాకుండా అక్కడే ఉన్న అంగన్వాడీ టీచర్ను విద్యార్థులకు పరీక్ష నిర్వహించాలని కోరడంతో ఆమె నిరాకరించింది. ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే ఈ సంఘటన విషయం తెలుసుకున్న అధికారులు వచ్చి చూడగా పాఠశాలలో ఉపాధ్యాయుడు కనిపించలేదు. కారణం తెలుసుకునేందుకు ఆ ఉపాధ్యాయునికి ఉన్నతాధికారులు ఫోన్ చేసినా స్పందించలేదు. అయితే అక్కడ తనిఖీకి వచ్చిన ఉన్నతాధికారి విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. అయితే విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం ఉపాధ్యాయుడు ఎప్పుడూ సరైన సమయానికి పాఠశాలకు రారని, విద్యాబోధన కంటే చారవాణి లోనే ఎక్కువ సమయం గడుపుతారని వచ్చిన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పే సెంటర్ ప్రధానోపాధ్యాయులు కె. వెంకటేశ్వర్లును వివరణ కోరగా ఆనందపురం పాఠశాల ఉపాధ్యాయుడు గురువారం పాఠశాలకు రాలేదని విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా ఫిర్యాదు వచ్చిందని, పరీక్షల సమయంలో ఇలా చేయడంతో తానే స్వయంగా పాఠశాలకు వెళ్లి తనిఖీ చేయగా ఉపాధ్యాయుడు లేనట్లు గుర్తించి దగ్గరుండి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని ఐటీడీఏ పీవో, విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.

# బిజెపి, బిఆర్ఎస్ ఉనికి కోసమే కాంగ్రెస్ పై అసత్య ప్రచారాలు

- ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన కాంగ్రెస్ దే గెలుపు
- -మెజారిటీ యంపి సీట్లను సాదించాలి
- -రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం
- -నేడు జరిగే బలరాం నామినేషన్ కు సియం హాజరు
- -లక్ష మందితో ర్యాలీగా నామినేషన్
- -అధిక సంఖ్యలో తరలిరావాలి: రాష్ట్ర మంత్రి తుమ్మల

ఇల్లందు, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:

బిజెపి, బిఆర్ఎస్ లు కేవలం ఉనికి కోసమే కాంగ్రెస్ పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ తుమ్మల నాగేశ్వరరావు లు పేర్కొన్నారు. గురువారం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన రాష్ట్రంలో అత్యధిక యంపి స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అత్యధిక మెజారిటీ యంపి సీట్లను సాధించి యువనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే మన లక్ష్యమన్నారు. నేడు జరిగే కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నామినేషన్ కార్యక్రమానికి సియం రేవంత్ రెడ్డి హాజరు కావడం జరుగుతుందని తెలిపారు. లక్ష మందితో ర్యాలీగా నామినేషన్, అనంతరం జరిగే బహిరంగసభకు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. 400 యంపి సీట్లు గెలుస్తామని ప్రగల్బాలు పలుకుతున్న బీజేపీ, అసలు 400 సిట్లలో బీజేపీ పోటీ చేయడం లేదని ఆరోపించారు. బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోతుందని అనడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. మే 13న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు నిరంతరం కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ అమలును ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో ఇల్లందు నియోజకవర్గంలోని అత్యధిక మెజార్టీ వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అనంతరం మహిళా కాంగ్రెస్ నేతలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు పోదెం వీరయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



వెన్నం శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదళ్ళపల్లి అనసూయ, మాజీ యంపిపి మోకాళ్ళ వెంకటమ్మ, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి, వార్డు కౌన్సిలర్లు పత్తి స్వప్న, అంకెపాక నవీన్, కొక్కు నాగేశ్వరరావు, వార రవి, పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్, సుదర్శన్ కోరి, జానీ, మహిళా నేతలు, యంపిటీసిలు, మాజీ సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రాచలం దేవస్థానం అధికారుల సేవలు బేష్..

భక్తులకు అసౌకర్యం కలవకుండా నవమి వేడుకలను విజయవంతం చేశారు
కలసి వచ్చిన స్వచ్ఛంద సంస్థలకు ధన్యవాదాలు
దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు

భద్రాచలం, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి

భద్రాచలంలో రెండు రోజులు పాటు జరిగిన శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు విజయవంతంగా నిర్వహించారని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. స్వామివారి వేడుకలు అత్యంత వైభోగంగా నిర్వహించుటలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పోటీపడి వారికి అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు. చర్యలు చేపట్టారని, సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చినప్పటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సౌకర్యాలు కల్పించారని ఆయన తెలిపారు. మహోత్సవ వేడుకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసిన పాత్రికేయులను ఆయన అభినందించారు. వేడుకలు తిలకించేందుకు దేవస్థానం ఆన్లైన్ ద్వారా ప్రత్యేకంగా టికెట్ విక్రయాలుకు చేపట్టిన చర్యలను ఆయన అభినందించారు. స్వామివారి వేడుకలు వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించామని భద్రాచలం రాలేని భక్తులు ప్రపంచ వ్యాప్తంగా టివిలు, సోషల్



మీడియా ద్వారా వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారని అన్నారు. ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాలు తలంబ్రాలు ఆనవాయితీగా వస్తున్నదని, ఆ క్రమంలోనే సీతారాముల కల్యాణం రోజున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మహా పట్టాభిషేకం వేడుకలకు రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలాగే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో జిల్లా యంత్రాంగం పనిచేసి వేడుకలను విజయవంతం చేశారని అన్నారు. శ్రీరామనవమి రోజున కళ్యాణం ముగిసిన తదుపరి భద్రాచలంలో 60 తలంబ్రాలు కౌంటర్లు ఏర్పాటు ద్వారా అలాగే ఆర్టీసీ బస్సులలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేశామని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న స్వామి వారి తలంబ్రాలు కొరియర్, పోస్టల్, కార్గో ద్వారా పొందేందుకు దేవస్థానం భక్తులకు అవకాశం కల్పించారని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. భద్రాద్రి వచ్చిన భక్తులుకు స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున సేవలు అందించి మంచినీళ్లు, మజ్జిగ, అన్నదానం చేసారని వారి సేవలను కొనియాడారు.

## ఉపాధి హామీ కూలీలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలి. పంచాయతీ సెక్రెటరీలు హెడ్ కోటర్ లో ఉండాలి: ఎంపీడీవో సురేందర్

కారేపల్లి, ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలో పనిచేస్తున్నటువంటి ఉపాధి హామీ కూలీలకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలి, గ్రామపంచాయతీ సెక్రటరీలు పంచాయతీ హెడ్ కోటర్ లో ఉండాలని ఎంపీడీవో జి.





సురేందర్ అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో మండల పరిధిలో గల గ్రామపంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎంపీడీవో జి. సురేందర్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఈజీఎస్ పనివారికి పని వద్ద మౌలిక సదుపాయాలగు నీడ కొరకు టెంట్, త్రాగునీటి సౌకర్యం, ఫస్ట్ ఎయిడ్ కిట్టు ఏర్పాటు చేయాలి, కూలీలు అధిక సంఖ్యలో వచ్చేటట్టు కృషి చేయాలి. నేడు పార్లమెంట్ ఎన్నికల నియమ నిబంధనలు, ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల ప్రారంభం అయినాయి. ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలి, గ్రామాలలో ఎన్నికల నియమ నిబంధనలు ఎవరైనా ఉల్లంఘించిన సోవెంటనే వారిపై చట్టపరమైన చర్య తీసుకొని పై అధికారులకు సమాచారం అందించాలి, ప్రతి కార్యదర్శి వారి గ్రామపంచాయతీలోనే ఉండాలని ఆయన సూచించారు. మండల పరిధిలో 170 మంది ఓట్ ఫర్ హోమ్ క్రింద ఓటర్లు నమోదు అయినారు . వారందరిని ఓటు వేయించే బాధ్యత కార్యదర్శిలు తీసుకోవాలి, ఎండలు విపరీతంగా ఉండటం వలన గ్రామాలలో ప్రజలు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బయట తిరగనివ్వద్దు, గ్రామాలలో ఎవరైనా వడ దెబ్బ తగిలిన సో వెంటనే ఓ ఆర్ ఎస్ ప్యాకెట్టు త్రాపించి దగ్గర పట్ల ఉన్నటువంటి ప్రభుత్వ వైద్యశాలకు తరలించే బాధ్యత తీసుకోవాలి ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రమేష్, ఎంపీ ఓ పర్వీన్ కైసర్, గ్రామపంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# రామరాజ్యం కోసం ఓటెయ్యండి

- దేశ భద్రతకు ప్రాధాన్యతనిచ్చి మోడీని బలపరచండి
- బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు - నేడు తాండ్ర వినోద్ రావు నామినేషన్
- ఖమ్మం కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రాక -ర్యాలీని జయప్రదం చేయండి

ఖమ్మం, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) : దేశ భద్రతకు ప్రాధాన్యతనిచ్చి, మోడీని బలపరచి రామరాజ్యం కోసం ఓటేసి గెలిపించాలని బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. ఖమ్మం నగరంలోని శ్రీ శ్రీ సర్కిల్ వద్ద తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ... తన నామినేషన్ ను పురస్కరించుకుని శుక్రవారం నాడు (ఏప్రిల్ 19న) ఖమ్మం పట్టణానికి వస్తున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ర్యాలీకి ప్రజలు, బీజేపీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం



చేయాలని కోరారు. మోడీ జీని మూడో సారి ప్రధానిగా చేయాలని ఉవ్విళ్ళూరుతున్న ప్రజల ఆకాంక్షకు తగినట్లుగా ర్యాలీ కోసం భారీ ఏర్పాటుచేసినట్టు వినోద్ రావు తెలిపారు. నామినేషన్ ప్రక్రియ ఉదయం 11:30 లోపే ఉంటుందని, తదనంతరం సర్దార్ పటేల్ స్టేడియం దగ్గర నుండి ప్రారంభమయ్యే ర్యాలీ టూ టౌన్ పోలీస్ స్టేషన్, జడ్ పీ సెంటర్, మయూరి సెంటర్ మీదుగా పెవిలియన్ గ్రౌండ్ కు చేరుకుంటుందని చెప్పారు. ఇందుకోసం గిరిజనులు, రెండు వేల మంది కళాబృందాలు, 7 నియోజకవర్గాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. జడ్ పీ సెంటర్, మయూరి సెంటర్ లలో రాజ్ నాథ్ సింగ్ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని వెల్లడించారు.

రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల బీజేపీ కో-ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇంచార్జి మార్తినేని ధర్మారావు, పార్లమెంట్ ప్రభారీ శ్రీకాంత్, కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరావు, పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, భద్రాద్రి-కొత్తగూడెం అధ్యక్షులు రంగా కిరణ్ తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో తన పర్యటనలు పూర్తయ్యాయని, ప్రజలు బీజేపీకి విస్పష్టంగా నీరాజనం పలుకుతున్నారని వినోద్ రావు చెప్పారు. గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం నరేంద్ర మోడీ మాత్రమే అధినేతగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఆయన ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పెరిగిన దేశ ప్రతిష్ట, అయిదు వందల సంవత్సరాలనుండి పరిష్కారం కానీ అయోధ్య రామమందిర నిర్మాణం, ఇతర అన్ని విషయాలను ప్రజలందరూ పరిగణనలోకి తీసుకుని ఒక నిచ్చితాభిప్రాయానికి వచ్చారని అయన తెలిపారు. దేశం రామరాజ్యంగా ఉండాలన్న, అభివృద్ధిలో ఇంకా ముందుకు సాగాలన్న రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ సారధ్యంలోని బీజేపీ కి ఓటు వేయాలని ఖమ్మం ప్రజలు నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ సారి ఖమ్మంలో కమల వికాసం ఖాయమని ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ చెప్పారు. విద్యావంతుడు, స్వచ్ఛమైన చరిత్ర గలిగిన వినోద్ రావు ప్రజాదరణ రోజురోజుకూ పెరుగుతుందన్నారు. రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నే ఉదయ్ ప్రతాప్ లు మాట్లాడుతూ... దేశంలో బీజేపీ 400 సీట్లకు పైగా గెలువబోతున్నామని, కాంగ్రెస్ కు ఓటువేస్తే వృధా అవుతుందన్నారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తే, రైతులకు 2లక్షల రుణమాఫీ, రైతుబంధు, మహిళలకు నెలకు రూ.2500లు, నిరుద్యోగులకు జ్యాబ్ కాలెండర్ లాంటి అనేక హామీలిచ్చి కాంగ్రెస్ ప్రజలను ఘోరంగా మోసం చేసిందని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ నాలుగో డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, బీజేపీ సీనియర్ నాయకులు గెంటాల విద్యాసాగర్, వీరెల్లి లక్ష్మయ్య, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, శ్యామ్ రాథోడ్, చావా కిరణ్, బోళ్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న సమయంలో ఎవరూ ఇండ్ల నుంచి బయటికి రావద్దు.

ఎండ తీవ్రత పై కరపత్రాలు పంపిణీ.

కారేపల్లి,ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి:

ఎండలు విపరీతంగా ఉన్నందున ప్రజలు ఎవరు బయట తిరువద్దంటూ గురువారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి జిపి సిబ్బంది



కరపత్రాలు పంచారు.వడదెబ్బ నుండి ఏ విధంగా రక్షించుకోవాలనే సందేశంతో కరపత్రంలో ప్రచురించిన పద్ధతులను అవలంబించి వడదెబ్బ నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు.మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎవరు బయట తిరగకూడదని,చెప్పులు లేకుండా బయట నడవడం చేయకూడదని అన్నారు.వడదెబ్బ నుండి రక్షణ పొందాలంటే సరిపడ నీరు త్రాగాలని, సూర్య రష్మి నేరుగా పడకుండా జాగ్రత్తలు పాటించాలని,మధ్యాహ్న సమయంలో బయటకి రాకుండా ఉండి తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వడదెబ్బ లక్షణాలు కల్పించినట్లయితే సమీప ఆరోగ్య కేంద్రానికి లేదా 100 కి ఫోన్ చేయాలని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ పై రాజకీయం

ఎదురుకోలేక అసత్య ప్రచారం. మాజీ దిశా కమిటీ మెంబర్ లకావత్ లక్ష్మణ్.

కారేపల్లి, ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి:

వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ ను రాజకీయంగా ఎదుర్కోలేక తాజా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ అసత్య ప్రచారం చేస్తున్నారని దిశా కమిటీ మాజీ మెంబర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు లకావత్ లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గురువారం మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాములు



నాయక్ వర్గీయులు ఎవరికి ఓటు వేశారు వాళ్లు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. పార్టీకి వెన్నుపోటు పొడిచిన వ్యక్తికి ఇవాళ పార్టీ గుర్తొస్తుందా.. రేపు దమ్ముంటే ఏ సెంటర్ అయిన పార్టీగా అతీతంగా రాములు నాయక్ వర్గమా . మదన్ లాల్ వర్గమా బల ప్రదర్శన చేసుకుందాం సిద్ధమేనా అని అన్నారు. ఎవరి క్యాడర్ ఎవరికి ఎక్కువ ఉంటే వాలకి %దీ=ూ% పార్టీ ఇన్చార్జి ఇవాలి మదన్ లాల్ అప్పులు ఉన్నాయని అప్పులు తీర్చుకోడానికి మళ్ళీ తిరుగుతున్నారు అన్ని చెపుతున్నారు కదా, గత ఐదు సంవత్సరాలు ఎటువంటి పదవి లేకున్నా పార్టీ ఏది ఆదేశిస్తే పార్టీ అన్ని కార్యక్రమాలను వేల మంది జనాలను పోగుచేసి జిల్లాలో ఏ శాసనసభ్యులు చేయని కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేసిన ఘనత గౌరవ మాజీ శాసనసభ్యులు మదన్ లాల్ దక్కుతుంది అని తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ ఒక్క సమస్య వచ్చిన నేను ఉన్నానని భరోసా కల్పించిన వ్యక్తి మదన్ లాల్ అని వైరా నియోజవర్గానికి బిఆర్ఎస్ పార్టీకి పెద్దదిక్కు ఎవరైనా ఉన్నారంటే అది ఒక మదన్ లాల్ అని అన్నారు. మొన్నటి ఎలక్షన్లో ఓడిపోయిన కూడా మరుసటి రోజు నుండే ప్రజల్లో తిరుగుతున్న ఏకైక వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ఒక మదన్ లాల్ అని పేర్కొన్నారు.

## ఉపాధి కూలీలకు వడదెబ్బ పై అవగాహన

ప్రభుత్వ వైద్యాధికారి వి స్రవంతి

బోనకల్, ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి:

సూర్యుడి ఎండ తీవ్రత క్రమేపీ పెరుగుతోంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏప్రిల్ మొదటి వారం నుంచే రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉపాధిహామీ కూలీలు మండుటెండల్లోనూ పనులు చేస్తున్నారు.వడదెబ్బకు గురయ్యే అవకాశముండటంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మండల పరిధిలో చిన్నబీరవల్లి నారాయణపురం,



చోప్పకట్లపాలెం, ముష్టికుంట్ల తదితర గ్రామాలలో మండల వైద్యాధికారి స్రవంతి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించటం జరిగింది.ఉపాధి హామీకూలీ లకు వడదెబ్బ తగిలినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు లక్షణాలు,నివారణ చర్యలపై అవగాహన కల్పించడం జరిగింది.అందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారిని వి స్రవంతి,డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్ రెడ్డి,ఎంపీఓ వెంకట సుబ్రహ్మణ్యం శాస్త్రి, సిహెచ్ఓ శ్రీనివాసరావు, హెల్త్ సూపర్వైజర్ దానయ్య,పంచాయతి సెక్రటరీ రాజ్యలక్ష్మి,స్వర్ణమార్త మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఏఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

ప్రజాజ్యోతి,ఏన్కూర్ - ఏప్రిల్ 18

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో గురువారం మండల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) సత్య ప్రసాద్



పరిశీలించారు. ఆరికాయలపాడు, శ్రీ రామగిరి, బి.ఆర్ పురం, కోదండరాంపురం తండాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్తు, టాయిలెట్లు తదితర సౌకర్యాలను పరిశీలించి సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు అడిషనల్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎండిఓ రమేష్, ఆర్ ఐ నవీన్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల రవాణా స్ట్రాంగ్ రూముల నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి.

లోకసభ సాధారణ ఎన్నికలకు ఇవిఎం ల రవాణాకు పకడ్బందీ కార్యాచరణ చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం జిల్లా ఎన్నికల అధికారి, నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ఇవిఎం ల రవాణా, స్ట్రాంగ్ రూం ల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన కలెక్టరేట్ లోని ఇవిఎం ల గిడ్డంగి నుండి, సెగ్మెంట్ల వారిగా కేటాయించిన ఇవిఎంలను ఆయా సెగ్మెంట్లలో



ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లకు రవాణా చేయాలన్నారు. రవాణాకు 15 ఆర్టీసీ డిజిటి వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. రవాణాలో జాగ్రత్తలు పాటించాలని, కలెక్టరేట్ గోడౌన్ లో లోడ్ పిదప, వాహనం గమ్యస్థానంలో ఆగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల్లో ఇవిఎంల లోడింగ్ కు కార్యాచరణ చేయాలన్నారు. ఖమ్మం, పాలేరు సెగ్మెంట్లకు ఖమ్మం గ్రామీణ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల, వైరా సెగ్మెంట్ కి వైరా లోని సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, మధిర సెగ్మెంట్ కి మధిర పాలిటెక్నిక్ కళాశాల, సత్తుపల్లి సెగ్మెంట్ కి సత్తుపల్లి లోని జ్యోతి నిలయం హైస్కూల్ లలో ఇవిఎం గోడౌన్ స్ట్రాంగ్ రూంల ఏర్పాటు జరుగుతున్నట్లు, ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మే 12 న సెగ్మెంట్లలో ఏర్పాటుచేయు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది కొరకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల్లో వినియోగించే బస్సు డ్రైవర్ లకు ఓటు వినియోగానికి ఫారం-12 డి లు ఇచ్చి, పోస్టల్ బ్యాలెట్ కు ఏర్పాట్లు చేయాలన్నారు. సెక్టార్ అధికారులకు వాహనాల ఏర్పాటు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా వడగాల్పులపై అవగాహనకు బస్సుల్లో పోస్టర్లు ప్రదర్శించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా రవాణా అధికారిణి అఫ్రీన్, జిల్లా కోశాధికారి సత్యనారాయణ, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం పవిత్ర, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎంవిఐలు వరప్రసాద్, వెంకట రమణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు మదన్ గోపాల్, రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ద్వారా కూడా నామినేషన్ల దాఖలు

మొదటిపేజీ తరువాయి..

చేయమని ఆర్వోలను ఆదేశించామని తెలిపారు. అభ్యర్థి ఖచ్చితంగా క్రిమినల్ హిస్టరీ పబ్లిష్ చెయ్యాలని చెప్పారు. నామినేషన్ వేసే ప్రతి అభ్యర్థి ముందు రోజు బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి ఎన్నికల ఖర్చు అకౌంట్ లో చూపించాలని.. గతంలో ఓపెన్ చేసిన బ్యాంక్ అకౌంట్ ఉపయోగించవద్దని తెలిపారు. ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల దాఖలుకు గడువుంది. ఏప్రిల్ 26 న నామినేషన్ల పరిశీలన, 29 వరకు నామినేషన్ల విత్ డ్రాకు అవకాశం ఇచ్చింది ఈసీ. మే 13న ఎన్నికలు జరగనుండగా.. జూన్ 4న కౌంటింగ్ జరగనుంది. 19, 23,24వ తేదీల్లో మంచి ముహూర్తం ఉండటంతో ఆ రోజుల్లో ఎక్కువ నామినేషన్లు దాఖలయ్యే ఛాన్స్ కనిపిస్తున్నాయి. 21వ తేదీన మంచి రోజు ఉన్నా.. ఆదివారం కావడంతో నామినేషన్లకు ఛాన్స్ లేకుండా పోయింది. ఓవరాల్ గా ఈనెల 19వ తేదీన ఎక్కువ నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మొదటి రోజు నామినేషన్ల పక్రియ ప్రశాంతంగా ముగిసింది. తొలి రోజు వివిధ పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు నామినేషన్లు తీసుకున్నారు అధికారులు. ఒక్కో అభ్యర్థి 2 సెట్లు, 3 సెట్లు వేశారు.లోక్‌సభ ఎన్నికలు, సికింద్రాబాద్ కంటోన్మెట్ ఉప ఎన్నిక నామినేషన్లపై ఎన్నికల సంఘం కీలక సూచనలు చేసింది. ఈ మేరకు తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ మీడియాకు పలు కీలక విషయాలను వెల్లడించారు. గురువారం నుంచి నామినేషన్లు ప్రారంభం అయ్యాయని.. ఈనెల 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయొచ్చని తెలిపారు. నామినేషన్ ఫామ్, అఫిడవిట్‌లో అన్ని వివరాలను పూర్తి చేయాలని సూచించారు.ఒక్క అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్ వేసే అవకాశం ఉంటుందని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థి డిపాజిట్ ఫీజు రూ.25 వేలు చెల్లించాలన్నారు. షెడ్యూల్డ్ తరగతుల వారికి ఫీజులో 15శాతం తగ్గింపు ఉంటుందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు ఫామ్ సీఈఓ ఆఫీస్, ఆర్వో ఆఫీస్‌లో ఇవ్వాలని సూచించారు. నామినేషన్ వేసే అభ్యర్థి రీసెంట్ ఫొటోలు ఇవ్వాలని సూచించారు. అభ్యర్థి ఖచ్చితంగా క్రిమినల్ హిస్టరీ పబ్లిష్ చేయాలని ఆదేశించారు. గురువారం 48 నామినేషన్లు రాగా... 42 మంది అభ్యర్థులు దాఖలు చేశారని తెలిపారు. ఈవీఎంలు, వీవీప్యాట్లు సరిపడినన్ని అందుబాటులో ఉన్నాయన్నారు. 19 ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ఒక నోడల్ అధికారి ఈసీఐ నియమించిందని వివరించారు. ఈ ఎన్నికల్లో ఎంపీ స్థానాల పరిధిల్లోని 51 అసెంబ్లీ స్థానాల్లో భారీగా నగదు ఖర్చు అయినట్లుగా గుర్తించామని అన్నారు. ఎన్నికల సిబ్బంది పార్లమెంట్ ఎన్నికలపై గట్టి నిఘా ఉంచిందని చెప్పారు. ఎన్నికల విధులకు 204 అంతర్రాష్ట్ర 444 ఫ్లయింగ్ స్క్వాడ్, 160 కేంద్ర సంస్థల బలగాలు.. ఇప్పటికే 60 కంపెనీల బలగాలు తెలంగాణలో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ప్రతీ జిల్లాలో 16మంది నోడల్ అధికారులు ఉన్నారని...2లక్షల 94వేల మంది పోలింగ్ స్టాఫ్ ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు తమకు పలువురు అభ్యర్థులపై 2వేల ఫిర్యాదులు వచ్చాయని.. ఎంసీసీ వైయిలైజేషన్‌లో 4వేల ఈఎఫ్ లు నమోదయ్యాయని చెప్పారు. సమ్మర్ కావడంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. మెడికల్ టీమ్స్ కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. తెలంగాణలో మొత్తం 3కోట్ల 31లక్షల ఓటర్లు ఉండగా మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల కంటే ఈ ఎంపీ ఎన్నికలకు మహిళా ఓట్లు మరింత పెరిగాయని వివరించారు. 18 నుంచి19 ఏళ్ల మధ్య వయసు కలిగిన వారు దాదాపు 10 లక్షల మంది ఉన్నారని సీఈఓ వికాస్‌రాజ్ తెలిపారు.

## బీఆర్ఎస్‌కు మరో షాక్

మొదటిపేజీ తరువాయి..

కారణాలు చాలానే ఉన్నాయి. ముఖ్యంగా మల్కాజ్‌గిరి ఎంపీ టికెట్ విషయంలో



పార్టీ హైకమాండ్ ఎవరినీ సంప్రదించకుండానే లక్ష్మారెడ్డికి కేటాయించడమే దీనికి కారణంగా తెలుస్తోంది.అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిన తర్వాత కనీసం నియోజకవర్గాల నేతలను సంప్రదించకుండా సొంతంగా నిర్ణయం తీసుకోవడంపై ఆయన కాసింత ఆగ్రహంగా ఉన్నారు. దీనికితోడు ముఖ్యనేతలంతా కారు దిగిపోవడంతో ఇక ఆ పార్టీ పనైపోయిందని భావించారు. చివరకు రాజీన్నామా ద్వారా తన నిర్ణయాన్ని వెల్లడించారు.బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి. ఉద్యమ కారుడు ఈటెల రాజేందర్‌కు కమలం పార్టీ టికెట్ ఇచ్చిందని, ఆయనను గెలిపించేందుకు నిర్ణయించు న్నట్లు మనసులోని మాట బయటపెట్టారు. బేతి బాటలోనే మరికొందరు నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వారంలో మరికొందరు నేతలు కారు దిగే ఛాన్స్ ఉందని అంటున్నారు.

## జెండాలే వేరు అజెండాలన్నీ ప్రజావ్యతిరేకమే

- అభివృద్ధినిరోధక మతతత్వ బిజెపిని ఓడించండి
- భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్క్సిస్టు-లెనినిస్టు) ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ

ఖమ్మం ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి.

రంగుల మార్పే కానీ పార్టీలన్నీ ప్రజావ్యతిరేకమేనని, దేశంలోఅభివృద్ధి నిరోధక, విదేశాంగ విధానాలు అనుసరిస్తున్న మతతత్వ బిజెపిని ఓడించి, భూమి, ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్న కమ్యూనిస్టు విప్లవకారులను




గెలిపించాలని భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్క్సిస్టు-లెనినిస్టు) ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు దండా లింగయ్య, గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పడిగ ఎర్రయ్య లు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజా పద్ధతిలో ప్రచారం, సమస్యల పరిష్కారం కోసమే పోరాటం చేస్తామని అన్నారు. తెలంగాణాలో యుసిసిఆర్ (యం-యల్) 11 లోక్ సభ స్థానాలలో పోటీ చేస్తుందన్నారు. ఖమ్మం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా దండా లింగయ్య, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా పడిగ ఎర్రయ్యలు పోటీ చేస్తున్నామన్నారు. గత పదేళ్ళుగా ప్రజలను పీల్చిపిప్పిచేసే తనవిధానాలతో బీజెపి ప్రజలందరినీ రెండవశ్రేణి పౌరులుగా జీవించే స్థితికి దిగజార్చిందన్నారు. మరొకవైపు తన మతోన్మాద విధానాలతో ముస్లిం ప్రజానీకాన్ని మూడవశ్రేణి పౌరులుగా దిగజార్చటానికి ఒకపద్ధతి ప్రకారం ప్రయత్నిస్తున్నదన్నారు. మిలటరీ పాలనను, సాయుధ బలగాల పాలనను మరింత బలోపేతంచేసి బిజెపి ఆయాప్రాంతాల్లో నివసిస్తున్న వివిధజాతుల ప్రజానీకాన్ని అణచివేస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. దేశమంతటా అప్రకటిత ఎమర్జెన్సీ (అత్యవసరపరిస్థితి) పాలనను అమలులోకి తెచ్చిందన్నారు. 18వ లోక్సభకు జరుగబోతున్న ఎన్నికలలో అభివృద్ధి నిరోధక బిజెపిని ఓడించాలన్నారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో మా అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కల్తీ రామచంద్రయ్య, కల్తీ లెనిన్, నవోదయ కళాకారుడు రాము, తండూరు సంధ్య, షేక్ అక్బర్ మున్నీసా బేగం, గడ్డి వెంకటనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో టెస్లా కార్ల ప్లాంట్

మొదటిపేజీ తరువాయి..

ఉన్నట్లు సంస్థకు నివేదించినట్లు తెలుస్తోంది. ప్లాంట్ల ఏర్పాటు కోసం మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలను సూచించినట్లు సమాచారం. వీటిని ఏర్పాటు చేసే ప్రాంతాలపై కూడా వీరు చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం భారత్ లో



ఈవీ తయారీలో టాటా గ్రూప్ టాప్ లో ఉంది. అయితే గతేడాది దేశంలో ఈవీల అమ్మకాలు కేవలం 3 శాతం మాత్రమే. కాగా, భారత్ మాత్రం 2030 నాటికి దేశంలో వీటి అమ్మకాలను 30 శాతానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంది. అయితే అమెరికా, చైనాలో టెస్లా కార్ల అమ్మకాలు నెమ్మదించడంతో మస్క్ చూపులు.. అభివృద్ధి భాటలో దూసుకుపోతున్న భారత్ పై పడ్డాయి. దీంతో గత కొన్నేళ్లుగా టెస్లా అమ్మకాలను భారతీయ మార్కెట్లోకి ప్రవేశ పెట్టాలని మస్క్ ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం భారత్ స్వదేశీ ఉత్పత్తులను పెంచడానికి ప్రయత్నాలు చేస్తోంది. దీంతో ఇతర దేశాల్లో తయారై భారత్ లోకి దిగుమతి చేస్తే భారీగా వాటిపై సుంకాలను విధిస్తోంది. దీంతో భారత్ లోకి టెస్లా కార్లను దిగుమతి చేయకుండా.. సొంతంగా ఇక్కడే ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి టెస్లా ప్లాన్స్ చేస్తోంది.దీనిలో భాగంగానే మస్క్.. ప్రధాని మోదీతో భేటి కానున్నారు. వచ్చే సోమవారం వీరిద్దరూ సమావేశమై.. 2 నుంచి 3 బిలియన్ డాలర్ల పెట్టుబడులు గురించి చర్చించనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ట్వీట్టర్ ద్వారా తెలిపారు. కాగా ఎలోన్ మస్క్ తొలిసారిగా భారత్‌లో పర్యటించనున్నారు. అతను శాట్‌కామ్, టెస్లాకు సంబంధించిన పెద్ద ప్రకటనలను ఎక్కడ చేయబోతున్నాడు? దీనికి ముందు ప్రపంచంలోని మూడవ అత్యంత సంపన్న వ్యాపారవేత్త ఎలోన్ మస్క్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఈ దెబ్బ విలువ రూ.24 లక్షల కోట్లకు పైమాటే. వాస్తవానికి ప్రస్తుత సంవత్సరంలో టెస్లా షేర్లు 37 శాతం క్షీణించాయి. దీని కారణంగా కంపెనీ మార్కెట్ క్యాప్ 500 బిలియన్ డాలర్ల దిగువకు చేరుకుంది. మంగళవారం టెస్లా షేర్లలో రెండున్నర శాతం కంటే ఎక్కువ క్షీణత ఉంది. టెస్లా షేర్లు ప్రస్తుతం ఏ ధరకు వచ్చాయి. 2024 సంవత్సరంలో కూడా టెస్లా షేర్ ధరలో నిరంతర క్షీణత ఉంది. దీనికి ప్రధాన కారణం ఉద్యోగాల కోత ప్రకటన. అంతేకాకుండా ఉత్పత్తి, విక్రయాల్లో కూడా క్షీణత కనిపిస్తోంది. కంపెనీ షేర్ల పతనం కారణంగా కంపెనీ మార్కెట్ క్యాప్ 500 బిలియన్ డాలర్ల దిగువకు చేరుకుంది. మంగళవారం కంపెనీ షేర్లు 153.75 డాలర్ల దిగువ స్థాయికి చేరుకున్నాయి. మార్కెట్ ముగిసిన తర్వాత కంపెనీ షేర్లు 2.7 శాతం క్షీణించి 157.11 డాలర్ల వద్ద ముగిశాయి. ఈ ఏడాది ఇప్పటివరకు టెస్లా షేర్లు 37 శాతం క్షీణించాయి. ఇది 2024లో %హ్యా% 500 ఇండెక్స్‌లో రెండవ అతిపెద్ద పతనంగా మారింది. దీని కారణంగా కంపెనీ మార్కెట్ క్యాప్ లేదా పెట్టుబడిదారులు 290 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ నష్టపోయారు. అంటే 24 లక్షల కోట్ల రూపాయలు. గతేడాది ఏప్రిల్ చివరి నుంచి కంపెనీ మార్కెట్ క్యాప్ 500 బిలియన్ డాలర్ల దిగువకు పడిపోవడం ఇదే తొలిసారి.

## 12ఎంపి స్థానాలు గెల్చుకుంటున్నాం

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణలో 12కు పైగా స్థానాల్లో భాజపా విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాజకీయంగా ఈటల అనేక ఉద్యమాలు చేశారని.. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారని చెప్పారు. మల్కాజిగిరిలో ఆయన్ను గెలిపిద్దామన్నారు. ఐకమత్యంతో పనిచేయాలని కార్యకర్తలు, నేతలకు పిలుపునిచ్చారు. నామినేషన్ వేసిన తర్వాత డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాలని అధిష్ఠానం సూచించిందని.. కేడర్ అంతా ప్రచారంలో పాల్గొనాలన్నారు. ఇప్పటి వరకు దేశానికి ఏం చేశాం.. ఏం చేయబోతున్నామనేది ప్రజలకు వివరించాలని చెప్పారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక కూడా కీలకమని.. అక్కడ పార్టీ అభ్యర్థి వంశ తిలక్‌ను గెలిపించాలని కోరారు. మల్కాజిగిరిలో ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని.. ఈ విషయంలో తనకు పూర్తి విశ్వాసముందన్నారు. కాంగ్రెస్ ఏం చేసినా తమ గెలుపును ఆపలేదని చెప్పారు. ఈటల రాజేందర్ నామినేషన్ ర్యాలీలో భాజపా కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈటల తన నివాసం నుంచి పార్టీ ముఖ్యనేతలతో కలిసి ఊరేగింపుగా బయల్దేరారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. నామినేషన్ దాఖలు చేసేందుకు ఈటల రాజేందర్‌తో పాటు మరో నలుగురు నేతలను మాత్రమే లోపలికి అనుమతించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా లోక్‌సభ ఎన్నికల్లో తన గెలుపును ఎవరూ ఆపలేరని కిషన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా మరోసారి ప్రజలు తనను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం నాడు ప్రజానివేదికలో భాగంగా కార్యకర్తలతో సమావేశం అయ్యారు. లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ పార్టీ కేడర్‌కు దిశానిర్దేశర చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... తాను పని చేశానని అనిపిస్తేనే ఓటు వేయాలని కోరారు.



తనకు ఓటు వేసిన ప్రజలు తలదించుకునే పని ఇంతవరకు చేయలేదన్నారు. తాను ఒక్క రోజు కూడా సమయం వృథా చేయకుండా ప్రజల కోసం పనిచేశానని తెలిపారు. తన నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు ఎవరో కూడా తనకు తెలియదన్నారు. తాను పనులు ఇచ్చిన కాంట్రాక్టర్ మొహం కూడా ఇప్పటి వరకు చూడలేదని చెప్పారు. తన నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కోసమే పని చేశానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, గత మంత్రులు కూడా తనను అసభ్యంగా ధూషించారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు ఓడించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తాను పని చేశానని భావిస్తేనే ఓటేయండి.. పనిచేయలేదు అనుకుంటే ఓటు వేయొద్దన్నారు. తన పార్టీ సహకారం, కార్యకర్తలు, ప్రజల కృషితోనే తాను గెలిచానని అన్నారు. మరోసారి సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేస్తున్నానని తెలిపారు. మరోసారి తనను ఆశీర్వదించి సికింద్రాబాద్ ఎంపీగా గెలిపించాలని కిషన్‌రెడ్డి కోరారు.

## ఫ్లిప్‌కార్ట్, టాటా, బిగ్ బాస్కెట్‌పై ఈసీకి ఫిర్యాదు

న్యూఢిల్లీ,ఏప్రిల్18: ప్రముఖ ఈ-కామర్స్ కంపెనీల పై ఈసీకి ఫిర్యాదు నమోదైంది. ఏప్రిల్ 19న ఓటింగ్ రోజున డెలివరీ బాయ్‌లను నియమించుకున్నందుకు ఎన్నికల కమిషనర్ సమాధానాలు కోరారు. ఎన్నికల సంఘం సూచనలను ఉల్లంఘించిన కేసుల్లో ఈ ఫిర్యాదు చేరనుంది. వాస్తవానికి, ఓటింగ్ రోజున ఓటు వేయడానికి ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలనే సూచనలను ఖచ్చితంగా పాటించాలని ఎన్నికల సంఘం కోరింది. అయితే బుధవారం తమిళనాడు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ బి కోఠి నిర్మలస్వామికి పలువురు ఫిర్యాదు చేశారు. ఎన్నికల రోజున ఏప్రిల్ 19న రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించినప్పటికీ, ఫ్లిప్‌కార్ట్, బిగ్‌బాస్కెట్‌లు ఆర్డర్‌ల డెలివరీ చేయాలంటున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమిళనాడులోని కార్మిక సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి శాఖ ఓటింగ్ శాతాన్ని పెంచడానికి, ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనడానికి దుకాణాలు, వాణిజ్య సంస్థలు, పారిశ్రామిక సంస్థలు, %ఌ% కంపెనీల ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన సెలవు ప్రకటించింది. సూచనలు ఉన్నప్పటికీ, ఫ్లిప్‌కార్ట్, బిగ్ బాస్కెట్ వంటి ఆన్‌లైన్ డెలివరీ ప్లాట్‌ఫారమ్‌లు ఏప్రిల్ 19న డెలివరీకి ఎలా హామీ ఇస్తున్నాయని ఆయన వాదించారు. ఇది ఉద్యోగుల హక్కుల ఉల్లంఘనగా పేర్కొన్నారు. పోలింగ్ రోజున గ్యారెంటీ డెలివరీకి సంబంధించిన ఇ-కామర్స్ క్లెయిమ్‌లను విచారించాలని.. కార్మికులందరి ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరారు. ఎన్నికల ప్రక్రియను సులభతరం చేసేందుకు చట్టం 1881లోని సెక్షన్ 25 ప్రకారం వేతనంతో కూడిన అధికారిక సెలవు దినంగా ప్రకటించబడింది. ఈ ఆర్డర్ అన్ని దుకాణాలు, వాణిజ్య సంస్థలు, పారిశ్రామిక సంస్థలు, ఐటీ కంపెనీల ఉద్యోగులందరికీ వర్తిస్తుంది.

## కన్నుల పండువగా శ్రీరామచంద్రుని పట్టాభిషేకం

మొదటిపేజీ తరువాయి..

చేరుకోగానే అర్చక స్వాములు నదీ జలాలతో సంప్రోక్షణ చేశారు. అనంతరం దేవనాద రామానుజ జీయర్ పర్యవేక్షణలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీరామ మహాపట్టాభిషేకం వేడుకను ప్రారంభించారు. రాజనీతిని తెలియజేసే రాజదండం, రాజముద్రిక, భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం శ్రీరాముడికి, చింతాకు పతకం సీతమ్మకు, శ్రీరామమాడ లక్ష్మణ మూర్తికి అర్చకులు భక్తుల







జయజయధ్వా నాలు, మేళతాళాలు నడుమ అలంకరించారు. చామరం, బంగారుఛత్రం, దుష్ట శిక్షణ కోసం రాజఖడ్గాన్ని రామయ్యకు అందజేశా రు. సామ్రాట్ కిరీటాన్ని స్వామి వారికి అలంకరించే ఘట్టంతో మహాపట్టాభిషేక క్రతువు ముగిసింది. దేవేంద్రుడి కానుకగా ముత్యాల హారం రామయ్యకు అలంకరించారు. ఆ తర్వాత సీతమ్మకు, అక్కడి నుంచి వారి అపరభక్తుడు ఆంజనేయస్వామికి సమర్పించారు. ఇన్ చార్జ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ రాజవస్త్రాలను సమర్పించారు. అష్టోత్తర శతహారతితో క్రతువు ముగిసింది. సీతారాముల కల్యాణం కోసం ముఖ్య మంత్రి దంపతులు లేదా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పట్టువస్త్రాలు సమర్పించడం, మరుసటి రోజు జరిగే పట్టాభిషేక మహో త్సవానికి గవర్నర్ దంపతులు హాజరై పట్టు వస్త్రాలు అందించడం భద్రాచలం ఆలయ ఆనవాయితీ. ప్రత్యేక హెలికాప్ట ర్లో భద్రాచలం చేరుకున్న గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కు ఎండోమెంట్ కమిషనర్ హన్మంతరావు, కలెక్టర్ ప్రియాంక ఆల, ఈవో రమాదేవిల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయనకు అర్చకులు ఆశీర్వచనం ఇచ్చి స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం, జ్ఞాపికను అందజేశారు.

## కోలాహలంగా నామినేషన్లు

మొదటిపేజీ తరువాయి..

శిల్పా చక్రపాణిరెడ్డి (వైకాపా).. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (తెదేపా), ఎన్టీఆర్ జిల్లా గన్నవరం అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావు (తెదేపా) నామినేషన్ పత్రాలను ఆర్వోకి సమర్పించారు. తెలంగాణలో మల్కాజిగిరి లోక్‌సభ స్థానానికి భాజపా తరఫున మాజీ మంత్రి ఈటల రాజేందర్ నామినేషన్ వేశారు. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా డీకే అరుణ (భాజపా), నల్గొండ లోక్‌సభ అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డి (భాజపా) నామినేషన్లు దాఖలు చేశారు. భువనగిరి స్థానానికి ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందజేశారు.








Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967